ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధవారం, ఆగస్టు 26, 2009

తొమ్మిదవ సమావేశము, సంపుటము **VI**, నంబరు 5

విరోధినామ సంవత్సర బాద్రపద శు.6

**WEDNESDAY, THE 26TH AUGUST, 2009**

**NINTH SESSION, VOLUME VI, NO.5**

**4 BHADRA, 1931 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## బుధవారం, ఆగస్టు 26, 2009

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
విషయము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి.
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు :
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు :
4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు :
5. సమితి నివేదికల సమర్పణ :
విషయము : i) విశేష అధికారాల సమితి (2007-2009) నివేదిక.
ii) అర్జీల సమితి నివేదిక.
6. స్వల్ప వ్యవధి ప్రశ్నలు (కొనసాగింపు) :
7. సభా కార్యక్రమము :
విషయం : జూనియర్ లెక్చరర్ల పదోన్నతి విషయంలో ముఖ్యమంత్రి ఆదేశాల అమలు గురించి.
8. ప్రత్యేక ప్రస్తావన :
9. సభా కార్యక్రమము :
విషయం : ప్రోటోకాల్, సౌకర్యాలు, విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, బాధ్యతలపై లఘుచర్చ గురించి.
10. లఘుచర్చ :
విషయం : నిత్యావసరవస్తువుల ధరల పెరుగుదలపై చర్చ (కొనసాగింపు).
11. సభా కార్యక్రమము :
విషయం:i) శాసనపరిషత్తు సభ్యుల విధులు, బాధ్యతలు, ప్రోటోకాల్‌పై లఘుచర్చను 28.8.2009 న కొనసాగించడం గురించి.
ii) టీచర్ల ప్రమోషన్ల విషయంలో ఆదేశాలు జారీ చేయకపోవడం గురించి.
11. లఘుచర్చ (కొనసాగింపు) :
విషయం: నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై చర్చకు ఆహార, పౌరసరఫరాల శాఖామంత్రి సమాధానం.

*****

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
**2009, ఆగస్టు 26వ తేది, బుధవారము**

**తొమ్మిదవ సమావేశపు పదిహేడవరోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది. మిస్టర్ చైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)**

## సభాకార్యక్రమము

### i) వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు తాము ఇచ్చిన అడ్జర్నమెంట్ మోషన్స్‌పై సభలో చర్చించాలని కోరారు)

మిస్టర్ ఛైర్మన్ ః సీతారాములు గారు, సెజ్‌లపై మీరు ఇచ్చిన అడ్జర్నమెంట్ మోషన్స్ గురించి ఇంతకు ముందు డిస్‌కస్ చేయడం జరిగింది. దీనిపై గతంలో హౌస్‌లో షార్ట్ డ్యూరేషన్ డిస్‌కషన్స్ జరిగాయి, క్వశ్చన్స్ కూడా అడగడం జరిగింది. మళ్లీ ఎందుకు రిపీట్ చేస్తారు?

The adjournment motion given notice of by Sri Cherupally Seetha Ramulu Garu regarding sale of thousands of acres of lands at lower prices in order to benefit the private parties in the guise of societies denying opportunities to the unemployed under special economic zones in the state has been disallowed.

The adjournment motion given notice of by Sri K.S. Lakshmana Rao regarding the problems of people due to bad drainage system in old city of Vijayawada and measures taken thereof has also been disallowed.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) ః అధ్యక్షా, ప్రభుత్వం అనేకమందికి ఉద్యోగాలు వస్తాయనే ఉద్దేశ్యంతో సెజ్‌లను ఏర్పాటు చేసింది. కానీ ప్రజల సొమ్మును తీసుకొని సెజ్‌ల యజమానులు అసలు ఉద్యోగాలకు ఉపయోగపడేటందుకు కాకుండా, సొంత లాభాలకు ఉపయోగపడే విధంగా వ్యవహరిస్తున్నారు. వేలాది ఎకరాల భూమిలో ఫాక్టరీలు పెడితే ఉద్యోగాలు బాగానే వస్తాయి, కానీ వీరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ ః అందుకు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారా?

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అవును సార్. ఇన్ని వేల ఎకరాల భూమిని సెజ్‌లకు ఇస్తే మనకు ఏం లాభం జరిగింది? ప్రజలకు లాభం కలిగేలా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే విధంగా ఉంటే ఉపయోగం. కాబట్టి దానిపై చర్చ జరగాలని ప్రభుత్వం తగిన సమాధానాన్ని ఇవ్వాలని మేము తమరి ద్వారా డిమాండ్ చేస్తూ అడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) ః అధ్యక్షా, విజయవాడ నగరంలో మొన్న భారీ వర్షం కురిసింది. అంతవరకు సంతోషమే. కానీ విజయవాడ పాతనగరంలో దాదాపు 5 లక్షలమంది ప్రజలు నివసించే

ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ మొత్తం దెబ్బతిని, ప్రజాజీవనం అస్తవ్యస్థం అయిపోయింది. అందువల్ల దీనిమీద చర్చకి అనుమతించవలసిందిగా కోరుతూ మునిపల్ శాఖామాత్యులు ద్వారా అక్కడ పరిస్థితి గురించి తెలిసుకోగోరుతున్నాము.

MR. CHAIRMAN: This is a very old problem. But it does not deserve discussion in the form of adjournment motion. Any way, the adjournment motion given notice by you has been disallowed.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు</u>

<u>నాలుగువరుసల బెంగుళూరు – తిరుపతి రోడ్డు</u>

ప్రశ్న నెం. 151 (2914)

శ్రీ ఆర్. రెడ్డప్పరెడ్డి (చిత్తూరు):

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) బెంగుళూరు నుండి తిరుపతి వరకు గల నాలుగు లేన్ల జాతీయ రహదారి పని కర్ణాటక రాష్ట్రంలో పూర్తి అయ్యే దశలో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లోని జాతీయ రహదారికి సంబంధించి ఎటువంటి ప్రగతిలేని విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంటే ; కర్ణాటక సరిహద్దు నుండి తిరుపతి వరకు ఉన్న ఈ రోడ్డు నాలుగు లేన్ల పనిని మంజూరు చేయడం కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

రోడ్లు, భవనాల శాఖామంత్రి : (శ్రీమతి జి. అరుణకుమారి)

అ) అవునండీ, కర్ణాటక రాష్ట్రంలో జాతీయ రహదారి పని పూర్తి అయ్యే దశలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి, కేంద్ర ప్రభుత్వం ఎస్ఆర్‌టిహెచ్, మంత్రిత్వ శాఖ ద్వారా రూ. 1.00 కోట్ల కేటాయింపుతో 2009-10 వార్షిక ప్రణాళికలో ఈ పనిని చేర్చడమయింది.

ఆ) పలమనేరు – చిత్తూరు – పూతలపట్టు – తిరుపతి సెక్షను వెంబడి ఆంధ్రప్రదేశ్ నుండి కర్ణాటక సరిహద్దు వరకు నాలుగులేన్ల రోడ్డు కోసం సాధ్యాసాధ్యతల అధ్యయనాలు / సవివరమైన ఇంజనీరింగు పని నిర్వహణ కోసం త్వరలోనే కన్సల్టెంట్లను నియమించడమవుతుంది.

శ్రీ ఆర్. రెడ్డప్పరెడ్డి : బెంగుళూరు నుండి తిరుపతి వరకు రోడ్డు ఒరిజినల్‌గా 6 లైన్ రోడ్డుగా ప్రపోజల్ ఉండేది. కేంద్రంలో ఉపరితల రవాణా శాఖా మంత్రి తమిళనాడు రాష్ట్రంనుండి ఉండడం వల్ల నాలుగు లైన్లుగా మార్చి ఆ బడ్జెటును తమిళనాడుకు తీసుకెళ్లిపోయారు. తరువాత కర్నాటక నుండి ఉపరితల రవాణా శాఖా మంత్రి కేంద్ర ప్రభుత్వంలో ఉండడం వల్ల కర్నాటకలో మాత్రమే పూర్తి చేస్తున్నారు. Andhra part is completely left out. I would like to know whether she (Hon'ble Minister for Roads & Buildings) will lobby with the Ministry of Surface Transport because it is the same road,

same traffic and same destination. However, Andhra part is left out and Karnataka part is being completed.

శ్రీ బి. చెంగల్ రాయుడు (అసెంబ్లి) ః అధ్యక్షా, దీనికి రెమెడీయల్‌గా నాకు తెలిసినది ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. దీనికి మన రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక efficient liaison officerను నియమించగలిగితే, కేంద్రం ద్వారా మన రాష్ట్రానికి దాదాపు నాలుగైదువందల కోట్ల రూపాయల నిధులు రావడానికి అవకాశముందని తమద్వారా ప్రభుత్వానికి తెలియచేసుకుంటున్నాను.

ఉ. 10.10

శ్రీమతి జి. అరుణ కుమారి ః– అధ్యక్షా, బెంగుళూరు నుండి తిరుపతి వరకు ఉన్న రోడ్డు నందు కర్ణాటక రాష్ట్రంలో NH-4 పై కృష్ణరాజపురం నుండి ముల్బాగల్ వరకు 80.30 కి.మీ. రూ.565కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నాలుగు లేన్ల రోడ్డుగా వేసే పనిని M/s. Lanco Hoskota Highway Ltd., వారికి అప్పగించడం జరిగింది. ఇది 10-07-2010 తేదీలోగా పూర్తి అవుతుందని అంచనా. ముల్బాగల్ నుండి నంగిలి ఆంధ్రప్రదేశ్ బోర్డరు వరకు సుమారు 20.72 కి.మీ. నాలుగు లేన్లగా చేసే పనికి సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు పురోగతిలో ఉంది. ఈపనిని కర్ణాటక – NHI చేపట్టింది. ఆంధ్రప్రదేశ్‌లో నంగిలి నుండి చిత్తూరు వరకు 58 కి.మీ.ను NH-18 నుండి NH-18-A పై పూతలపట్టు, నాయుడుపేట రోడ్డు వరకు 14 కి.మీ.ను, పూతలపట్టు – నాయుడుపేట రోడ్డు నుండి తిరుచానూరు వరకు 53కి.మీ.ను, మొత్తం 125 కి.మీ.ను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసే పనులకు సంబంధించి, detailed Engineering & Feasibility study's కోసం త్వరలోనే కన్సల్టెన్సీకి అప్పగించడం జరుగుతుంది. అదేవిధంగా చిత్తూరు బైపాస్ రోడ్డు NH-18 నుండి 11 కి.మీ. వరకు రాష్ట్ర రహదారిగా ఉంది. ఇది నాలుగు లేన్లగా తయారుచేసే ప్రతిపాదనల తయారీకి చర్యలు చేపడుతున్నాము. ఈ రోడ్డులో తిరుచానూరు నుండి తిరుపతి వరకు 3 కి.మీ. నాలుగు లేన్లుగా ఉంది. అదేవిధంగా చిత్తూరు – పుత్తూరు రోడ్డు ప్రపంచ బ్యాంకు సహాయంతో ఆంధ్రప్రదేశ్ రోడ్డు సెక్టార్ ప్రాజెక్టు ద్వారా చిత్తూరు నుండి పుత్తూరు వరకు 61కి.మీ.ను రూ.150.73 కోట్ల రూపాయలతో అప్‌గ్రేడ్ చేయనున్నాము. పూతలపట్టు – నాయుడు పేట రోడ్డు కూడా Public-Private Partnership పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వ వైబులిటీ గ్యాప్ ఫండ్ పథకం ద్వారా అందించే గ్రాంటు, రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో పూతలపట్టు – తిరుపతి నాయుడు పేట రోడ్డును రూ.522కోట్ల రూపాయలతో నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసే పనులకు సంబంధించి టెండర్లు స్వీకరించడం జరిగింది. ఈ టెండర్లు పరిశీలనలో ఉన్నాయి. నంగిలి – రాణీపేట రోడ్డు, నంగిలి – కర్ణాటక ఆంధ్రప్రదేశ్ బోర్డరు నుండి వయా చిత్తూరు ద్వారా రాణిపేట వరకూ 84కి.మీ.ను design build, finance and operate పద్ధతిలో చేపట్టడానికి National Highway authority of India, detailed project report తయారీ కోసం టెండర్లను పిలవడం జరిగింది. గౌరవ సభ్యులు రెడ్డప్పరెడ్డిగారు, చెంగల్‌రాయుడుగారు అడిగినట్లుగా దీనిని సీరియస్‌గా తీసుకుని బెంగుళూరు రోడ్డును కూడా నాలుగు లేన్ల రోడ్డుగా చేపట్టడానికి చర్యలు చేపట్టడం జరుగుతుంది. దీనికి సంబంధించి కోటిరూపాయలతో సర్వే చేయించడం కూడా జరుగుతుంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) ః– అధ్యక్షా, నాలుగు లేన్ల రోడ్డుగా చేస్తారని మంత్రిగారన్నారు. చాలా సంతోషం. వర్షాల వలన చాలా రోడ్లు రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న రోడ్లను డబ్బులు ఎక్కువ ఖర్చు పెట్టి బాగు చేయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి జి. అరుణకుమారి :- అధ్యక్షా, గౌరవ సభ్యులడిగిన విషయం ప్రశ్నకు సంబంధించింది కాదు, అయినప్పటికీ రోడ్ల మెయింటెనెన్స్‌కి సంబంధించి డబ్బు సెపరేట్‌గా ఉంటుంది. దెబ్బతిన్న రోడ్లను తప్పకుండా బాగుచేయిస్తాము.

<u>శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఇసుక క్వారీలు</u>

ప్రశ్న నెం. 152 (2475)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్)

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో గుర్తించిన ఇసుక క్వారీలు ఎన్ని ఉన్నాయి;
ఆ) వాటి నుండి ఆర్జిస్తున్న అంచనా ఆదాయం ఎంత;
ఇ) జిల్లాలో ఇసుక అక్రమ విక్రయాన్ని అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీ బి. శ్రీనివాస్ రెడ్డి) :

అ) 28 ఇసుక రీచ్‌లు ఉన్నాయి.

ఆ)

| సంవత్సరము | వసూలు చేసిన మొత్తం |
|---|---|
| 2006-07 | రూ.2,44,76,999/- |
| 2007-08 | రూ.3,28,84,049/- |
| 2008-09 | రూ.2,25,73,771/- |

ఇ ) నెల్లూరు జిల్లాలోని గనులు, భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టరు, అదే జిల్లా గనులు, భూగర్భ (నిఘా) శాఖ అసిస్టెంట్ డైరెక్టరు నేతృత్వంలో రెండు బృందాలు ఏర్పాటయ్యాయి. అక్రమంగా క్వారీలను త్రవ్వి, రవాణా చేయడాన్ని అరికట్టడానికి వాహనాలను, క్వారీలను క్రమం తప్పకుండా వారు తనిఖీ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు సీనియర్ అధికార్లు దీనిని సమీక్షించి, పర్యవేక్షిస్తారు. ఇసుక అక్రమ విక్రయంపై విధించిన జరిమానా, వసూలు చేసిన మొత్తాలు ఈ క్రింది విధంగా ఉన్నాయిః

| సంవత్సరము | వసూలు చేసిన మొత్తం |
|---|---|
| 2007-08 | రూ.14,75,270/- |
| 2008-09 | రూ.29,82,590/- |

శ్రీ బి. రాధాకృష్ణయ్య :- అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో ఇసుక ఎన్ని రీచెస్ ఉన్నాయనే దానికి 28 ఇసుక రీచ్‌లు ఉన్నాయి అని సమాధానం ఇచ్చారు. ఈ మధ్యనే క్రిందటి నెలలో 49 క్వారీస్‌కి టెండర్లు పిలిస్తే 30 క్వారీస్‌కి సంబంధించి టెండర్లు ఫైనల్ చేశారు. ఒక్క పెన్నా నదిలోనే ఐడెంటిఫై ఐన క్వారీస్ 49. అధ్యక్షా, మంత్రిగారు

28 రీచ్‌లు అంటే కరెక్టు కాదు. మా దృష్టిలోనే 49 రీచెస్ ఉన్నాయి, 28 అని సమాధానం ఇస్తున్నారు. నేను మంత్రిగారిని కోరేదేమంటే ప్రభుత్వం ఎన్ని ఉత్తర్వులు ఇస్తున్నా, ఇసుక అక్రమ క్వారీలను అరికట్టలేకపోతున్నారు. ఇందుకు సంబంధించి అఫిషియల్ కమిటీ కూడా మైన్స్ అండ్ విజిలెన్స్, అసిస్టెంట్ డైరెక్టరు ఆఫ్ మైన్స్ ఇద్దరినీ కూడా కమిటీ డైరెక్టర్లుగా వేసి, చెక్ చేస్తున్నా కూడా అక్రమాలు ఆగడం లేదు. ఈ పరిస్థితులలో వేరే ఏదన్నా లోకల్‌గా ఉన్నతాధికారులను ఇద్దరు ముగ్గుర్ని ఏర్పాటు చేసి, వారితోపాటు ఎంఎల్‌ఏనిగాని, ఎంఎల్‌సినిగాని పెట్టి, రెవ్యూ చేయడానికి కమిటీని ఏమన్నా వేయగలరా అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) :- అధ్యక్షా, ఈ విషయమై జిల్లాపరిషత్ సమావేశాలలో మూడుగంటలపాటు చర్చ జరిగింది. పెన్నానదిమీదనే లైసెన్సులు లేకుండా రెండు నెలలపాటు అక్రమంగా క్వారీలను త్రవ్వి, రవాణాచేసి సుమారు రూ.70 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు సంపాదించుకున్నారు. మద్రాసు రాష్ట్రానికి సువర్ణముఖి నది నుంచి ఇతర జిల్లాలకు అక్రమంగా ఇసుక లారీలు పెడుతుంటే, వాటిని పట్టుకునే యంత్రాంగం లేదు, ఎక్కడా అక్రమాలు జరగలేదని అన్నారు. జిల్లాపరిషత్‌లో జరిగిన మీటింగ్ మినిట్స్ తెప్పించి వెరిఫై చేసి, కరెక్టు ఆన్సర్ ఇస్తారా అని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె.ఎస్.లక్ష్మణ రావు :- అధ్యక్షా, ఒక్క నెల్లూరు జిల్లాలోనే కాదు, గుంటూరు జిల్లాలో కూడా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ టాస్క్ ఫోర్స్‌ని వేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీనివాస్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, అన్ని రీచ్‌లు లేవు. 28 రీచ్‌లే జిల్లాలో ఉన్నాయి. కొన్ని రీచ్‌లను కలిపి ఒక రీచ్‌గా చేయడం జరుగుతుంది. అందువలన కొంచెం కన్‌ఫ్యూజ్ అయివుంటారు. మొత్తం మీద 28 రీచ్‌లకే ఆక్షన్ పెట్టడం జరిగింది. ఇందులో 3 రీచ్‌లకు సంబంధించి ఆక్షన్ పోస్ట్ పోన్ అయింది. ఆక్షన్ పాడినవారు ఇంకా డబ్బులు కట్టకపోవడం వలన అవి ఆగిపోవడం జరిగింది. మొత్తంమీద నెల్లూరు జిల్లాలో నాలుగు రీచ్‌లు మాత్రమే రన్ అవుతున్నాయి. నెల్లూరు జిల్లాకు ఒక్క రీచ్‌కి కూడా టెంపరరీ పర్మిట్ ఇవ్వడం జరగలేదు. ఇసుక క్వారీలకు సంబంధించి ఇల్లీగల్‌గా జరుగుతున్నాయని చెబుతున్నారు, ఇందుకోసం విజిలెన్సు టీమును ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి 2007-08లో రూ.14,75,270, 2008-09 లో రూ.29,82,590 పెనాల్టీ రూపేణా వసూలు చేయడం జరిగింది. రీచ్‌లకు సంబంధంచి హైకోర్టు స్టే ఇవ్వడం జరిగింది. మొత్తంమీద రూ.14 కోట్ల రూపాయలు ఆక్షన్ పెడితే అవన్నీ ఆగిపోవడం జరిగింది. గౌ. సభ్యులు చెప్పినట్లుగా ఇసుకకు సంబంధించి చాలా అక్రమాలు జరుగుతున్నాయి, ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రిగారు దీనిని సమీక్షించి రెవ్యూ చేయడం కూడా జరిగింది. ఏ జిల్లాకు సంబంధించి ఆ జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని అమలు చెయ్యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. త్వరలోనే దానిని ఇంప్లిమెంట్ చేసేట్లుగా ప్రయత్నం చేస్తాము.

శ్రీ బి. రాధాకృష్ణయ్య :- అధ్యక్షా, 28 రీచ్‌లకు సంబంధించి టెండర్లు పిలిచిన మాట వాస్తవం. కానీ ఏం జరుగుతోంది? 28కి టెండర్లు పిలిచి, టెండర్లు వేసిన వ్యక్తులు సిండికేట్ అయ్యి, నాలుగు రీచ్‌లకు మాత్రమే మనీ పే చెసి, మొత్తం 28 రీచ్‌లకు సంబంధించిన వర్క్ లోడ్‌ని అంతా ఈ నాలుగు రీచ్‌లకు తీసుకువచ్చి, పెన్నా నదిలో 20 అడుగుల డెప్త్‌కి ప్రొక్లైనర్లను పెట్టి ఇసుకను త్రవ్వుతున్నారు.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) :- అధ్యక్షా, హైకోర్టు స్టే ఇచ్చినందువలన ఆ రీచ్‌లకు సంబంధించిన వేలం ఆగిపోయిందని చెప్పారు. హైకోర్టు స్టే ఇవ్వడమే వాళ్ళకి పెద్ద వరం. ఆ స్టేని అడ్డం పెట్టుకుని, వాళ్లు ఇష్టం వచ్చినట్లుగా ఇసుకని త్రవ్వుతున్నారు, ఇందులో పెద్ద కుంభకోణం జరిగింది. ఈ విషయం మంత్రిగారి దృష్టికి ఏమైనా వచ్చిందా?

ఉ. 10.20

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, హైకోర్టు ఒక ఆర్డర్ ఇచ్చింది. ఏమిటంటే, ఆక్షన్ అయిన తర్వాత, మా పర్మిషన్‌తోనే కంట్రాక్టు మంజూరు చేయాలని. హైకోర్టు ఆర్డర్ ఇచ్చినందు వల్ల మనం ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. అందుకే విజిలెన్స్ కూడా ఏర్పాటు చేశాము. జిల్లా పరిషత్ ఛైర్మన్, ఇతరులు అంతా ఇసుక అక్రమ క్వారీని అరికట్టాలనే ఉద్దేశ్యంతోనే ఉన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకుంటాము.

## గత చరిత్ర పరిశీలన

ప్రశ్న నంబరు 153 (2861)

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) :

గౌ.హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) రాష్ట్రంలో కొత్తగా నియమించిన అభ్యర్థుల పూర్వ చరిత్రను పోలీసు శాఖ పరిశీలించడం ఆనవాయితీగా వున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఈ విషయంలో ఏవేని మార్గదర్శక సూత్రాలను రూపొందించారా? వాటి వివరాలేమిటి?

హోంశాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి):

(అ) అవునండీ

(ఆ) అవునండీ.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో నియామకం కాబడే అభ్యర్థుల గత చరిత్రను పరిశీలించడం కోసం ప్రభుత్వం జిల్లా ఎస్.పి.లు, పోలీసు కమీషనర్లకు అదే విధంగా ఇంటిలిజెన్స్ అడిషనల్ డిజిపికి పంపించడం జరుగుతుంది. కాని అభ్యర్థుల యాంటిసిడెంట్స్ వెరిఫికేషన్‌కు సంబంధించిన ఫారాల్ని సివిల్ అసిస్టెంట్ సర్జన్ చేత అటెస్టు చేయించాలంటే దాదాపు అయిదారు వందల రూపాయలు ఖర్చు అవుతోంది. తన అప్లికేషన్ యొక్క స్టాటస్ తెలుసుకోవాలంటే చాలా ఇబ్బంది కల్గుతోంది. తన దరఖాస్తుకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉండటం లేదు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి అభ్యర్థుల యాంటిసిడెంట్స్ వెరిఫికేషన్ విధానాన్ని సులభతరం చేసి, సాధ్యమైనంత వరకు హైదరాబాద్‌కు దరఖాస్తులు పంపకుండా, జిల్లా స్థాయిలోనే ఒక నిర్దిష్ట సమయం నిర్ణయించి, అభ్యర్థులు పెట్టుకున్న దరఖాస్తుల్ని పరిశీలన చేసే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా హోమ్ మినిస్టర్‌ను కోరుతున్నాను.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : అధ్యక్షా, కంపాసినేట్ గ్రౌండ్స్ కింద నియమించబడే అభ్యర్థులకు సంబంధించిన యాంటిసిడెంట్స్‌ను కూడా ముందే పరిశీలించాలనే నిబంధన ఏదైనా ఉందా? ఎందుకంటే రంగారెడ్డి జిల్లాలో నియామకానికి ముందే యాంటిసిడెంట్స్ కావాలని కోరుతున్నారు. అది సరైయిందేనా అని మీ ద్వారా హోమ్ మినిస్టర్‌గారిని అడుగుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, అభ్యర్థుల యొక్క చరిత్రను త్వరగా పోలీసు శాఖ వారు పంపకపోవడం వల్ల అభ్యర్థుల సర్వీసుల రెగ్యులరైజేషన్ ఆగిపోతున్నది. దాని వల్ల వారికి రావలసిన 8,16 సంవత్సరాల ప్రమోషన్లు కాని, ఇతరత్రా బెనిఫిట్స్ కాని రావడం లేదు. కొన్ని సందర్భాల్లో నెలల పాటు జాప్యం జరుగుతోంది. కాబట్టి ఒక టైమ్ బౌండ్ అంటూ పెట్టి, యాంటిసిడెంట్స్ వెరిఫికేషన్ పూర్తి చేయండి. లేకపోతే, రెండు, మూడు నెలల్లో వెరిఫికేషన్ కాకపోతే, deemed to have been verified అనే విధంగా అయినా రూల్స్ సవరణ చేస్తే ఉద్యోగస్తులకు లాభం కల్గుతుంది.

శ్రీ దాచూరి రామిరెడ్డి : ఒక విషయాన్ని మంత్రిగారు క్లారిఫై చేయాలి. ఉద్యోగ నియామకాల పత్రాలు ఇవ్వక ముందే యాంటిసిడెంట్స్ వెరిఫికేషన్ చేస్తారా? లేకపోతే ఉద్యోగంలో చేరిన తర్వాత వెరిఫై చేసి ఇస్తారా? పద్ధతి ప్రకారం ఏమిటంటే, ఉద్యోగంలో చేరకముందే యాంటిసిడెంట్స్ వెరిఫై చేయాలి. 15 రోజుల్లో రాకపోతే deemed గా భావించాలి. గతంలో ఒక ఉత్తర్వు ఉండేది. 15 నెలల లోపు కనుక డిపార్టుమెంట్ నుండి క్లియరెన్స్ రాకపోతే, deemed to have been verified అని ఉండేది. దాన్ని అమలు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను రూపొందించింది. వాటి ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులలో నియమించడానికి పరిశీలనలోకి తీసుకున్న అభ్యర్థుల నడవడి, పూర్వ చరిత్ర గురించి ఆ అభ్యర్థులు 15వ సంవత్సరం వయస్సు నుండి చదివిన, తక్షణ ముందు 5 సంవత్సరాల కాలంలో నివసించిన ప్రదేశాలలో తనిఖీని నిర్వహించవలసి ఉంటుంది. ఈ సందర్భంగా ప్రతి అభ్యర్థి విషయంలో సంబంధిత నియామక అధికారులు వారు ఎంపిక చేసిన లేదా సంబంధిత నియామక అధికారి వారికి కేటాయించిన అభ్యర్థుల అటెస్టేషను ఫారాల ప్రతులను తగనన్ని రూపొందించడానికి, అటెస్టేషను ఫారం ప్రతితోపాటు లేఖ వ్రాయబడే పోలీసు సూపరింటెండెంటు / పోలీసు కమీషనర్ వివరాలను సూచిస్తూ, హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్సు పోలీసు అడిషనల్ డైరక్టర్ జనరలు ముందస్తు సమాచారంతో సంబంధిత పోలీసు కమీషనర్లకు/పోలీసు సూపరింటెండెంట్‌లకు అటెస్టేషను ఫారాలను ఏకకాలంలో పంపడానికి ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ఆ అభ్యర్థి ఇతర రాష్ట్రాలలో నివసిస్తున్నట్లయితే/చదువుతున్నట్లయితే ఇంటెలిజెన్స్ శాఖ సంబంధిత రాష్ట్ర పోలీసు అధికారులకు లేఖ వ్రాసి నివేదిక పొందాలి. సంబంధిత పోలీసు యూనిట్ అధికారులందరి నుండి నివేదికలు అందిన తర్వాత ఇంటెలిజెన్స్ కార్యాలయం పోలీసు అదనపు డైరక్టరు జనరలు నుండి సంబంధిత నియామక అధికారికి తుది నివేదికను పంపడమవుతుంది. పోలీసు శాఖ రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు కిందకు వస్తున్నందున పోలీసు శాఖలో నియామకం కోసం ఎంపికైన అభ్యర్థుల నడవడి, పూర్వ చరిత్ర తనిఖీకి పై కార్య విధానం వర్తిస్తుంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో కేంద్ర సర్వీసులకు ఎంపిక కాబడిన 15,541 మంది అభ్యర్థులకు సంబంధించి వెరిఫికేషన్ సర్టిఫికేట్స్ కోరగా, వాటిలో ఇప్పటి వరకు 11,720 మంది అభ్యర్థులకు సంబంధించి సర్టిఫికేట్లు పరిశీలన చేసి పంపించడం జరిగింది. ఇకపోతే గౌ.సభ్యులు తెలియచేసినట్లుగా, అపాయింట్‌మెంట్ తర్వాత సర్టిఫికేట్లు వెరిఫికేషన్ జరగాలన్నారు. అయితే సర్టిఫికేట్స్ ఇచ్చిన తర్వాతనే అపాయింట్ చేసుకోవడం జరుగుతుందనే

విషయం మీ అందరికీ తెలుసు. సుధాకర్‌రెడ్డిగారు అడిగిన దానికి, కంపాసినేట్ అపాయింట్‌మెంట్లో కూడా వెరిఫికేషన్ సర్టిఫికేట్లు ఇచ్చిన తర్వాతనే అభ్యర్థుల్ని నియమించడం జరుగుతుంది.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, యాంటిసిడెంట్స్ వెరిఫికేషన్ యొక్క ముఖ్యోద్దేశ్యం ఏమిటంటే, అభ్యర్థి గతంలో ఎప్పుడైనా క్రిమినల్ యాక్టివిటీస్‌లో ఇన్‌వాల్వ్ అయ్యాడా లేదా అని పరిశీలించడం కోసం. నాకు తెలిసినంత వరకు, పోలీసు డిపార్టుమెంట్ మొత్తం కంప్యూటరైజ్ అయింది. ఒక బటన్ ఆన్ చేస్తే మొత్తం ఇన్‌ఫర్మేషన్ వస్తుంది. ఫింగర్ టిప్స్ మీద తెలుసుకోవచ్చు. కాబట్టి, అభ్యర్థి ఇంటికి పోయి ఏం చేస్తారు ఊరికే కలెక్షన్ తప్ప? ఆలస్యం కావడానికి కారణాలేమిటి? వ్యవస్థ అంతా కంప్యూటరీకరణ అయిన తర్వాత యాంటిసిడెంట్స్ వెరిఫికేషన్ ఎందుకు ఇంత ఆలస్యమవుతోంది?

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, నేను మీ ద్వారా హోమ్ మినిస్టర్‌గారికి చెప్పేది --విధానం బాగానే ఉంది, కాని జాప్యాన్ని నివారించడానికి ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని, వెరిఫికేషన్‌ను వేగవంతం చేయాలని. కొన్ని సందర్భాల్లో రెండు, మూడు సంవత్సరాలు కూడా పడుతోంది. అభ్యర్థులు దిక్కుతోచని అయోమయ పరిస్థితిలో ఉంటున్నారు. దాంతో మళ్లీ మళ్లీ అప్లికేషన్స్ పెట్టుకునే పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి వెరిఫికేషన్‌ను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాల్ని దృష్టిలో పెట్టుకుని యాంటిసిడెంట్స్ వెరిఫికేషన్ వేగవంతం చేసేందుకు గల వెసులుబాటును పరిశీలిస్తాము. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని స్పీడప్ చేయమని గౌ.సభ్యులు సూచించారు. అయితే కంప్యూటర్ ద్వారా చేసే వెరిఫికేషన్ ఒక రకంగానూ, ఎస్పీ స్థాయిలో చేసే వెరిఫికేషన్ మరొకటిగా ఉంటుంది. అదంతా ఉంటుంది. అయితే అన్నిటి కంటే ముందు అభ్యర్థుల నడవడిక ముఖ్యం కాబట్టి వెరిఫికేషన్ అనేది ముందే జరగాలి. అయితే అభ్యర్థులకు ఇబ్బంది కల్గకుండా చూడటం జరుగుతుంది.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : గతంలో అభ్యర్థి ఏ నేరం చేయనప్పుడు, కొత్తగా నేరం చేసినట్లుగా ఎట్లా కనుక్కొంటారు?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : వెరిఫికేషన్‌ను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, కంపాసినేట్ అపాయింట్‌మెంట్స్ ఎప్పుడు చేస్తాము? Harnessలో ఒక ఉద్యోగి చనిపోతే చేస్తాము. కాని కంపాసినేట్ అపాయింట్‌మెంట్లో కూడా వెరిఫికేషన్ కొరకు నెలల తరబడి సమయం తీసుకుంటున్నారు. దాని వల్ల ఉద్యోగం రాక కడుపు కాలి బజారు పడవలసి వస్తోంది. ఉద్యోగం లేకుండా ఎన్ని రోజులు వస్తులుండాలి? కాబట్టి ఇటువంటి అపాయింట్‌మెంట్లో అయినా వెరిఫికేషన్‌ను వేగవంతం చేసే కార్యక్రమాలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : మీరు చెప్పిన విషయాన్ని మానవతా దృక్పథంతో చూడాలి. కాబట్టి కంపాసినేట్ అపాయింట్‌మెంట్ల విషయంలో వెరిఫికేషన్ స్పీడప్ చేయమని మా అధికారులను కోరుతాను.

## వాణిజ్య సంస్థలలో అగ్ని ప్రమాద రక్షణ చర్యలు

ప్రశ్న నంబరు 154 (2853)

శ్రీ కె.ఆర్. అమోస్ (అసెంబ్లి) ;

గౌ.హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) జంటనగరాలలోని సినిమా హాళ్లు, హోటల్స్, మాల్స్, బార్ అండ్ రెస్టారెంట్లు నిబంధనల ప్రకారం అగ్నిమాపక భద్రతా చర్యలను అమలుపరచడం లేదనే విషయం వాస్తవమేనా;

(ఆ)అయితే, భవనాల నిర్మాణంతో సంబంధమున్న భద్రతా చర్యలను ఉల్లంఘించినందుకు బ్లాక్ లిస్ట్‌లో ఉంచడబడిన బిల్డర్లు, ఆర్కిటెక్టులు, టెక్నికల్ వ్యక్తుల వివరాలతోపాటు ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి;

(ఇ) భద్రతా పద్ధతులను సమీక్షించేందుకు మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా;

(ఈ) అయితే, ఈ విషయంలో రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ఏమిటి?

హోంశాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి) :

(అ) లేదండీ. జంటనగరాలలో 15 మీటర్ల ఎత్తు మించి ఉన్న పదమూడు సినిమా థియేటర్లు, హోటళ్లు, మాల్సు, బార్లు, రెస్టారెంట్లు 1999 , ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల చట్టం ప్రకారం భారత జాతీయ భవన సంపుటిలోని నిబంధనలను అనుసరించి అగ్నిమాపక భద్రతా చర్యలను అమలు చేస్తున్నాయి.

(ఆ) (1) సికింద్రాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇతరులు దాఖలు చేసిన రిట్ పిటీషను నెం. 18110/2006 ద్వారా సినిమా థియేటర్లలో అగ్నిమాపక భద్రతా విషయం హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణలో ఉంది.

(2) అన్ని సినిమా థియేటర్లను తనిఖీ చేసి 15 రోజుల్లో సరిచేయడం కోసం లోపాలను యాజమాన్యాలకు తెలిపేలా చూడడానికి లైసెన్సింగు అధికారుల (పోలీసు కమీషనరు/జాయింటు కలెక్టరు) అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీలను 10-8-2009 తేదీ గల హోం (జనరలు–ఎ) శాఖ జి.ఓ.ఆర్.టి. నం. 1383 ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

(3) 1999, ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల చట్టంలోని 31వ విభాగం కింద అవసరమైన అగ్నిమాపక భద్రతా చర్యలను తీసుకోవడంలో విఫలమయిన 338 మంది బిల్డర్లు/ఎత్తయిన భవనాల యజమానులపై (మునుపటి ఎం.సి.హెచ్. ప్రాంతంలోని 139 భవనాలు, మునుపటి హుడా ప్రాంతంలోని 199 భవనాలు ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రమాదాల నివారణ, అగ్నిమాపక సేవల శాఖ ప్రాసిక్యూషనను చేపట్టింది.

(4) 13-3-2007 తేదీగల మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి (ఎం.1) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నం. 154 లో జారీ అయినా ఉన్నత స్థాయి కమిటీ చేసిన సిఫారసుల ఆధారంగా, అగ్నిమాపక భద్రతా చర్యల ఉల్లంఘన కేసులతో వ్యవహరించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రమాదాల నివారణ, అగ్నిమాపక సేవల శాఖలో లీగల్ సెల్, ప్రాసిక్యూషను వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ప్రత్యేక కోర్టులను నెలకొల్పడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. అవి పరిశీలనలో ఉన్నాయి.

(ఇ) అవునండీ.

(ఈ) షాపింగు మాల్స్, సినిమా థియేటర్లు, హోటళ్లు వంటి పబ్లిక్ భవనాలలో తీసుకున్న అగ్ని ప్రమాద నియంత్రణా చర్యలను సమీక్షించడానికి, అలవాటుగా ఉల్లంఘనలకు పాల్పడుతున్న బిల్డర్లను/ఆర్కిటెక్టులను/స్ట్రక్చరల్ ఇంజనీర్లను, ఇతర సాంకేతిక సిబ్బందిని సమీక్షించి, వారిని బ్లాక్ లిస్టులో ఉంచాలని సిఫారసు చేయడానికి మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన ఒక ఉన్నత అధికార బహు క్రమశిక్షణా కమిటీని 13-12-2007 తేదీ గల మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి (ఎం. 1) శాఖ జి.ఓ.ఆర్.టి. నెం. 1477 ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

శ్రీ కె.ఆర్. అమోస్ : అధ్యక్షా, హైదరాబాద్ సిటీకి సంబంధించి సేఫ్టీ మెజర్స్ పాటించని షాపింగు మాల్స్ ఎన్ని ఉన్నాయి? కొన్నింటిని బ్లాక్‌లిస్టులో ఉంచామన్నారు. హైదరాబాద్ సిటీలో కనీసం 400 వరకు రెస్టారెంట్లు, మాల్స్ ఉన్నాయి. ఇవన్నీ సేఫ్టీ మెజర్స్ పాటిస్తున్నాయా? సేఫ్టీ మెజర్స్ పాటించని ఎన్నింటి మీద మీరు చర్య తీసుకున్నారు? అటువంటి వారిని ప్రాసిక్యూట్ చేసి ఉన్నట్లయితే, దాని ఫలితం ఏమిటి? గతంలో ఒక షాపింపు మాల్ కూలిపోయిన తర్వాత యంత్రాంగం ముందుకు వచ్చింది. నిబంధనలు పాటించని వారికి ఏమైన పనిష్‌మెంట్ ఇచ్చారా? ఆ తర్వాత వారు ఏమైనా రెక్టిఫై చేసుకున్నారా?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : సినిమా హాళ్ళు, షాపింపు మాల్స్‌కు సంబంధించిన ప్రశ్న ఇది అధ్యక్షా. అయితే రెస్టారెంట్లు, మిగతా అన్నింటికి సంబంధించి జవాబులో చాలా డిటేల్డ్‌గా చెప్పడం జరిగింది. బి ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలోని మూడవ అంశం కింద " దాదాపుగా 338 మంది బిల్డర్లు/ఎత్తయిన భవనాల యజమానులపై (మునుపటి ఎం.సి.హెచ్. ప్రాంతంలోని 139 భవనాలు, మునుపటి హుడా ప్రాంతంలోని 199 భవనాలు ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రమాదాల నివారణ, అగ్నిమాపక సేవల శాఖ ప్రాసిక్యూషనను చేపట్టింది " అని చెప్పడం జరిగింది. ఇటువంటి వారి మీద కేసులు బుక్ చేయడం జరిగింది. వారిని ప్రాసిక్యూట్ చేయడం జరుగుతుందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

ఉ.10.30

ముఖ్యంగా ఇదే కాదు, సినిమా హాళ్లకు సంబంధించి జరిగిన ఇన్‌సిడెంట్లను దృష్టిలో పెట్టుకుని ఫైర్ సర్వీస్ డిపార్ట్‌మెంట్ వారు ఎన్‌ఒసి ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. సినిమా హాళ్లకు సంబంధించి ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. 2, 3 సంఘటనలు జరిగితే ఆ విషయం మీద ప్రభుత్వం యాక్షన్ తీసుకోవడం జరిగింది. 2006లో న్యాయ స్థానం ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలోని 2158 సినిమా హాళ్లను తనిఖీ చేస్తే, అందులో దాదాపుగా అన్ని థియేటర్లలోనూ 100 శాతం సేఫ్టీ మెజర్స్ లేవని తేలింది. 1806 సినిమా హాళ్లలో బ్యాటరీ బ్యాకప్ ఎమర్జెన్సీ లైటింగ్ విధానాన్ని ఏర్పాటు చేసుకోలేదు. 730 సినిమా హాళ్లలో బహిరంగ స్థలాలను ఏర్పాటు చేసుకోలేదు. 420 సినిమా హాళ్లకు స్మోక్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేసుకోలేదు. 271 సినిమా హాళ్లలో తప్పించుకునే వసతి ఏర్పాటు చేసుకోలేదు.

జంట నగరాలలో ఫైర్ సేఫ్టీ మెజర్స్ 13 సినిమా హాళ్లలో ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్యంగా గౌరవ సభ్యులు అడిగిన దానికి, మాల్స్‌కు, ఎత్తయిన బిల్డింగ్స్‌కు సంబంధించి ఒక కమిటీని వేయడం జరిగింది. షాపింగ్ మాల్స్, సినిమా హాళ్లకు, హోటల్స్ వంటి పబ్లిక్ భవనాలలో చేపట్టే అగ్నిమాపక చర్యలకు సంబంధించి, తరచు తప్పిదాలకు పాల్పడే బిల్డర్లు, ఆర్కిటెక్ట్‌లు, స్ట్రక్చరల్ ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బందికి సంబంధించి, అటువంటి వారిని

బ్లాక్ లిస్ట్‌లో పెట్టడానికి గాను ఒక కమిటీని ఏర్పాటు చేసాము. ఎంఎ అండ్ యుడి శాఖ ద్వారా ఒక ఉన్నత అధికారి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎంఎ అండ్ యుడి డిపార్ట్‌మెంట్ ఛైర్మన్‌గా వుంటారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోమ్ శాఖ, ప్రభుత్వ కార్యదర్శి, లా డిపార్ట్‌మెంట్, కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్,జిహెచ్ఎంసి, డిజి, ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్, విసి అండ్ ఎండి, హుడా, ఎండి, హెచ్ఎండబ్ల్యుఎస్, డైరక్టర్, బిసి ఏఆర్‌డి, ట్రాన్స్‌కో ప్రతినిధి ఒకరు, డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ప్రతినిధి ఒకరు, డైరక్టర్ జనరల్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ నామినీ ఒకరు, డైరక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్‌కు సంబంధించి ఒకరు వుంటారు.

ఈ కమిటీ సిఫార్సుల ద్వారా ఎన్ఒసికి సంబంధించి ఇప్పటికి 44 అప్లికేషన్లు ఫైర్ సర్వీసులకు రావడం జరిగింది. వాటిని ఎగ్జామిన్ చేసి, అందులో 13 దరఖాస్తులకు మాత్రమే ఎన్ఒసి ఇచ్చి, మిగిలిన వాటికి చేయవలసిన వాటిలో బిల్డర్లకు ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఎవరినైతే బ్లాక్ లిస్టులో పెట్టే కేసులు వున్నాయో, నేను ఇందాక సమాధానంలో చెప్పినట్లుగా, ఎత్తయిన భవనాలు కట్టిన దాదాపుగా 338 మంది బిల్డర్లు విషయంలో ఎవరు తప్పిదాలు చేసారు, ఎవరిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి, ఎవరిని ఏ విధంగా పనిష్ చేయాలనే విషయంలో కమిటీ కూర్చుని ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లి) : అధ్యక్షా, సినిమా హాళ్ల నిర్వహణ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈ మధ్య కాలంలో జరిగిన సంఘటనల ఆధారంగా చూసుకుంటే, చాలా చోట్ల సినిమా హాళ్లు అప్‌లిఫ్ట్ అయ్యాయి కాని, చిన్న క్లాసుల వారికి టికెట్లు ఇచ్చే విధానంలో ఇప్పటికీ కంజెస్టెడ్‌గానే వుంది. ప్రముఖ హీరోల కొత్త సినిమాలు విడుదల అయినపుడు ఏదో ఒక దుర్ఘటన జరుగుతూనే వుంది. సినిమా హాళ్ల నిర్వహణకు సంబంధించి, నలుగురైదుగురు నిర్మాతలు గుత్తాధిపత్యం చేస్తున్నారు కాబట్టి వారిని పిలిపించి మాట్లాడి, క్రమశిక్షణ చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు (కరీంనగర్) : మంత్రి గారు సమాధానం చెబుతూ, బిల్డర్లు, ఆర్కిటెక్ట్స్, స్ట్రక్చరల్ ఇంజనీర్లపై చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఒక థియేటర్ కాని, కమర్షియల్ కాంప్లెక్స్ కాని, వాటిని డిజైన్ చేసేటంత వరకూ మాత్రమే ఆర్కిటెక్ట్‌ల, స్ట్రక్చరల్ ఇంజనీర్ల బాధ్యత వుంటుంది. ఆ తరువాత దానిని కట్టే బిల్డర్, పర్యవేక్షించే ఇంజనీర్ల మీద, ఇతర అధికారుల మీద బాధ్యత వుంటుంది. మరి అటువంటి అధికారుల మీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారనేది చాలా ముఖ్యమైన విషయం . ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇచ్చే అధికారుల మీద చర్య తీసుకోకుండా, ఏదో ఆఫీసులో కూర్చుని డిజైన్ చేసిన ఆర్కిటెక్ట్‌ల మీద యాక్షన్ తీసుకోవడం సబబు కాదు. నిర్మాణ సమయంలో వున్న అధికారులు, ఫైనల్‌గా క్లియరెన్సు ఇచ్చే ఫైర్ సర్వీసు శాఖ వారు – ఇటువంటి అధికారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, మంత్రి గారు చాలా చక్కగా సమాధానం చెప్పారు. కాకపోతే, ఈ మధ్య కాలంలో సినిమా హాళ్లకు వెళ్లడం కాని, రావడం కాని చాలా ఇబ్బంది కరంగా వుంటోంది. అటువంటి సినిమా హాళ్లపైనా, అనుమతులు ఇచ్చిన అధికారుల మీదా చర్యలు తీసుకోవాలి. ఏదైనా దుర్ఘటన జరిగి 50 మందో, 100 మందో చనిపోయిన తరువాత చర్యలు తీసుకుంటామంటే బాగుండదు కాబట్టి ముందుగానే సరియైన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : సినిమా హాళ్లు, ఎత్తయిన భవనాలలో వున్న ఫైర్ సేఫ్టీ మీద సోషల్ ఆడిట్ చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా ? ప్రభుత్వ అధికారుల కమిటీ వల్ల పని జరగదు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్ట్రాటజీ ఏమిటి ? ఫైర్ సర్వీస్ వెహికిల్ వెళ్లాలంటే, రీ-ఫిల్లింగ్ వుండాలి. ఆల్టర్‌నేట్ స్టెయిర్ కేసు వుండాలి. సెట్ బ్యాక్ వుండాలి. అటువంటి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ గురించి ప్రభుత్వం ఏమైనా ప్రణాళికలను రూపొందించిందా ? రూపొందించినట్లయితే వాటిని సభ ముందు వుంచుతారా ?

శ్రీ బి. మోహన్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : చాలా సినిమా హాళ్లలో టాయిలెట్స్ ఎప్పుడో పూర్వ కాలంలో నిర్మించినవి. జనాభా ఎక్కువ మంది యూజ్ చేస్తున్నారు. టాయిలెట్స్ తక్కువ వున్నాయి, ప్రజలకు ఇబ్బంది అవుతోంది. అందువల్ల సరియైన సంఖ్యలో టాయిలెట్ల నిర్మాణ విషయం గురించి ఆలోచించాలని మంత్రి గారిని కోరుతున్నాను. అట్లాగే చాలా సినిమా హాళ్లలో సరియైన చెయిర్స్ వుండవు, డబ్బులు మాత్రం భారీగా వసూలు చేస్తున్నారు. అందువల్ల అటువంటి వాటిని చెక్ చేయడానికి ఇన్‌స్పెక్షన్ అథారిటీని పెంచాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుధాకర రెడ్డి : హైదరాబాద్ సెంట్రల్‌లోనూ, జివికె మాల్ లోనూ సినిమా హాళ్లున్నాయి, షాపింగ్ మాల్స్ వున్నాయి. మరి పార్కింగ్ లేకుండా వాటికి పర్మిషన్ ఎట్లా ఇచ్చారో సమాధానం చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి) : సర్, ఈమధ్య ఒక సినిమా రిలీజ్ అయిన సందర్భంగా వరంగల్‌లో కాని, విజయనగరంలో కాని, కొన్ని సంఘటనలు జరిగి, కొంతమంది చనిపోవడం జరిగింది. మరి ఆ సినిమా నిర్మాతను బాధ్యుడిని చేసి వారి చేత నష్టపరిహారం ఇప్పిస్తారా, లేక అందుకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి కంపెన్సేషన్ ఇస్తుందా అనేది తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రశయన్ రెడ్డి (అసెంబ్లి): సర్, ఎంఎల్‌సిలు ఎంత బాగా స్పందించి మాట్లాడుతున్నారో మీరే చూసారు. మంత్రి గారు ఎంఎల్‌సిలను, అఫిషియల్స్‌ను పిలిపించి ఒక మీటింగ్ ఏర్పాటు చేయమని చెప్పండి, so that we can give number of suggestions and the things will also move in a right direction.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, సినిమా హాళ్లలో ఇటీవలి కాలంలో జరిగిన 2 సంఘటనలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చాలా సీరియస్‌గా యాక్ట్ చేసింది. నన్ను అడగకముందే సినిమా హాళ్లకు సంబంధించి నేను నా సమాధానంలో చెప్పడం జరిగింది. మనకున్న మొత్తం 2158 సినిమా హాళ్లలో 100 శాతం సెక్యూరిటీ ఏర్పాట్లు బాగున్నాయని చెప్పడానికి అవకాశం లేదు. ఆ వివరాలను ఇంతకు ముందే సభ దృష్టికి తీసుకురావడం జరిగింది.

ప్రత్యేకించి సినిమా హాళ్ల విషయంలో 1806 సినిమా హాళ్లలో బ్యాటరీ బ్యాకప్ ఎమర్జెన్సీ లైటింగ్ విధానాన్ని ఏర్పాటు చేసుకోలేదు. 352 సినిమా హాళ్లలో మాత్రమే ఏర్పాటు చేసుకున్నారు. 730 సినిమా హాళ్లలో బహిరంగ స్థలాలను ఏర్పాటు చేసుకోలేదు, 1423 సినిమా హాళ్లలో ఏర్పాటు చేసుకున్నారు. 420 సినిమా హాళ్లకు స్మోక్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేసుకోలేదు, 1738 సినిమా హాళ్లలో వుంది. 271 సినిమా హాళ్లలో తప్పించుకునే వసతి ఏర్పాటు చేసుకోలేదు, 1887 సినిమా హాళ్లలో ఏర్పాటు చేసుకున్నారు.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ, సినిమా హాళ్లకు, మాల్స్‌కు పర్మిషన్ ఇచ్చేటపుడు ఫైర్ సర్వీసుల శాఖ వారు పర్మిషన్ ఇవ్వకపోతే ఇటువంటివి జరగవు కదా అందువల్ల వారు ఎట్లా ఇచ్చారని అడిగారు. 2006వ సంవత్సరానికి ముందు సినిమా హాళ్లకు సంబంధించి ఎన్ఒసి ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ ఇచ్చేవారు.

ఉ. 10.40

హైకోర్ట్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ సరికాదని చెప్పడం జరిగింది. దాని ద్వారా ఎన్ఒసి, ఇచ్చే అధికారం ఫైర్ సర్వీస్ డిపార్ట్‌మెంట్‌కి ఇవ్వడం జరిగింది. చర్య తీసుకోవచ్చునని ఒక ఉత్తర్వు ఇచ్చారు. ఫైర్ సర్వీస్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎన్ఒసి ఇవ్వాలనే దానిని సవాలు చేస్తూ కొంత మంది హైకోర్ట్‌లో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. దానికి సంబంధించి కోర్ట్ మళ్లీ ఉత్తర్వు జారీ చేసి ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దాని ద్వారా కొంతవ రకూ ఆగడం జరిగింది. ఈ ప్రభుత్వం ఒక కమిటిని కూడా వేయడం జరిగింది. ఈ విధంగా ఎక్కడెక్కడ థియే టర్లలో ఏ విధంగా ఉందనేది పరిశీలించేందుకు కమిటి ఉపయోగపడుతుంది. దీనిలో థియేటర్లలో ఉన్న లోపాలు యాజమాన్యాలకు తెలియచేసి రెక్టిఫై చేసేందుకు మొత్తం మీద ఎన్ని ఉన్నాయని తెలుసుకోవడానికి పోలీస్ కమీష నర్, జాయింట్ కమీషనర్ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి కమిటి 10.8.09నాడు వేయడం జరిగింది. 15 రోజుల టైమ్ ఇచ్చాము. అంత లోపల సబ్మిట్ చేయమని చెప్పాము. ఇవే కాకుండా, మాల్స్ విషయం గురించి సభ్యులు చెప్పారు. ఇంతకుముందే చెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరి ఆధ్వర్యంలో ఒక కమిటి వేశాము. ఎక్కడెక్కడ ఈ విధంగా మాల్స్‌లో ఇబ్బంది ఉందో ఎక్కడెక్కడ చర్యలు తీసుకోవాలో ఏ విధంగా డీవియేట్ అయ్యారో పరిశీలించి, అటువంటి వారిని ఐడెంటిఫై చేస్తామని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. పార్కింగ్, మిగతావి ఫైర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన సెంబర్ ఉంది. దానికి సంబంధించి వారు చర్య తీసుకోవ డానికి కమిటి ఆధ్వర్యంలో సమావేశమవుతాము. అదే విధంగా ముఖ్యమంత్రిగారు సినిమా హాల్స్‌కి సంబంధించి అన్ని పరిశీలించడానికి మంత్రిగారు ఆధ్వర్యంలో సబ్ కమిటి వేయడం జరిగింది. సదరు కమిటి రేపు సమావేశమై అన్నింటి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

MR.CHAIRMAN: Now, Mr.Dadi Veerabhadra Rao put your question. Mr.Indrasain Reddy, please take your seat. We will discuss later.

<u>మాజీ శాసనసభ్యుల పింఛను పెంపుదల</u>

ప్రశ్న నెం: 155 (2514)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం), నిమ్మకాయల చిన్నరాజప్ప (తూర్పుగోదావరి), ముల్లుల లక్ష్మీనా రాయణ (పశ్చిమ గోదావరి) :

గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) మాజీ శాసనసభ్యులకు, మరణించిన శాసనసభ్యుల కుటుంబ సభ్యులకు చెల్లిస్తున్న పింఛను మొత్తం పరి మాణం ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా లేనందున ఆ మొత్తాన్ని పెంచాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) వారికి చెల్లిస్తున్న మెడికల్ రీఇంబర్స్‌మెంట్ మొత్తాన్ని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

ముఖ్యమంత్రిగారి తరఫున ఉన్నత విద్యాశాఖామాత్యులు (శ్రీ డి. శ్రీధర్ బాబు):

అ) లేదండి
ఆ) అవునండి
ఇ) మెడికల్ రీఇంబర్స్‌మెంట్ గరిష్టపరిమితికి పెంచే ప్రతిపాదనను ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

శ్రీ దాడి వీరభద్రరావు: మాజీ శాసనసభ్యులు చాలా మంది పేదరికంలో ఉన్నారు. మా అనకాపల్లిలో మాజీ శాసనసభ్యులు శ్రీ పి.వి. రమణగారు నాలుగు టర్మ్‌లు శాసనసభ్యులుగా పని చేశారు. ఇప్పుడు చాలా ఇబ్బందులలో ఉన్నారు. చాలా మంది మాజీ శాసనసభ్యులు పేదరికంలో ఉన్నారు. వారు తగిన వైద్య సదుపాయాలు, రవాణా సౌకర్యాలు లేకుండా ఇబ్బందిపడుతున్నారు. ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరేదేమంటే, వీరికి కొన్ని బెనిఫిట్స్ ఎక్స్‌టెండ్ చేయవలసిన అవసరం ఉంది. వన్ టర్మ్ చేసిన ఎక్స్ ఎంఎల్ఏకి రూ.4,000 పెన్షన్ ఇస్తున్నారు. చాలా తక్కువ అమౌంట్. పెరిగిన రేట్ల ప్రకారంగా టర్మ్‌లనుబట్టి అదనంగా రూ.500 చొప్పున సబ్జెక్టు టు ది మాగ్జిమం రూ.6,000 ఇస్తున్నాము. అది చాలా తక్కువగా ఉంది . కనీసం మినిమం రూ.10,000 పెంచి సబ్జెక్టు టు ది మాగ్జిమం రూ.15,000 చేసి ప్రతీ టర్మ్‌కి రూ.10,000 పెడితే న్యాయంగా ఉంటుందని అంటున్నాను. ఇతర రాష్ట్రాల గురించి మెన్షన్ చేయను. చాలా రాష్ట్రాలలో మాగ్జిమం రూ.20,000 ఎక్స్ మెంబర్స్‌కి ఇస్తున్నారు. కాబట్టి ఇవన్నీ చూసి రూ.10,000లకు అయినా ఇవ్వవలసిన అవసరం ఉంది. చనిపోయిన సభ్యుల విషయంలో స్పౌజ్‌కి 50 శాతం ఇస్తున్నారు. అంటే, ఇప్పుడు రూ.2,000 ఇస్తున్నారు. వారికి కనీసం రూ5,000 అయినా చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. మెడికల్ రీఇంబర్స్‌మెంట్ విషయంలో రూ.75,000 ఇస్తున్నారు. అది కూడా ఇన్‌పేషెంట్ అయితేనే అలా ఇస్తున్నారు. ఔట్ పేషంట్ అయితే మెడికల్ ఫెసిలిటి లేదు. పెద్ద పెద్ద జబ్బులు అయితేనే అంటే బైపాస్ సర్జరీ, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, క్యాన్సర్, న్యూరోసర్జరీ ఈ నాలుగింటికి మాత్రమే రూ.1.00 లక్ష ఇవ్వడం జరుగుతోంది. ముందుగా పెట్టుబడి పెట్టే పరిస్థితి లేదు. తరువాతనే రీఇంబర్స్‌మెంట్ ఇస్తున్నారు. చాలా ఇబ్బందులు ఉన్నాయి. సంవత్సరం తరబడి రీఇంబర్స్‌మెంట్ పెండింగ్ ఉన్న కేసులున్నాయి. గతంలో మెన్షన్ చేశాము. సీరియస్‌గా ప్రభుత్వం టేకప్ చేయలేదు. డిఎంఅండ్‌హెచ్ఓ., వారి ఆఫీసుకి వెళితే అక్కడ నెలల తరబడి ఆఖరికి ఒక సంవత్సరం అయ్యే పరిస్థితి ఉంది. సభ్యులు బిల్లు కోసం అక్కడకు వెళ్లే దురదృష్టకరమైన పరిస్థితి ఉంది. నాకు శాంక్షన్ చేసి పెట్టండని డిగ్నిటీకి భంగంగా డైరెక్టర్ వద్దకు వెళ్లి చెప్పే పరిస్థితులు ఉన్నాయి. లెజిస్లేచర్‌లోనే ఒక సెక్షన్ పెట్టమని డిమాండ్ చేస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : ఆల్‌రెడి ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు: రీఇంబర్స్‌మెంట్ విషయంలో సెక్షన్ లేదు. మెడికల్ స్క్రూటినికి మెడికల్ సెక్షన్ ఇక్కడ పెడితే ఇక్కడే అయిపోతుంది. త్వరగా జరగడానికి అవకాశం ఉంది. అక్కడ అసిస్టెంట్ డైరెక్టర్ చూస్తున్నారు, ఒక అసిస్టెంట్ డైరెక్టర్ సరిపోతుంది, వారిని పెడితే బాగుంటుంది. దీనికి సంబంధించిన అమౌంట్‌ని పెంచవలసిన అవసరం ఉంది. ఆరోగ్యశ్రీకి రూ. 2 లక్షలు ఇస్తున్నాము. కాబట్టి ఇక్కడ కూడా రూ.2 లక్షలు చేయకపోతే లాభం లేదు. కిడ్నీ ట్రాన్స్‌ప్లాన్‌టేషన్‌కి రూ.7, రూ.8 లక్షల వరకూ అవుతోంది. కాబట్టి రూ.2 లక్షల వరకూ రీఇంబ

ర్స్‌మెంట్ అది కూడా ట్రీట్‌మెంట్‌కి ముందుగా ఇప్పించే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. తరువాత డబ్బు చెల్లిస్తామని అంటే ఆసుపత్రులవారు వినే పరిస్థితి లేదు. వీరి వద్ద అంత డబ్బు ఉండడం లేదు. ముందుగా పేమెంట్ ఇవ్వకుండా ట్రీట్‌మెంట్‌అనేది జరగాలి. రెగ్యులర్‌గా మందుల కోసం నెలకు రూ.2,000 ఇవ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. మెడికల్ అలౌవెన్స్ ఔట్ పేషంట్‌కి అవకాశం లేదు. రెగ్యులర్‌గా బిపి., షుగర్ ఉన్న వారికి రూ.5,000 నుండి రూ.6,000 వరకూ నెలకు ఖర్చు అవుతోంది. కాబట్టి రూ.2,000 అయినా మెడికల్ అలవెన్స్ ఇస్తే ఉపయోగకరంగా ఉంటుంది. ఇతర రాష్ట్రాలలో అంటే బీహార్, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, హిమాచల్‌ప్రదేశ్‌వంటి రాష్ట్రాలలో ట్రైన్ కూపన్స్ ఎక్స్ మెంబర్స్‌కి రూ.1 లక్ష వరకూ ఇస్తున్నారు. మిగతా రాష్ట్రాల సమాచారం నా వద్ద లేదు. రూ.1 లక్ష వరకూ కొన్ని చోట్ల ఇస్తున్నారు. ట్రైన్‌లో మేము వెళ్లడం లేదు. కనీసం బస్ పాస్ అయినా, ఎక్స్ మెంబర్స్ చనిపోయిన వారి స్పౌజ్‌కి సదుపాయం కల్పిస్తే ఎక్కడకయినా, హైదరాబాదుకు రావడానికయినా, ఆస్పత్రికి వెళ్ల డానికయినా అవకాశం ఉంటుంది. ఇవన్నీ కూడా మానవతాదృష్టితో, శాసనసభ్యులనే గౌరవంతో పెంచాలి. విశిష్ట మైన సేవలు చేసిన వారున్నారు. బయటకు వెళితే మాజీ శాసనసభ్యులని చాలా మర్యాదగా చూస్తున్నారు. ప్రస్తుత సభ్యులకన్నా, మాజీ శాసనసభ్యులను మర్యాదతో చూస్తున్నారు. వారు సర్వీస్ చేశారు కాబట్టి వారిని మర్యాదగా చూస్తున్నారు. అటువంటి వారిని గౌరవిస్తాము. కాబట్టి ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మీరు అంత గట్టిగా చెబుతూ ఉంటే అందరూ ఎక్స్ మెంబర్స్ అవ్వాలనుకుంటారు.

( సభలో నవ్వులు )

శ్రీ దాడి వీరభద్రరావు: అందరమూ ఒకసారి ఎక్స్ అవ్వాల్సిందే. ఎక్స్ మెంబర్ అనేదే పర్మనెంట్ పోస్ట్. ఏ.పి. భవన్‌లో క్యాటగిరి 4 క్రింద ఎక్స్ మెంబర్స్‌కి అకామడేషన్ ఇస్తున్నారు. దానికి ఎక్కువగా అద్దె చెల్లించవలసి వస్తుంది. కాబట్టి వారికి క్యాటగిరి 3 క్రింద ఇవ్వాలని కోరుతున్నాను. అక్కడ ఎంఎల్ఏలు, ఎంఎల్‌సీలు కాకుండా ఎవరెవరో ఉంటున్నారు, కాబట్టి ఎక్స్ ఎంఎల్ఏలకు క్యాటగిరి 3 క్రింద అవకాశం ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. ఇళ్ల స్థలాలు లేని ఎక్స్ ఎంఎల్ఏలకు ఇళ్ల స్థలాలు కల్పించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లి) : అధ్యక్షా, అందరూ ఎక్స్ ఎంఎల్ఏలు, ఎక్స్ ఎంఎల్‌సీలు అవుతారని అంటున్నారు. నేనైతే ఎక్స్ అయి ప్రజెంట్ అయ్యాను. మళ్లీ అందరం ఎక్స్ అవుతాము. అందులో అనుమానం లేదు. తమ ద్వారా సప్లిమెంటరీ క్వశ్చన్‌ని అడుగుతున్నాను.

ఉ. 10. 50

Whether there is any representation submitted by the Ex-Legislators forum to the Hon'ble Chief Minister? ముఖ్యమంత్రి గారు కూడా ఆ ఫోరమ్ సమావేశానికి వెళ్లి అడ్రస్ చేశారు and their case is sympathetically looked into. అధ్యక్షా, వీరభద్రరావు గారు చెప్పినట్లు, అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో సభ్యులకిచ్చే పెర్క్స్ తక్కువగా ఉన్నాయి. తరువాత పెన్షన్లు మరీ తక్కువగా ఉన్నాయి. మన రాష్ట్రం కంటె చిన్న రాష్ట్రమైన హిమాచల్‌ప్రదేశ్‌లో కూడా రూ.5 వేల కన్నా ఎక్కువగా పెన్షన్ వస్తోంది. ఇప్పుడిస్తున్న పెన్షన్ 10 సంవత్సరాల క్రితం నిర్ణయించినది కాబట్టి ఇప్పుడు పెరుగుతున్న రేట్లను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్న రిప్రెజెంటేషన్‌ను త్వరగా ఆమోదించి పెన్షన్‌ను పెంచడానికి ప్రయత్నం చేయమని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఆర్టీసీ బస్సుపాస్‌ల విషయానికి వస్తే, రాష్ట్రంలో ఆర్టీసీ ఫ్లీట్ సర్వీసులు దాదాపు 16, 17 వేలు ఉన్నాయి. ఇప్పుడున్న సభ్యులు కాని, మాజీ సభ్యులు కాని స్వంత వాహనాలు ఉన్న వాళ్లెవ్వరూ ఆర్టీసీ బస్సుల్లో వెళతారని నేను అనుకోవడం లేదు. అలా లేని వారు ఒక శాతం కూడా ఉండరు. ఈ 16 వేల బస్సులలో ఒక శాతం

కూడా వాడుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రెజెంట్ మెంబర్స్‌కు ఈ సౌకర్యం ఎలా అయినా ఉంటుంది. మాజీ సభ్యుల గురించి నేను అడుగుతున్నాను. మాజీ సభ్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అప్పుడప్పుడు పత్రికలలో వార్తలు వస్తున్నాయి. తినడానికి లేక అడుక్కుంటున్నారని, వాళ్లను చూసే వాళ్లు లేరని వార్తలు వస్తుంటే చాలా బాధగా ఉంటుంది కాబట్టి మాజీ లెజిస్లేటర్స్‌కు బస్సుపాసులు ఇచ్చే ఆలోచన చేయాలని కోరుతున్నాను. ట్రైన్‌లో రెండవ తరగతి ఏసీ లో ఎక్కడికైనా ప్రయాణం చేయడానికి మాజీ ఎం.పీలకు పర్మినెంట్ పాసులు ఇస్తున్నట్లే ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఫ్లీట్ సర్వీసులలో మాజీ సభ్యులకు ప్రయాణం చేయడానికి బస్సు పాసులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మెడికల్ రీ-ఇంబర్స్‌మెంట్ విషయానికి వస్తే, రీ-ఇంబర్స్‌మెంట్ అనేది లేకుండా, పాస్ చూపిస్తే రిఫరల్ ఆసుపత్రులలో మెంబర్ కాని, ఎక్స్-మెంబర్ కాని రూ.2 లక్షల వరకు వైద్య సదుపాయం పొందే దానికి ప్రయత్నం చేస్తారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మిస్టర్ చైర్మన్ ః సుబ్బారెడ్డి గారూ అందరూ చెప్పారు కాబట్టి రిపీట్ చేయవద్దు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) ః అధ్యక్షా, ఉద్యోగులకు, పదవి విరమణ చేసిన ఉద్యోగుల గురించి ఎల్ఓపీ గారు, పువ్వాడ నాగేశ్వరరావు గారు అన్నీ చెప్పారు కాబట్టి నేను మీ ద్వారా ఒక్కటే అడుగుతాను.

మిస్టర్ చైర్మన్ ః ఒక్క ప్రశ్న అయితే మంచిది.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి ః అధ్యక్షా, వైద్యం కోసం ఎంత ఖర్చు అయితే అంత మొత్తాన్ని రీ-ఇంబర్స్‌చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత మాజీ సభ్యులకు ఇచ్చే పెన్షన్‌ను రూ.2000 లు నుండి రూ.4000 లకు పెంచారు కాని ఆ పెన్షన్ చాలదు కాబట్టి దానిని రూ.10 వేలకు పెంచాలని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ చైర్మన్ ః చెంగల్ రాయుడు గారూ, మీరు ఎక్స్ కాదు కదా. మినిస్టర్ గారు రిప్లయి ఇచ్చిన తరువాత మాట్లాడుదురు కాని.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః అధ్యక్షా, ఒక్క నిమిషం. 2004 వ సంవత్సరం నుండి పెన్షన్ ఎంతకు పెంచబడింది? 2004 వ సంవత్సరానికి ముందు పదవి విరమణ చేసిన లెజిస్లేటర్స్‌కు ఎంత పెన్షన్ ఇచ్చేవారని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు (తన స్థానం నుండి లేచి పోడియం దగ్గరకు వెళ్ళి) అధ్యక్షా, మేము రాజకీయం చేయడానికి ఈ ప్రశ్న వేయ లేదు. 1980 వ సంవత్సరానికి ముందు ఎంత ఇచ్చారు, అలానే 1930లో ఎంత ఇచ్చారు అని చెంగల్‌రాయుడు గారు అడగడం ఏమీ బాగాలేదు. ఏమిటండి ఇది. మైండ్ సెట్‌ను మార్చుకోమని చెప్పండి. మేము అడిగిన ప్రతి దానికి ప్రభుత్వ పక్షం వారు ఈ విధంగా అడగడం భావ్యం కాదు. పద్ధతి కాదు. దేనికైనా రిలవెన్స్ ఉండాలి. ప్రతిదానికి ఎదురు దాడి చేస్తారు. ఇది మంచి పద్ధతి కాదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, మైండ్ సెట్‌ను ఎవరు మార్చుకోవాలి? కొన్ని అంశాలను స్పోర్టివ్ గా తీసుకోవాలి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఏదైనా నేను అడిగినప్పుడే చెంగల్ రాయుడు గారు లేస్తారు. అంతా నెగిటివ్‌గా మాట్లాడతారు. ఒక రిలవెన్స్ ఉండాలి.

మిస్టర్ చైర్మన్ : వీరభద్రరావు గారూ, నేను మాట్లాడతాను. దయచేసి కూర్చోండి. మంత్రి గారు సమాధానం ఇస్తారు.

SRI D. SRIDHAR BABU (MINISTER FOR HIGHER EDUCATION) : For the purpose of Legislative work G.A.D. other than Law & Order subjects have been allotted to me and in that capacity I am giving reply. అధ్యక్షా, ఈరోజు శాసనమండలిలో ప్రస్తుతమున్న ఎం.ఎల్.సీలు కాని, శాసనసభలో ఉన్న సభ్యులు కాని కాలక్రమేణా మాజీ అయ్యే క్రమంలో ప్రజాస్వామ్యం నడుస్తోంది. We are respecting it. దీనిలో రాజకీయాలకు తావు లేదు. Definitely, our Government have a sympathetic and active consideration of most of the demands and requests made by the Hon'ble Members ఎందుకంటున్నానంటే, 2004 వ సంవత్సరంలో సభ్యులకిచ్చే పెన్షన్‌ను రూ.4 వేలు, రూ.6 వేలు వరకు పెంచడం జరిగింది. ఇన్‌ఫ్లేషన్ పెరగడం వల్ల రూ. 10 వేల నుండి రూ.15 వేల వరకు పెంచాలని సభ్యులు రిక్వెస్ట్ చేయడం జరిగింది. ప్రస్తుతం మొదటి సారికి రూ.4000లు తరువాత రూ.500లు చొప్పున పెంచడం జరుగుతోంది. Rs.4,000 for the first term రూ.10 వేలు తరువాత రూ.1000లు చొప్పున పెంచమని కూడా సభ్యులు రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఈ విధమైన ప్రతిపాదనను కూడా పూర్తి స్థాయిలో పాజిటివ్ దృక్పథంలోనే చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అదే విధంగా, మెడికల్ రీ-ఇంబర్స్‌మెంట్ విషయానికి వస్తే, ఇప్పటివరకు రూ.50 వేల నుండి రూ.75 వేల వరకు, రూ.లక్ష రూపాయల వరకు కూడా పెంచడం జరిగింది. అయితే, మేజర్ ఎయిల్‌మెంట్స్‌కు సంబంధించిన రీ-ఇంబర్స్‌మెంట్ విషయంలో మాజీ లెజిస్లేటర్లు కవర్ కాలేదు. మాజీ లెజిస్లేటర్స్‌కు కూడా ఇప్పుడున్న లెజిస్లేటర్స్‌తో సమానంగా మెడికల్ రీ-ఇంబర్స్‌మెంట్ ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేయడం జరిగింది. It is under active consideration.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

మేజర్ ఎయిల్‌మెంట్స్‌కు సంబంధించి రూ.2 లక్షల వరకు ఇవ్వాలని, కొంత స్ట్రక్చరల్ ఇబ్బంది ఉండడం వల్ల రీ-ఇంబర్స్‌మెంట్ విషయంలో డైరక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసులో కొంత ఇబ్బంది కలుగుతుందని సభ్యులు అన్న దానికి, ప్రత్యేకంగా శాసనసభ అధికారుల యొక్క సలహాతో ఒక లయజన్ ఆఫీసర్‌ను ఇక్కడే పెట్టి సభ్యులకు ఇబ్బంది లేకుండా చేసే కార్యక్రమం చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(హర్షధ్వానాలు)

ప్రాక్టికల్‌గా కొన్ని ఇబ్బందులున్నాయి కాబట్టి we will draw one Officer from the Legislature Department who has fair exposure to all the problems. ఇదే విధంగా, మాజీ శాసన సభ్యులకు రైల్వే కూపన్లు ఇచ్చే విషయంలో కూడా సమిష్టిగా మీరూ, శాసన సభా పతి గారూ ఏదైనా ప్రతిపాదన చేస్తే దానిని తప్పకుండా కన్సిడర్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను.

(హర్షధ్వానాలు)

డిసీజ్డ్ గౌరవ సభ్యుల విషయంలో కాని, వారి సతీమణుల విషయంలో కాని ఇప్పటి వరకు ఏ నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయాలన్నింటిని కూడా ఆలోచనా క్రమంలో పెడుతున్నాం. అదే విధంగా, ఏపీ భవన్‌లో మాజీ సభ్యులకిచ్చే వసతి విషయంలో కేటగిరి-4 నుండి కేటగిరి-3కి చేయమని రిక్వెస్ట్ చేసిన దానికి, ఈ మధ్యనే 6 వ తేదీనాడు మాజీ శాసనసభ్యులు, ఎం.ఎల్.సీలు అందరితో ఒక మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో వారిచ్చిన అనేక డిమాండ్లు, రిక్వెస్ట్‌ల మీద ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవడాని గౌరవ సభ్యులందరి సహకారంతో చైర్మన్ గారి ఆదేశానుసారం తప్పకుండా ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇకపోతే, రూ. 2000 రూపాయల వరకు రీ-ఇంబర్స్‌మెంట్ కాకుండా ట్రీట్‌మెంట్ చేయాలని అడిగిన దానికి, ట్రీట్‌మెంట్ విషయంలో స్ట్రక్చరల్ ప్రాబ్లమ్స్ ఏమైనా ఉంటే, లెజిస్లేటరా, ఎక్స్-లెజిస్లేటరా అనే కన్‌ఫర్మ్ చేయడానికి పట్టే సమయాన్ని కూడా తగ్గించి ఒక స్పెషల్ రిక్వెస్ట్‌గా తీసుకొని ప్రాబ్లమ్‌ను సాల్వ్ చేయడానకి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలియచేస్తున్నాను. అదే విధంగా, రెండు లక్షల నుండి పది లక్షలు, 20 లక్షల వ రకు ఎంత ఖర్చు అయితే అంతవరకు శాంక్షన్ చేయమని అడిగిన దానికి, ఒక సీలింగ్ అంటూ లేకపోతే ఆర్థిక పరమైన ఇబ్బందులు వస్తాయని గౌరవ సభ్యులు సుబ్బారెడ్డి గారికి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అలాగే, పెర్క్స్ తక్కువగా ఉన్నాయనే విషయాన్ని ప్రభుత్వం కూడా ఒప్పుకుంటుంది.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, వైద్యానికి ఎంత ఖర్చు అయితే అంత రీ-ఇంబర్స్‌మెంట్ చేయమంటున్నాం.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, ఇన్‌ఫ్లేషన్‌లో కూడా ఇప్పుడున్న లక్ష రూపాయలను రెండు లక్షల రూపాయల వరకు మేజర్ ఎయిల్‌మెంట్స్ విషయంలో ఇవ్వడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఇవి కాకుండా ప్రత్యేకంగా ఏమైనా ఇబ్బందులున్నా గౌరవ ముఖ్యమంత్రి గారు he is magnanimous enough. He is totally humanitarian. ఆ విషయంలో స్పందన కూడా ఉంటుందని భావిస్తున్నాం. అదే విధంగా పెర్క్స్ విషయంలో, బస్సు పాసుల విషయంలో ఒక నిర్దుష్టమైన ప్రణాళికతో ఒక సిస్టమాటిక్ వేలో ముందుకు పోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అదే విధంగా, సభ్యులు ఇచ్చిన సూచనలను, సలహాలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఉ. 11.00

మాజీ శాసన సభ్యులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు చెల్లిస్తున్న పింఛను మొత్తం పరిమాణం విషయంలో ఇప్పటి వరకు ఏ విధమైన నిర్ణయం తీసుకోలేదు. అటువంటి వారికి ఇబ్బంది జరుగుతున్నప్పుడు తప్పనిసరిగా humanistic view లో ప్రభుత్వం అమలు చేస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావుః- అధ్యక్షా, మరణించిన మాజీ శాసన సభ్యుల కుటుంబాలకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్‌మెంటు విషయంలో ఇప్పుడు చెల్లిస్తున్న డబ్బు కన్నా ఎక్కువ శాతం చెల్లించడానికి అవకాశం ఉన్నదా? మరణించిన వారి కుటుంబ సభ్యులు అంటే భార్య గాని, పిల్లలు గాని ఉంటే వాళ్లకు యాభై శాతం పెన్షన్ ఇస్తున్నారు కనుక రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న కారణంగా దానిని పెంచాలని అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః- మెడికల్ రీయింబర్స్‌మెంటు విషయంలో half of the pension is being deposited. In medical reimbursement issue I stand corrected. మెడికల్ రీయింబర్స్‌మెంట్ విషయంలో ఈ ప్రస్తావన లేదు.

శ్రీ దాడి వీరభద్రరావుః- అధ్యక్షా, మంత్రిగారు చాలా పాజిటివ్‌గా సమాధానం చెప్పారు. వారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఫ్లోర్ లీడర్లందరం ముఖ్యమంత్రి గారిని కలిసి మాజీ శాసనసభ్యుల మెడికల్ రీయింబర్స్‌మెంటు గురించి చెప్పడం జరిగింది. మాజీ శాసన సభ్యుల మెడికల్ రీయింబర్స్‌మెంటు విషయంలో వైద్య సేవల కోసం ఆసుపత్రులకు వెళ్లినప్పుడు వారు ముందుగా డబ్బు చెల్లించడం కష్టమవుతున్నందువల్ల without pre-payment ట్రీట్‌మెంటు ఇప్పిస్తే బాగుంటుందని మేం రిక్వెస్ట్ చేశాము. దానికి ముఖ్యమంత్రి గారు కన్విన్స్ అయ్యారు. Without pre-payment treatment అనేది తప్పనిసరిగా అమలు చేద్దామని అన్నారు కాబట్టి దాన్ని కొంచెం pursue చేసి అది అమలు అయ్యే విధంగా చేస్తే రీయింబర్స్‌మెంటు అనే ప్రసక్తి లేకుండా ఉంటుంది.

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) ః- అధ్యక్షా, మాజీ శాసన సభ్యులు చాలా మంది దయనీయమైన పరిస్థితులలో ఉన్నారు. వారు గ్రామాలలో జీవితం గడుపుతున్నారు. వారికి భార్య చనిపోయి, పిల్లలు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయి. అందువల్ల ఇటువంటి వారికి కనీసం ఎయిడ్ ఇప్పించడానికి ఒక మనిషినేమైనా అపాయింట్ చేస్తారా లేదంటే వారిని Old Age Home లో ఉంచుతారా అన్న దానికి ఏదైనా ఉపాయం ఆలోచించండి. ఎందుకంటే మాజీ శాసన సభ్యులు కొంత మంది స్వాతంత్ర్యోద్యమంలో కూడా పాల్గొన్నారు. కాబట్టి అలాంటి వారి గురించి ఆలోచించి తక్షణ చర్యలు తీసుకోవాలని మీకు మనవి చేస్తున్నాను. వారి దగ్గరికి వెళ్లి ఆదుకోవడానికి ఏదైనా స్కీమ్ ప్రభుత్వం దగ్గర ఉన్నదా అని అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః- అధ్యక్షా, ఈ విషయాలన్నింటి మీద రాష్ట్ర ప్రభుత్వం చాలా సానుకూలంగా స్పందించాలనే దృక్పధంతో ఉంది. ఈ విషయంలో మీ వంటి సీనియర్లతో, ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తాం. పెద్దలు రామయ్య గారు, చంగల రాయుడు గారు చెప్పిన అంశాలు కూడా ప్రత్యేకంగా తీసుకోవడం జరుగుతుంది.

<u>స్థానిక సంస్థలలో తాత్కాలిక ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ</u>

Q. No. 156 (2807)

SRI V. BHOOPAL REDDY (MEDAK), SRI T. BHANU PRASAD RAO:

Will the Minister for Panchayat Raj be pleased to state:

a) Whether the Government is contemplating to regularize the services of temporary employees in the local bodies; and
b) If so, the time by which they will be regularized?

MINISTER FOR PANCHAYAT RAJ (SRI B. SATYANARAYANA):

a) Yes, Sir.
The Government are contemplating to regularize the services of temporary employees in Local Bodies as per the orders issued in G.O. Ms. No. 212, Fin (FW.PC.III) Dept., dated 22.04.1994 and G.O. (P) No. 112 (FW.PC.III) Dept., dated 23.07.1997, against the clear vacancies.
b) It is a continuous process. As and when proposals are received, the same are considered for regularization against clear vancancies with the concurrence of Finance Department, AP, Hyderabad.

(Interruption)

MR. CHAIRMAN: We go by certain norms. Please take your seat (addressing the Members of TDP). Narsi Reddy Garu, please do not disturb. We will discuss separately. The Minister is on his legs. Please take your seat.... First take your seat.

(Interruption continued from Members of TDP)

Narsi Reddy garu, please do not argue with me. Left and right is same for me.

శ్రీ వి. భూపాల్ రెడ్డిః- అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమిటంటే పంచాయతీరాజ్ శాఖలో టెంపరరీగా పని చేస్తున్న ఉద్యోగస్థులను పర్మినెంట్ చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా అన్న దానికి ఒక స్టేట్మెంట్ వచ్చింది. దీనిపైన మంత్రి గారు ఖాళీలు ఏర్పడినప్పుడు వారిని భర్తీ చేస్తామని చెబుతున్నారు. నేను టెంపరరీగా ఉన్న ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయమని కోరడం జరిగింది. దానికి సంబంధించి మంత్రిగారు జవాబు చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఇంకొక విషయమేమంటే పది మాసాల నుంచి జడ్.పి.టి.సిలకు, ఎం.పి.టి.సిలకు గౌరవ వేతనం రావడం లేదు. వారి గౌరవ వేతనం పెంచుతామని కూడా పది మాసాల క్రితం చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటి, ఎప్పటిలోగా వారికి గౌరవ వేతనం చెల్లిస్తారనేది చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణః- అధ్యక్షా, గౌరవ సభ్యులు పంచాయతీరాజ్ స్థానిక సంస్థలలో పని చేస్తున్న తాత్కాలిక సిబ్బంది రెగ్యులరైజేషన్ గురించి అడగడం జరిగింది. సుమారు 10,823 మంది తాత్కాలిక సిబ్బంది ఎలక్ట్రీషియన్లుగా, పారిశుధ్య సిబ్బంది, బిల్ కలెక్టర్లుగా పని చేస్తున్నారు. ఇదే ప్రశ్న మూడు రోజుల క్రింద హౌస్‌లో ప్రస్తావనకు వచ్చినప్పుడు దానికి సమాధానం కూడా చెప్పడం జరిగింది. మళ్లీ అదే ప్రశ్నను ఇక్కడ ఈ హౌస్‌లో గౌరవ సభ్యులు అడుగుతున్నారు. నేను దీనికి సంబంధించి చెప్పిన సమాధానమేమిటంటే, జి.ఓ. నం.112, 212 ప్రకారం ఎవరికైతే క్వాలిఫికేషన్లు ఉన్నాయో వారిని రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్న విషయాన్ని కూడా చెప్పాను. 24వ తేదీనాడు ముఖ్యమంత్రి గారి సమక్షంలో ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నాం. దానిలో కొన్ని నిర్ణయాలను తీసుకోవడం జరుగుతుందన్న విషయాన్ని కూడా గత సభలో చెప్పడం

జరిగింది. ఆ నేపథ్యంలో గత సభలో ఏదైతే విషయాన్ని తెలియపర్చామో అదే అంశం మీద ముఖ్యమంత్రి గారి సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొన్ని విధానపరమైన నిర్ణయాలను తీసుకోవలసి వచ్చింది.

రెగ్యులరైజేషన్ విషయంలో చట్టపరమైన ఇబ్బందులేమీ లేకుండా చూడాలి, న్యాయపరమైన ఇబ్బందులేమీ లేకుండా చూడాలి. అలాగే ఫైనాన్షియల్ క్రైసిస్‌ను కూడా చూసుకోవాలి. ఒకవేళ ఫైనాన్షియల్ క్రైసిస్ వచ్చినప్పటికి కూడా అది ప్రభుత్వం తాలూకు బడ్జెట్‌లో ఉన్నది కాబట్టి అందులో మార్పులు చేర్పులు చేసుకోవడానికి అవకాశాలుంటాయి. కాని న్యాయపరమైన ఇబ్బందులు వస్తే మాత్రం దానిని అధిగమించడమనేది లేకుండా ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఉన్నది కాబట్టి దీనిపైన కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి మరో రెండు, మూడు సమావేశాలను 'లా' డిపార్టుమెంటు అధికారులతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదే విధంగా మనకున్న రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం జి.ఏ.డి అధికారులతో చర్చించి దాని తర్వాత తిరిగి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. 10,823 మంది తాత్కాలిక సిబ్బందినందరినీ రెగ్యులరైజ్ చేయడం కాకుండా అందులో ఎవరికైతే క్వాలిఫికేషన్స్ ఉన్నాయో వారినందరినీ రెగ్యులరైజ్ చేస్తూ, ఎవరికైతే సరిపోయే క్వాలిఫికేషన్స్ లేవో వారికి తగినంత పారితోషికం ఇచ్చే ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దీనికి సంబంధించి త్వరలో తమరి ద్వారా సభ్యులకు కూడా తెలియజేయడం జరుగుతుంది.

ఉ. 11.10

మిస్టర్ ఛైర్మన్: నెక్స్ట్ క్వశ్చన్ చిగురుపాటి వరప్రసాద్ గారు,

శ్రీ అరికెల నర్సారెడ్డి (నిజామాబాద్): అధ్యక్షా, గౌరవ వేతనం గురించి అడుగుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు, నర్సారెడ్డి గారు గౌరవ వేతనం గురించి అడగడం జరిగింది. గౌరవ వేతనానికి సంబంధించి, గత ప్రభుత్వం ఎన్నికలకు ముందే ఒక విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. దానికి సంబంధించిన జి.వో.ను కూడా ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాలనంతరం, అర్హులైన సిబ్బందికి ఆ జి.వో. ప్రకారం నిధులను విడుదలచేసి, వారికి వేతనాలు అందించేఏర్పాట్లను ప్రభుత్వం చేస్తుంది.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: పది మాసాల నుంచి ఆ ఇష్యూ ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో వున్నది.

శ్రీ బి. సత్యనారాయణ: ఆల్‌రెడి, జి.వో. విడుదల చేశాం. ఆ జి.వో.లో ఏ తేది మెన్షన్ చేయబడిందో, ఆ తేదీ ప్రకారం సిబ్బందికి వేతనాలు అందజేయడం జరుగుతుంది.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అధ్యక్షా, మేము ముప్ఫై మందిమి లోకల్‌బాడీస్ నుంచి ఎన్నికైనాం. చాలా పెద్ద సమస్య మాకు వున్నది. దయచేసి లోకల్‌బాడీస్‌కు సంబంధించిన వాళ్లమైన మాకు, స్థానికసంస్థలకు సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు ఉపప్రశ్నలు అడగడానికి అవకాశం ఇవ్వవలసిందిగా నేను తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మాకు చాలా తీవ్రమైన సమస్యలున్నాయి. మీద్వారా మంత్రిగారిని నేను అడిగేదేమిటంటే, మా లోకల్‌బాడీస్ ఎమ్మెల్సీల నుంచి

మంత్రిగారు ఒక సమావేశాన్ని ఏర్పాటుచేస్తే, స్థానికసంస్థల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలు మరియు ప్రజాప్రతినిధుల యొక్క సమస్యలు చాలా వున్నాయి. ఆ సమస్యలను వారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని మేము భావిస్తున్నాం. ఆ సమావేశాన్ని ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం దృష్టిలో ఏమైనా వుందా? గౌరవ మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను.

మి స్టర్ ఛైర్మన్ : భానుప్రసాద్ రావు గారు ఒక సప్లిమెంటరీ అడుగుతున్నాడు, వారు సిగ్నెటరి.

శ్రీ టి. భానుప్రసాద్ రావు : అధ్యక్షా, స్థానికసంస్థల్లో పనిచేసే సఫాయిదారులకు మిగితా క్రింది స్థాయి ఉద్యోగులకు చాలా తక్కువగా అంటే రూ. 600/- ల నుంచి రూ. 1200/- లవరకు జీతాలు ఇస్తున్నారు. వారికి జీతం పెంచి, కనీసం వాళ్ల సర్వీస్ రెగ్యులరైజ్ చేసేంత వరకు వారికి సరిపడే వేతనాన్ని పెంచి అందజేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఇప్పటికే సమాధానాలు చెప్పడం జరిగింది. ప్రస్తుతం తాత్కాలిక ఉద్యోగస్థులకు ఇచ్చే వేతనం ఏదైతే వుందో, అది వారి కుటుంబపోషణకు సరిపడడం లేదు, దాన్ని పెంచవలసిన అవసరం ప్రభుత్వానికి వుందని గౌరవ సభ్యులు, భానుప్రసాద్‌రావు గారు అడిగారు. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో వుందనే విషయాన్ని ఇందాకటి నా సమాధానంలో మీద్వారా సభకు తెలియజేశాను. ఎవరైతే క్వాలిఫై అవుతారో వారిని రెగ్యులరైజ్ చేస్తాం. క్వాలిఫై కానటువంటి అన్‌క్వాలిఫైడ్ ఉద్యోగస్థులందరికి కూడా, వేతనాన్ని సవరించి, వారికి వచ్చే భృతిని కొంతమేరకు పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందనే విషయాన్ని కూడా మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు, రాజేంద్ర ప్రసాద్ గారు అడిగినట్టుగా ప్రభుత్వ పరిశీలనలో, సమావేశాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశం లేదు. ఇవాల్టి వరకు కూడా గౌరవ ఎమ్మెల్సీలతో సమావేశాన్ని ఏర్పాటుచేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. ఇప్పుడు గౌరవ సభ్యులు మీద్వారా వారి సమస్యలను ప్రభుత్వంతో చర్చించి, సమస్యలకు పరిష్కారం కావాలంటే, కోరితే మాత్రం సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుంది.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : మేము కోరుతున్నాం సార్,

శ్రీ గిడుగు రుద్రరాజు : మీరు కోరితే కాదు, మేము కోరాలి.

శ్రీ బి. సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు సమావేశాన్ని ఏర్పాటుచేయాలని కోరుతున్నారు, అడుగుతున్నారు కాబట్టి, తప్పకుండా ఈ సమావేశాలు అయిన తరువాత, ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, స్థానిక సంస్థలో వున్న సమస్యలన్నింటిని, గౌరవ సభ్యులు ఇచ్చేటటువంటి సూచనలను, సలహాలను ప్రభుత్వం పరిశీలించి, చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా వుందని మీద్వారా గౌరవ సభ్యులకు సభాముఖంగా తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు, సమావేశం మీ ఛాంబర్‌లో, సభ్యులు నా ఛాంబర్‌లో అంటారు. వరప్రసాద్ గారు, నెక్స్ట్ క్వశ్చన్ నెం . 157 (2694),

(సభ్యులు, శ్రీ బి.మోహన్‌రెడ్డి గారు అవకాశం ఇవ్వాలని మిస్టర్ ఛైర్మన్ గారిని కోరగా )

మిస్టర్ ఛైర్మన్ : లోకల్‌బాడీస్‌కు సంబంధించి మీదగ్గర మెటీరియల్ లేదు. మీదగ్గర అంతా టీచర్లకు సంబంధించిన మెటీరియల్ మాత్రమే వుంది.

(సభలో అధికారపార్టీ మరియు ప్రతిపక్షపార్టీ సభ్యులచే నవ్వులు ).

<u>చిన్న తరహా పరిశ్రమల మూలి వేత</u>

ప్రశ్న నెంబరు. 157 (2694)

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ (కృష్ణా, గుంటూరు), శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లి) :

గౌరవనీయులైన చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) అనేక చిన్న, మధ్యతరహా పరిశ్రమలను మూసివేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అట్టి మూసివేసిన పరిశ్రమలు జిల్లాల వారీగా ఎన్ని ఉన్నాయి;

ఇ) వాటిని పునరుద్ధరించడానికి ఏదైనా ప్రతిపాదన వుందా;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

చిన్న తరహా పరిశ్రమలు, చక్కెర, ఖాదీ గ్రామీణ పరిశ్రమలు, ముద్రణ, స్టేషనరీ శాఖ మంత్రి సమాధానం (శ్రీమతి డి.కె. అరుణ):

అ) అవునండి.

ఆ) 2001-02లో నిర్వహించిన 3వ అఖిల భారత జనాభా లెక్కల ప్రకారంగా 38582 యూనిట్లు మూసివేసినట్లుగా తెలియవచ్చింది. అందులో 14730 యూనిట్లు గ్రామీణ ప్రాంతంలోను, 23852 యూనిట్లు పట్టణ ప్రాంతంలోను వున్నాయి. మూసివేసిన యూనిట్లు జిల్లా వారీ వివరాలు సభా సమక్షంలో వుంచడమైంది.

మూసివేయడానికి ప్రధాన కారణాలు (1) మార్కెటింగ్ సమస్య, (2) ఆర్థిక సమస్య, (3) పోటీ ఎదుర్కొనలేకపోవడం.

4వ అఖిల భారత జనాభా లెక్కలను నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉత్తరువు చేసింది. అది పురోగతిలో వుంది.

ఇ మరియు ఈ) అవునండి. మనుగడ సాగించగల అవకాశమున్న సంస్థలకు, పునరావాసాన్ని వర్తింపచేసేందుకు, ప్రారంభ ఖాయిలాను నిరోధించేందుకుగాను ఖాయిలాపడిన సంస్థల పునరుద్ధరణ కోసం 2006, ఆంధ్ర ప్రదేశ్ చిన్న తరహా ఖాయిలాపడిన పరిశ్రమల పునరుద్ధరణ, పునరావాసం పథకం (ఎపిఎస్ఎస్ఐ ఆర్ఆర్ఎస్) అనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం సవరించిన ఒక క్రొత్త పథకాన్ని జారీ చేసింది.

ప్రాథమికంగా, మనుగడ సాగించగల అవకాశమున్నవిగా రాష్ట్ర స్థాయి పునరావాస కమిటీ భావించిన యూనిట్లపై ఈ పథకం దృష్టి సారిస్తుంది. ఎపిఎస్ఎస్ఐఆర్ఆర్ఎస్ ప్రకారం పునరుద్ధరణ ప్యాకేజిని ఈ యూనిట్లకు వర్తింపచేయడమయింది. వ్యాపార సంస్థలకు, 1985 ఖాయిలాపడిన పారిశ్రామిక కంపెనీల (ప్రతేక నిబంధనలు) చట్టం (ఎస్ఐసిఏ) క్రిందకు వచ్చే సంస్థలకు ఈ పథకం వర్తించదు.

**ప్రశ్న నెం. 2694 (ఆ) ఖండానికి సమాధానంగా సభా సమక్షంలో వుంచిన వివరణ**

**జిల్లాల వారీగా, ప్రదేశం వారీగా మూసివేసిన యూనిట్ల వివరాలు**

| వరుస సంఖ్య | జిల్లా పేరు | మూసివేసిన యూనిట్లు | | | మొత్తం శాతం |
|---|---|---|---|---|---|
| | | గ్రామీణ | పట్టణ | మొత్తం | |
| 1. | ఆదిలాబాదు | 182 | 324 | 506 | 1.31 |
| 2. | నిజామాబాదు | 474 | 479 | 953 | 2.47 |
| 3. | కరీంనగర్ | 340 | 243 | 583 | 1.56 |
| 4. | మెదక్ | 1028 | 370 | 1398 | 3.84 |
| 5. | హైదరాబాదు | 0 | 4460 | 4460 | 11.52 |
| 6. | రంగారెడ్డి | 536 | 4479 | 5015 | 12.98 |
| 7. | మహబూబ్‌నగర్ | 229 | 219 | 448 | 1.15 |
| 8. | నల్గొండ | 1643 | 807 | 2450 | 6.33 |
| 9. | వరంగల్ | 763 | 902 | 1665 | 4.30 |
| 10. | ఖమ్మం | 719 | 785 | 1504 | 3.89 |
| 11. | శ్రీకాకుళం | 825 | 535 | 1360 | 3.51 |
| 12. | విజయనగరం | 331 | 341 | 672 | 1.73 |
| 13. | విశాఖపట్టణం | 1034 | 1467 | 2501 | 6.45 |
| 14. | తూర్పుగోదావరి | 1204 | 1085 | 2289 | 5.95 |
| 15. | పశ్చిమగోదావరి | 1204 | 1085 | 2289 | 5.95 |
| 16. | కృష్ణా | 522 | 1350 | 1872 | 4.83 |
| 17. | గుంటూరు | 821 | 1201 | 2002 | 5.22 |
| 18. | ప్రకాశం | 634 | 467 | 1101 | 2.84 |
| 19. | నెల్లూరు | 806 | 935 | 1741 | 4.49 |
| 20. | కడప | 543 | 538 | 1081 | 2.80 |
| 21. | కర్నూలు | 349 | 849 | 1198 | 3.09 |
| 22. | అనంతపురం | 343 | 474 | 817 | 2.11 |
| 23. | చిత్తూరు | 431 | 499 | 930 | 2.41 |
| | మొత్తం | 14730 | 23852 | 38582 | 100.00 |

<u>ముగిసిన సంవత్సరానికి మూసివేసిన యూనిట్ల వివరాలు</u>

| సంవత్సరం | 1991 వరకు | 1992 | 1993 | 1994 | 1995 | 1996 |
|---|---|---|---|---|---|---|
| మూసివేసిన యూనిట్ల శాతం | 8.27 | 4.56 | 3.53 | 5.92 | 9.61 | 10.71 |

| సంవత్సరం | 1997 | 1998 | 1999 | 2000 | 2001 | నమోదు కాలేదు. |
|---|---|---|---|---|---|---|
| మూసివేసిన యూనిట్ల శాతం | 12.06 | 15.90 | 13.07 | 10.25 | 1.69 | 4.43 |

MR.CHAIRMAN: Varaprasad garu, what is your supplementary on closure of the Small Scale Industries?

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ : అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన ఈ నాలుగు ప్రశ్నలమీద సమాధానం చదివిన తరువాత ముఫై ఎనిమిది వేలకు పైగా యూనిట్లు మూతపడినట్టుగా గౌరవ మంత్రి గారు సమాధానం, వివరాలను జిల్లాల వారీగా ఇచ్చారు. నేను నాలుగు ఉప ప్రశ్నలు వేశాను. ఈ విషయం కూడా చాలా ముఖ్యమని నేను భావించి మీద్వారా నాలుగు విషయాల్లో సప్లిమెంటరీ ద్వారా ప్రభుత్వాన్ని క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను.

మొట్టమొదటిదేమిటంటే, ఈ మూతపడిన, ఖాయిలాపడిన పరిశ్రమల పునరుద్ధరణ కొరకు ప్రభుత్వం ఒక చట్టం చేసింది. చట్టం చేయడం వల్ల, అలాంటి పునరావాసం కోసం, పునరుద్ధరణ కోసం చేసిన కృషి వల్ల ఎన్ని ఇండస్ట్రీస్ తిరిగి మళ్లీ తెరిచారు, ప్రారంభించారు, ఎంత మంది ఎంప్లాయిస్‌కు తిరిగి వారికి పునరావాసం కల్పించారో ప్రభుత్వం తరుపున గౌరవ మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా మీద్వారా అడుగుతున్నాను.

మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, మన రాష్ట్రంలో చిన్న,చిన్న ఇండస్ట్రీస్‌ను ప్రారంభించేవాళ్లు, మధ్యతరహా ఇండస్ట్రీస్‌ను ప్రారంభించేవాళ్లు ఎక్కువ మంది ఔత్సాహిక, యువకుల్లో గానీ, టెక్నికల్ పర్సన్స్‌లోగానీ, ఇంజనీర్స్‌లో గానీ, ఈ దేశంలో ప్రత్యేకించి మన రాష్ట్రంలో స్వతహాగా ఏదైనా మంచి ఇండస్ట్రీనిగానీ, లేదా ఏదైనా ఒక ఆర్గనైజేషన్‌ను గానీ ప్రారంభించుకోవాలనేటటువంటి ఒక ఉత్సాహంతో ముందుకు వస్తారు. అలా ముందుకు వచ్చేవాళ్లకు, గత పది, పదహేను సంవత్సరాల నుంచి ఏ ప్రభుత్వమైనాసరే ఎక్కువ సపోర్ట్ ఇవ్వలేకపోయింది. ఇది నేనంటున్నది కాదు, బయట పబ్లిక్‌లో వినిపిస్తున్నటువంటి మాట. అందువల్ల, మన రాష్ట్రంలో చదువుకున్న ఎక్కువ మంది యువకులు ఆ రకమైన ఇంట్రెస్ట్ చూపడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : సప్లిమెంటరీ అడగండి.

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ : అధ్యక్షా, సప్లిమెంటరీనే అడుగుతున్నాను. ముఖ్యమైన విషయం కాబట్టి విశదంగా చెబుతున్నాను. ముఫై ఎనిమిది వేల యూనిట్లు మూతపడినాయి. ఎన్ని లక్షల మందికి ఉద్యోగాలు పోయినాయి దాన్ని బట్టి అర్థం చేసుకొండి. ఇది ఒకరోజులో చేసే ప్రక్రియ కాదు. ఇది కంటిన్యూయస్‌గా ఎన్నో

విషయాలను సమన్వయం చేసుకుంటూ చేయాల్సింది కాబట్టి అందుకు సంబంధించి నాలుగు క్లారిఫికేషన్స్‌ను నేను మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మొదటిది ఏమిటంటే, ఈ ఖాయిలా పడిన, మూతపడిన పరిశ్రమలను పునరావాసం, పునరుద్దరణ చేయడమేగాకుండా, పరిశ్రమల స్థాపనకు పర్మిషన్ ఇచ్చినప్పటినుండి, పరిశ్రమలు కంటిన్యూయస్‌గా నడుస్తున్నప్పుడు, ప్రభుత్వం నుంచి సపోర్ట్ టెక్నికల్‌గా గానీ, ఫైనాన్షియల్‌గా గానీ, మార్కెటింగ్‌లో గానీ సపోర్ట్ ఇచ్చేందు కోసం ఏదైనా ఒక పథకాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందా? తెలియజేయాల్సిందిగా నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

రెండవది, ఈమధ్య కాలంలో చూస్తున్నాం. సింగల్ విండో సిస్టమని, వన్ డోర్ అని, వన్ స్టాప్ సిస్టమని ఇలాంటివి వస్తున్నాయి. ఇలాంటి ఇండస్ట్రీస్‌కు ఒకేచోట సమన్వయం చేస్తూ,ఈ సర్వీసెస్ అన్నింటిని ఇవ్వడానికి ఒక సిస్టాన్ని ఏమైనా డెవెలప్ చేస్తున్నారా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మూడవది అధ్యక్షా, మైన్‌గా ఇందులో వ్రాసింది, పోటీని తట్టుకోలేక మూతపడుతున్నాయని చెప్పారు. ఆ విషయంలో, ఆ పోటీని తట్టుకోవడం కోసం, వున్న ఇండస్ట్రీస్‌ను మళ్లీ మూతపడకుండా, ప్రభుత్వం ప్రత్యేకించి ఒక ఛానల్‌ను ఓపెన్ చేసి, మీడియా ద్వారా గానీ, అలాంటి ఇన్‌ఫర్మేషన్ ఏమైనా ప్రభుత్వం ఇవ్వదలచుకుందా? సర్వీస్ మీద, పరిస్థితులు మారుతున్నాయి కాబట్టి. పాజిటివ్, నెగెటివ్ యాస్‌ఫెక్ట్స్ ఏమిటి? ఏ, ఏ రంగాలకు అవకాశాలుండబోతున్నాయి? ప్రస్తుతం పరిశ్రమలు మూతపడకుండా ఏమిచేయాలనేటటువంటి యాస్‌ఫెక్ట్స్ మీద కూడా ఏమైనా ప్రభుత్వం సర్వీసెస్ ఇవ్వబోతుందా అనేది గౌరవ మంత్రి గారిని తెలియజేయవలసిందిగా మీద్వారా నేను కోరుతున్నాను.

నాలుగవది, అకాడమిక్ ఇన్స్‌టిట్యూషన్స్‌గానీ, బిగ్ ఇండస్ట్రీస్‌నుగానీ, అనుసంధానం చేసినప్పుడు మాత్రమే, వాటితో లింక్ చేసినప్పుడు మాత్రమే ప్రస్తుతం మూతపడకుండా వున్నవైనా మూతపడకుండా వుండడానికి అవకాశాలున్నాయి కాబట్టి, వాటికోసం ఏవైనా ప్రభుత్వం వద్ద లింక్ వుందా అని చెప్పి మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. మరికొన్ని వివరాలను తరువాత అడుగుతాను. కేవలం ఐదు క్లారిఫికేషన్స్ మాత్రమే అడిగాను.

మిస్టర్ ఛైర్మన్ : ఐదు నిమిషాలు స్పీచ్ ఇచ్చారు. You don't want reply from the Minister?... Please take your seat. ఎంత స్పెసిఫిక్‌గా మీరు వుండాలంటే, You have been elected from the Graduate Constituency. ప్రశ్న ఎంత స్పెసిఫిక్‌గా వుండాలంటే, "కట్టె, కొట్టె, తెచ్చె " అన్నట్టుగా వుండాలి. మినిస్టర్ గారు సమాధానం చెప్పండి.

శ్రీమతి డి.కె.అరుణ: అధ్యక్షా, మొట్టమొదటగా, ఈ చట్టం ద్వారా ఎంత మంది ఉపయోగపడ్డారు, ఎన్నింటిని రివైవ్ చేసారని అడిగారు. జి.వో. ఎం.ఎస్. నెంబర్. 203 ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి మార్గదర్శకాల ప్రకారం ఖాయిలాపడిన చిన్న తరహా పరిశ్రమల విషయంలో మాత్రమే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పరిశ్రమల పునరుద్ధరణ కోసం ప్రయత్నిస్తున్నది. ఈ జి.వో. ప్రకారం ప్రతి పారిశ్రామికవేత్త తమ పరిశ్రమల స్థాపనకోసం వున్న ప్రపోజల్స్‌ను బ్యాంక్ ద్వారా మాత్రమే సమర్పించవలసి వుంటుంది. సో, ఇప్పటి వరకు ఈ

యొక్క జి.వో.ను అన్ని జిల్లాల్లో వున్నటువంటి " డిస్ట్రిక్ట్ కన్సల్‌టెంట్ కమిటి " లు సమావేశమై చర్చించడం జరుగుతుంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా, జి.వో.లోని మార్గదర్శకాలను గురించి పారిశ్రామికవేత్తలకు ఆ సదస్సులో కమిటీ ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

ఉ. 11.20

ఇప్పటివరకు 11 యూనిట్స్ ఎస్ఎల్‌పిఈ లద్వారా వచ్చాయి. డైరెక్ట్‌గా 8 ప్రపోజల్స్ వచ్చాయి. జీవోఎంఎస్ నెం.203 ప్రకారం వారికి బ్యాంకులను సంప్రదించవలసిందిగా తెలియచేయడమైనది. సభ్యులడిగిన ప్రశ్నకు సమాధానంగా 2004-09లో ఇండస్ట్రీ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ పాలసీని ప్రభుత్వం అనౌన్స్ చేసింది. దాని ద్వారా 5 సంవత్సరాలలో 14,928యూనిట్లు ఏర్పాటు చేయడమైనది. దీంట్లో సుమారు రూ.6,828 కోట్లు ఇన్వెస్ట్‌మెంట్ చేయడం జరిగింది. ఇందులో 2,58,936 మందికి ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వడమైనది. 2009లో సింగిల్ విండో సిస్టమ్,కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ క్రింద 36,976 యూనిట్లకి గాను రూ.2,06,135కోట్లను ఇన్వెస్ట్ చేయడమైనది. ఇంతవరకు 8,75,546 మందికి ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వడమైనది. బ్యారకర్స్ ప్రపోజల్స్ పంపిస్తే మనం వాటిని పరిశీలించి వాటిపై రియాక్ట్ అవ్వాల్సిన అవసరముంది. ఇందుకు రిజర్వ్‌బ్యాంక్ కొన్ని మార్గదర్శకాలను ఇవ్వడం జరిగింది. అయితే, వాటివల్ల కొన్ని ఇబ్బందులున్నాయి. రెండేళ్లు మూతపడిన ఫ్యాక్టరీలు ఖాయిలాపడిన ఫ్యాక్టరీలుగా గుర్తించబడతాయి. మూతపడిన వాటిని రివైవ్ చెయ్యాలంటే కొంత ఇబ్బందిగాఉంది. కాబట్టి మూతపడకముందే వాటిని ఏవిధంగా ప్రోత్సహించాలనే విషయాలను గుర్తించి, వాటిని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఆలోచనలు జరుగుతున్నాయి. జీవో 203ని సవరించే ఆలోచన ఉన్నది. సిక్ ఇండస్ట్రీలను పునరుద్ధరించాలనే ఆలోచన మరియు చిన్న పరిశ్రమలు ప్రోత్సహించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి బలంగా ఉన్నది. చిన్న పరిశ్రమల ద్వారానే మనం పెద్ద ఎత్తున ఎంప్లాయిమెంట్ ఇచ్చే అవకాశమున్నది. కాబట్టి చిన్న పరిశ్రమల ప్రోత్సాహానికి, వాటిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ : సార్, మంత్రిగారు వివరణ ఇచ్చినదానిపై ఈ విషయంలో నేను మరికొంత క్లారిటీ కావాలని అడుగుతున్నాను. రిజర్వ్‌బ్యాంక్ గురించి, మార్కెటింగ్ విభాగం గురించి చెప్పారు ఇవన్నీ సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండవు, కాబట్టి వీటన్నింటినీ ఒకచోట ప్రభుత్వం ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఈ రాష్ట్రంలో నూటికి నూరు మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు దాదాపు 5 లక్షలమంది ఉన్నారు. కానీ ఒక ఇండస్ట్రీ పెట్టడానికి సాహసించేవారు మాత్రం ఒక్కళ్లు కూడా లేరు. పరిస్థితి అర్థం చేసుకోమని కోరుతున్నాను. ఒక ఇండస్ట్రీ పెట్టాలంటే పొలిటికల్ పుష్ లేకపోతే పెట్టలేము, డబ్బు లేకపోతే పెట్టలేమనే నిరుత్సాహంతో యువత దేశం వదిలి బయటకు వెళ్లిపోతున్నారు. 640 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. వాటిల్లో చదువుకున్నవారు సంవత్సరానికి 6 ఇండస్ట్రీలను కూడా పెట్టలేకపోతున్నారంటే దాన్ని బట్టి మీరర్థం చేసుకోవచ్చు. రిజర్వ్‌బ్యాంకు పర్మిషన్స్, మార్కెటింగ్ వంటి సౌకర్యాలను ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ వద్దకు వెళ్లి జిల్లాలవారీగా ఒక నెట్‌వర్క్ ఏర్పాటు చేసి కొత్తవాళ్లను ప్రోత్సహించే పథకాన్ని ఇన్నోవేటివ్‌గా తయారు చేయమని కోరుతున్నాను. మూత పడిన వాటిని ఎన్ని పరిశ్రమలను రివైవ్ చేశారో, ఎంతమందికి ఎంప్లాయ్‌మెంట్ ఇచ్చారో క్లియర్‌గా చెప్పవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : మూసివేసిన సంస్థలకు సంబంధించి చాలామంది బకాయిపడి ఉన్నారు. కుదువ పెట్టబడి ఉన్నటువంటి వారి ఆస్థులు పోయేటట్లు ఉన్నాయి, వారు ఏమీ చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారు. మూసేసే

స్థాయిలో ఉన్న వాటికి కూడా వడ్డీ రాయితీ ఇస్తూ ప్రభుత్వ మేదైనా చర్యలు తీసుకొని వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నదా అనే విషయం తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ : ఖాయిలా పడిన సంస్థలకు సేవలందించడానికి బ్యాంకులు, ఆర్థిక సంస్థలను ప్రోత్సహించడం, ఉత్పత్తిని ప్రారంభించడం కోసం, ఆ యూనిట్ల సత్వర పునరుద్ధరణ కోసం పునరావాస ప్యాకేజీని అందించడమే సవరించిన విధానం యొక్క ముఖ్య ఉద్దేశం. ఖాయిలాపడి గుర్తించబడి, అర్హతగల అన్ని యూనిట్లకు ఆరు శాతం వడ్డీ సబ్సిడీని ఏడాదికి రెండు లక్షలకు మించకుండా మూడు సంవత్సరాల పాటు అందించడం జరుగుతున్నది. అయినప్పటికీ, పునరుద్ధరణ ప్యాకేజీ కింద మూడు సంవత్సరాలపాటు కొనుగోలుపన్ను, అమ్మకం పన్ను, వడ్డీ బకాయిలు నిలిపివేయడం జరుగుతున్నది. మూడేళ్ల పాటు టాక్స్ హాలిడే ఇవ్వడమైనది. ఇచ్చినటువంటి టాక్స్ హాలిడేని మూడు సంవత్సరముల తరువాత ఆరు సమాన ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఆరునెలలకు ఒకసారి పేమెంట్ చేసే విధంగా అవకాశమివ్వడం జరిగింది. ఎలక్ట్రిసిటీ పరంగా కూడా వారికి సహకారం అందించడం జరుగుతున్నది. పూర్తి సహకారం అందించినప్పటికీ ముఖ్య సమస్య ఎక్కడ వస్తోందంటే రెండు సంవత్సరాలు మూత పడిన వాటినే ఖాయిలా పడిన పరిశ్రమలుగా గుర్తించడం జరుగుతున్నది. ఏవిధంగా చర్యలు తీసుకుంటే వీటికి ఉపయోగపడుతుందని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. పిఎమ్ఇజిపి పథకం కింద ఈ సంవత్సరం 2009-10లో రూ.23కోట్ల రూపాయలు ముప్ఫైశాతం మార్జిన్ మనీగా 70శాతం బ్యాంకు లోన్‌గా ఈ మధ్యనే పేపర్లో నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది.

ఉ. 11.30

దీనివలన ఎడ్యుకేటెడ్ యూత్‌కి ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది. గౌరవ సభ్యులు శ్రీ చిగురుపాటి వరప్రసాద్ మాట్లాడుతూ, సంవత్సరానికి 5,6 పరిశ్రమలు కూడా రావడం లేదని చెప్పారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో 2004-09లో 14,928 యూనిట్లు వచ్చాయి. అందులో 2,58,936 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. 1999-2004వరకు సుమారు 11,045 యూనిట్లు వస్తే, సుమారు 1,30,000 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకూ ఈ సంవత్సరం మే వరకు 665 యూనిట్లు రిజిస్టర్ చేసుకున్నారు. చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. చిన్న పరిశ్రమల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు ఉన్న సందర్భంలో, ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయంలో చాలా శ్రద్ధతో పనిచేస్తున్నాము. చిన్న పరిశ్రమల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలివ్వడం, ఖాయిలా పడిన పరిశ్రమలను పెంపొందించడానికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలియజేస్తున్నాను.

## ప్రధానమంత్రి సడక్ యోజన క్రింద రోడ్ల అభివృద్ధి

ప్రశ్న నెం. 158 (2605)

సర్వశ్రీ గిడుగు రుద్రరాజు, జి. తిప్పేస్వామి (అసెంబ్లి), యలమంచిలి వెంకటబాబు రాజేంద్రప్రసాద్;

గౌరవనీయులైన పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) పంచాయితీరాజ్ రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రధానమంత్రి సడక్ యోజన క్రింద కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, సదరు పథకం క్రింద పనులను చేపట్టడానికి నియమ, నిబంధనలేమిటి ;

ఇ) పనులను నిర్వహించడం కోసం కొత్త సబ్-డివిజన్లకు నిధులను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా ;

ఈ)అయితే, సాధారణంగా రాష్ట్రంలో, ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలో మంజూరయిన సబ్-డివిజన్ల సంఖ్య ఎంత?

పంచాయితీరాజ్, శాఖ మంత్రి (శ్రీ బి. సత్యనారాయణ)

అ) అవునండీ.

ఆ) కోర్ నెట్‌వర్క్‌గా వర్గీకరించినట్టి రోడ్లు పిఎంజిఎస్‌వై క్రింద అర్హత కలిగివున్నాయి. అర్హతగల జనావాసాలన్నింటిని సుమారుగా 8-10 సంవత్సరాలలో ఈ కార్యక్రమం క్రింద వర్తింపుచేయడమవుతుందని ఆశించడమయింది. మైదాన ప్రాంతాలలో 500 మందికి పైగా జనాభా కలిగిన, అనుసూచిత ప్రాంతంలో 250 మందికి పైగా జనాభా కలిగిన జనావాసాలు మాత్రమే ఈ కార్యక్రమం క్రింద మంజూరుకోసం అర్హత కలిగి వుంటాయి. ఉన్న జనాభా, రోడ్ల పరిస్థితులపై ఆధారపడి ప్రతి రెండు సంవత్సరాలకు రోడ్డు పనులకు ప్రాధాన్యత యివ్వడమవుతుంది. ప్రతీ జిల్లాలోని ప్రాధాన్యతా రోడ్ల జాబితాను నిధుల లభ్యత మేరకు దశలవారీగా మంజూరు చేయడానికి పరిశీలించడమవుతుంది.

ఇ) లేదండీ.

ఈ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గిడుగు రుద్రరాజు :- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నుంచి పిఎంజిఎస్‌వై పథకం క్రింద రాష్ట్రానికి నిధులు వస్తున్న మాట వాస్తవమేనా? రోడ్ల యొక్క నాణ్యత ఇంప్రూవ్ చేయడంలో కానీ, క్వాలిటీని మెయిన్‌టైన్ చేయడంలో కానీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగాన్ని మరింత పటిష్టం చేయడం కోసం కొన్ని సబ్ డివిజన్లను ఏర్పాటు చేశారా అని మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను. ప్రస్తుతం రెండేసి డివిజన్లకు ఒక ఎస్ఇ చొప్పున ఉన్నారు. అలా కాకుండా ప్రతి జిల్లాకు ఒక ఎస్ఇని ఏర్పాటు చేసి, కొన్ని సబ్ డివిజన్లు ఏర్పాటు చేసి, క్లోజ్ మానిటరింగ్ చేసే అవకాశం ఏమైనా ఉందా? అదేవిధంగా సెలెక్షన్ ప్రాసెస్‌లో ఏవిధంగా ఎంపికచేసిన రోడ్లకు వందల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తోంది? ఈ రాష్ట్రంలో ఇప్పటివరకూ ఎన్ని లక్షల కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాన్ని ఈ పథకం క్రింద చేపట్టడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ భూముల దగ్గరనుంచి మెయిన్ రోడ్ల వరకు గుంత రోడ్లు ఉంటాయి. డొంక రోడ్లను గానీ, గుంత రోడ్లను గానీ వేయడం కోసం ఈ పథకం యొక్క నిధులను వాడుకోవచ్చా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ :- అధ్యక్షా, సడక్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి గత 5 సంవత్సరాలుగా ఇప్పటివరకూ ఏ మేరకు నిధులు విడుదలయినాయి, విడుదలయిన నిధులలో ఎంతవరకు ఖర్చుపెట్టారో దయచేసి చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణ :– అధ్యక్షా, ప్రధానమంత్రి సడక్ యోజన రోడ్ల విషయానికి సంబంధించి ఈ రాష్ట్రంలో ఈ పథకం ఎప్పటి నుంచి ప్రారంభమయ్యింది, దీనికి వచ్చిన నిధులు ఎంత పరిపాలనా సౌలభ్యం కోసం ఈ పథకం క్రింద ప్రత్యేక కార్యక్రమాలు ఏమైనా ఏర్పాటు చేస్తున్నారా, చేస్తే తూర్పుగోదావరి జిల్లాలో ఎన్ని డివిజన్లు ఏర్పాటు చేశారు అన్న అంశంమీద గౌరవ సభ్యులు ప్రశ్నలు వేయడం జరిగింది. ప్రధానమంత్రి సడక్ యోజన కార్యక్రమాన్ని 2004 సంవత్సరంలో భారత నిర్మాణ కార్యక్రమం క్రింద కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్న విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఇందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. 500 జనాభా గల గ్రామాలకు, 250 జనాభా ఉన్న కొండ ప్రాంతాలకు, గిరిజన ప్రాంతాలకు ఈ పథకం నిర్దేశించబడింది. ఈ గ్రామాల నుంచి మండల హెడ్ క్వార్టర్స్‌కి 3,4 రహదారులు ఉన్నప్పటికీ కూడా ఒక రహదారిని ఎంపిక చేసి పిఎంజిఎస్‌వై పథకం ద్వారా రూపొందించడం జరుగుతున్నది. రహదారులు ఉంటేనే ఏ గ్రామమైనా అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలో మొత్తం 1,27,141 కి.మీ. రహదారులున్నాయి. ఇందులో 72,000 కి.మీ. మట్టి రోడ్లు, 26,866కి.మీ. మెటల్ రోడ్లు, 27,698 బిటి రోడ్లు ఉన్నాయి. 2000 సంవత్సరంలో పిఎంజిఎస్‌వై కార్యక్రమం వచ్చినతరువాత మొదటి రెండు సంవత్సరాలలోనూ కోర్ నెట్ వర్క్ నిబంధనలతో కాకుండా మామూలుగా ఇవ్వడం జరిగింది. తరువాత రెండు సంవత్సరాల నుంచి పైన వివరించిన నిబంధనల ఆధారంగా కోర్ నెట్‌వర్క్ తయారుచేయడం జరిగింది. దీని ప్రకారం ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 68,444 కి.మీ. రహదారులను కోర్‌నెట్‌వర్క్‌లోకి తీసుకురావడం జరిగింది. సుమారు 20,436 కి.మీ. బిటి రోడ్లను కోర్‌నెట్‌వర్క్‌లోకి తీసుకురావడం జరిగింది. 12,664 గ్రామాలను కనెక్టివిటీ రహదారులుగా రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాలలోని రహదారుల కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.3,903 కోట్లు విడుదల చేసింది. బిటి రోడ్లకు సంబంధించి 20,436 కి.మీ. రోడ్లకు గానూ ఇప్పటివరకూ 14,725 రహదారులను నిర్మించడం జరిగింది. మిగిలిన రోడ్లకు సంబంధించిన పనులు చురుకుగా సాగుతున్నాయి. గౌరవ సభ్యులు తమతమ డివిజన్లకు సంబంధించి క్రొత్తవాటిని ఏర్పాటు చేశారా అని అడిగారు, ఇప్పటివరకూ పీఆర్ డివిజన్ ఒక్కటే ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులుగానీ, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు గానీ, నాబార్డు, పిఎంజిఎస్‌వై మొదలైన వాటిద్వారా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం రహదారులకు సంబంధించిన పనులను చేపట్టడం జరుగుతోంది. గ్రామాలలో రోడ్ల విస్తరణ పనులను పంచాయతీ రాజ్ వ్యవస్థలో – పిఆర్ఐ డివిజన్‌ని; నాబార్డు – పిఎంజిఎస్‌కి వేరే డివిజన్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. పనులు ఎక్కువగా పెరుగుతున్నందున కేంద్ర ప్రభుత్వం నుండి ఎక్కువ మొత్తంలో నిధులను రాబట్టుకుని, రాష్ట్రంలో ఉన్న మిగతా రహదారులన్నింటిని అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమాలనన్నింటిని రూపొందించడం జరుగుతోంది. ఇందుకోసం ప్రత్యేకమైన డివిజన్‌ని ఏర్పాటు చేసి, క్వాలిటీ కంట్రోల్ క్రింద ఒక కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. తదనుగుణంగా రాష్ట్రప్రభుత్వంలో ఈ కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఇందుకు సంబంధించి 294 నియోజక వర్గాలున్నాయి. ఈ 294 నియోజక వర్గాలలో ఒక్కొక్క దానికి ఒక్కొక్క సబ్ డివిజన్‌ని ఏర్పాటు చెయ్యాలని, రెండు సబ్ డివిజన్లను కలిపి ఒక ప్రాజెక్ట్ డివిజన్ ఏర్పాటు చెయ్యాలనేది ప్రభుత్వ ఆలోచన. ఇందుకు సంబంధించి ప్రక్రియలు జరుగుతున్నాయి, డివిజన్లకు సంబంధించిన సిబ్బంది నియామకాలను త్వరలోనే పూర్తి చేస్తాము. రాష్ట్రంలో పంచాయతీ రాజ్‌కు సంబంధించి 190 డివిజన్లు, ప్రాజెక్టులకు సంబంధించి 133 డివిజన్లు, తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి 21 డివిజన్లను ఏర్పాటు చేయడం జరిగింది.

ఉ. 11.40

అందులో రెగ్యులర్ వర్క్స్ చేయడానికి 9 మంది, ప్రాజక్టు వర్క్స్ చేయడానికి 9 మంది, క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి ఇద్దరు ఉన్నారు. ప్రతి జిల్లాలో ఒక ఎస్.ఇ. ఉంటారు. అంతేకాకుండా, పి.ఏ. టు ఎస్.ఇ. గా ఒక డిఇఇ ని ఏర్పాటు చేశాము. మొత్తం 21 మంది అక్కడ ఉన్నారనే విషయాన్ని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ : వచ్చిన రూ. 3900 కోట్లలో ఎంత ఖర్చు అయింది చెప్పలేదు.

శ్రీ బి. సత్యనారాయణ : చెప్పాను.

## ఏజన్సీ ప్రాంతాలలో ఉపాధ్యాయుల బదిలీ

ప్ర. సం 159 (2955)

శ్రీ కచ్చా జార్జి విక్టర్ (తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి), శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు:

గౌ.సెకండరీ విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) ఏజెన్సీ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను 2005 సంవత్సరంలో మైదాన ప్రాంతాలకు బదిలీ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;
(ఆ) ప్రస్తుతం ఉపాధ్యాయ బదిలీలతోపాటు ఆ ఉత్తర్వులను అమలు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా;
(ఇ) ఏజెన్సీ ప్రాంతాల కోసం డిఎస్‌సి ప్రకటించడానికి ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

సెకండరీ విద్యాశాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు):

(అ) 2008 డిఎస్‌సి అభ్యర్థులను నియమిస్తున్నప్పుడు చర్య తీసుకోవడం జరుగుతుంది.
(ఆ) అవునండీ
(ఇ) లేదండీ.

శ్రీ కచ్చా జార్జి విక్టర్ : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 2008 డిఎస్సీ అభ్యర్థులను నియమిస్తున్నప్పుడు చర్య తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మంత్రిగారిని నేను సూటిగా అడుగుతున్నాను. ఇక్కడ రెండు ఆప్షన్స్ ఉన్నాయి. ఒకటి, వాళ్ల వేకన్సీలను రాబోయే డిఎస్సీలో నోటిఫై చేయాలి. లేకపోతే వారి ఆర్డర్‌లో సబ్‌స్టిట్యూట్ అనే పదాన్ని అయినా తీసివేయాలి. ఈ రెండింటిలో దేన్ని చేయదలచుకున్నారు? తర్వాత, మేము అడిగింది ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక ఖాళీలున్నాయి. కాబట్టి వారి కోసం ప్రత్యేకంగా ఒక డిఎస్సీ నోటిఫై చేస్తారా అని అడిగాము. మొన్న జరిగిన బదిలీల్లో కూడా అంతా అయోమయ పరిస్థితులు ఏర్పడ్డాయి. తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి ఏమన్నారంటే, 24వ తారీఖున రిలీవ్ కావాలన్నారు, 25వ తేదీన కొత్త ప్లేస్‌లో జాయిన్ కావాలన్నారు, తిరిగి 26న మరల పాత ప్లేస్‌లోనే వర్క్ చేయాలని ఉత్తర్వులిచ్చారు. ఆ ఉత్తర్వులు పై నుండి కిందకు వెళ్లాయా? లేకపోతే, డిఇఓలే స్వయంగా ఉత్తర్వులు జారీ చేశారా? దాన్ని ఏమైనా సరిదిద్దే అవకాశం ఉందా?

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, జి.ఓ.నం.3 ప్రకారం ట్రైబల్ ఏరియాల్లో నాన్ ట్రైబల్స్ పనిచేయకూడదు. కాని ఇప్పటికే దాదాపు 200, 300 మంది టీచర్లు ఆ విధంగా పనిచేస్తున్నారు. కాబట్టి ట్రైబల్ ఏరియాల్లో పనిచేసే వారి కోసం ప్రత్యేకంగా ఒక డిఎస్‌సి నిర్వహించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు : అధ్యక్షా, గౌ.సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా నేను ఇంతకు ముందే చెప్పడం జరిగింది. 2008 డిఎస్సీ లో ట్రైబల్ ఏరియాల్లో సంబంధిత పోస్టుల్లో ట్రైబల్ అభ్యర్థుల్ని రిక్రూట్ చేసి, అక్కడ పని చేస్తున్న వారిని వేరే ప్రాంతాల్లో నియమించడం జరుగుతుందని తెలియచేశాను. వారు ఇంకా అనుబంధ ప్రశ్నలు వేస్తూ, జి.ఓ. నంబరు 3 మాకు సమస్యగా ఉంది, తూర్పు, పశ్చిమ గోదావరి ఖమ్మం, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాలను ట్రైబల్ ఏరియాలుగా డిక్లేర్ అయ్యాయి, కాని అక్కడ నాన్ ట్రైబల్స్ ఉద్యోగాలు చేస్తున్నారు, రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ట్రైబల్స్‌ను మాత్రమే పోస్టు చేయవలసిన అవసరం ఉందని చెప్పారు. సార్, 2008 డిఎస్సీ ద్వారా ఆ సమస్యను అధిగమిస్తామనే ధైర్యం మాకు ఉంది. తప్పకుండా దానికి సంబంధించి ఏదైనా సమస్య ఉంటే, గౌ.సభ్యులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించడానికి డిపార్టుమెంటు సిద్ధంగా ఉంది. లక్ష్మణరావుగారు మాట్లాడుతూ, ట్రైబల్స్‌కు సంబంధించి ప్రత్యేక డిఎస్సీ నియమిస్తారా అని అడిగారు. అటువంటి ఆలోచన ప్రస్తుతం ప్రభుత్వం వద్ద లేదు. ఈ 2008 డిఎస్సీలో ట్రైబల్స్‌ను రిక్రూట్ చేసుకుని, ఆ సమస్యను అధిగమిస్తామనే ధైర్యం ప్రభుత్వానికి ఉంది. తప్పకుండా ట్రైబల్ క్యాండిడేట్స్ దొరుకుతారు. వారిని రిక్రూట్ చేస్తాము. వారికి ప్లేస్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది. ఇక భవిష్యత్తులో ఇటువంటి సమస్య ఉత్పన్నం కాకుండా ప్రయత్నం చేస్తాము.

శ్రీ కచ్చా జార్జ్ విక్టర్ : సార్, ఏజెన్సీ ఏరియాల్లో క్వాలిఫైడ్ టీచర్లు లేరు. అటువంటి సందర్భంలో డిఎస్సీలో ట్రైబల్ అభ్యర్థులు వస్తారని ప్రభుత్వం ఆశాభావంతో ఉండటం సరైంది కాదు. తూర్పు గోదావరి జిల్లాలోని ఏజెన్సీ ఏరియాలో దాదాపు 200 ఖాళీలున్నాయి. అటువంటప్పుడు 2008 డిఎస్సీ ద్వారా ఎట్లా వాటిని ఫిలప్ చేస్తారు ట్రైబల్స్‌కు ప్రత్యేక డిఎస్సీ నిర్వహించకుండా?

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, 2008 డిఎస్సీ ప్రాసెస్ జరుగుతోంది. గౌ.సభ్యులు చెప్పిన సమస్యలకు ఆ రిక్రూట్‌మెంట్ ద్వారా పరిష్కారం దొరకుతుంది. తప్పకుండా ట్రైబల్ అభ్యర్థులు రిక్రూట్ అవుతారనే నమ్మకం ఉంది. రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ అయిన తర్వాత ఏదైనా సమస్య ఉత్పన్నం అయితే, అప్పుడు దాని గురించి ఏమి చేయాలనే విషయాన్ని ఆలోచించడం జరుగుతుంది. అయితే ట్రైబల్ అభ్యర్థులు లభిస్తారనే నమ్మకం ప్రభుత్వానికి ఉంది.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : సార్, 2005 సంవత్సరంలో బదిలీ అయి కూడా రిలీవర్లు లేరనే కారణంతో ఇప్పటి వరకు బదిలీ చేయలేదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, గిరిజన కొండ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్ అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. కాబట్టి, డిఎస్సీసి 2008 ద్వారా దాదాపు 52 వేల మంది కొత్త టీచర్లు నియమింపబడిన తర్వాత, కొండ పైన ఉన్న వారిని కిందకు దించుతారా?

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : ట్రైబల్ ఏరియాల్లో ఉన్న వారిని తప్పకుండా మైదాన ప్రాంతాలకు బదిలీ చేయడం జరుగుతుంది.

అదే విధంగా శ్రీనివాసులు నాయుడుగారు మాట్లాడుతూ, రిలీవర్లు లేని కారణంగా కొంత మంది బదిలీ కాలేదని చెప్పారు. 2008 డిఎస్సీసి రిక్రూట్‌మెంట్ అయ్యాక, ఇప్పటికే ట్రైబల్ ఏరియాలో పని చేస్తున్న వారిని మైదాన ప్రాంతానికి పంపించడం జరుగుతుందనే హామీని గౌ.సభ్యులకు ఇస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ట్రైబల్స్ యొక్క విద్య గురించి కూడా మీరు కొద్దిగా ఆలోచించాలి. వాళ్ల చదువు గురించి మనం ఆలోచించడం లేదు. పాఠశాలలు పెడుతున్నాము కాని పోస్టులు ఖాళీగా పెడుతున్నాము. ఆ పోస్టుల్ని నింపకపోతే, వారి చదువు గురించి ఎవరు పట్టించుకోవాలి?

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : సార్, జి.ఓ. 3 ను సవరించకుండా, ట్రైబల్ ఏరియాలో రిక్రూట్‌మెంట్ జరిపే అవకాశం ఉందా?

శ్రీ దాచూరి రామిరెడ్డి : డిఎస్సీ ద్వారా రిక్రూట్ అయ్యే ఎస్టీ వాళ్లల్లో ఒక్క ఎస్టీ అభ్యర్థి కూడా ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రిఫర్ చేయడానికి సిద్ధంగా లేరు. వారు ప్లేయిన్ ఏరియాలకే పోతారు. కాబట్టి మీరు సెపరేట్ డిఎస్సీ పెట్టకుంటే ఈ సమస్య ఎన్నాళ్లు అయినా పరిష్కారం కాదు.

శ్రీ పి.సుధాకర్ రెడ్డి : ట్రైబల్ ఏరియాల్లో నాన్ ట్రైబల్స్ ఎక్కువగా ఉన్నారు. కాబట్టి అక్కడ కేవలం ట్రైబల్స్‌నే నియమిస్తే, నాన్ ట్రైబల్స్‌కు ఎక్కడ ఉద్యోగాలు లభిస్తాయి? కాబట్టి జి.ఓ. నంబరు 3 ను సవరించే అవకాశం ఉందా లేదా అనే విషయాన్ని స్పష్టపరచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : సార్, 2008 డిఎస్సీలో ట్రైబల్ ఏరియాలకు సంబంధించి 2799 పోస్టులను నోటిఫై చేయడం జరిగింది. అందువల్ల ఈ పోస్టులన్నింటిని భర్తీ చేసి, వారిని ట్రైబల్ ఏరియాలకు పోస్టు చేయడం జరుగుతుంది.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : ట్రైబల్ ఏరియాల్లో అసలు ట్రైబల్ అభ్యర్థులే లేరు. అటువంటప్పుడు మీరు ఎట్లా నియమిస్తారు? మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి మొన్న జరిగిన పరీక్షలో ఎస్టీ అభ్యర్థులెవరూ పరీక్ష వ్రాయలేదు.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : మనకు ఇప్పుడే ఎల్లా తెలుస్తుంది? రిజల్ట్సు వచ్చాక, అటువంటి సమస్య వస్తే, దాన్ని పరిష్కరించడం జరుగుతుంది.

MR. CHAIRMAN: Q.No. 160 (2958) is deemed to have been answered.

<u>కల్యాణ దుర్గం నుండి కంబదూరుకు రోడ్డు</u>

Q. No. 160 (2958)

SMT. M. LAKSHMI DEVI (ASSEMBLY):

Will the Minister for Roads & Buildings be pleased to state;

(a) Whether there is any proposal for taking up the repair works of the road from Kalyandurg to Kambadur, connecting Ballery-Pavagada in Karnataka;
(b) If so, the details of the estimates for the above work and the time by which it will be taken up?

MINISTER FOR ROADS & BUILDINGS (SMT. GALLA ARUNA KUMARI):

(a) Yes Sir.
(b) Improvements to the Kalyandurg-Madakasira road from KM 0/0 to 31/4 was sanctioned under CRF, vide Job No.CRF-AP-2009-713 by MoSRTH, for Rs.200-00 lakhs. Tenders are settled and work will be commenced shortly for strengthening from KM 0/0 to 8/8 and the work will be completed by 08/2010.

<u>స్వల్ప వ్యవధి ప్రశ్నలు</u>

<u>ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా జూనియర్ లెక్చరర్ల భర్తీ</u>

ప్ర. నం. 26 ఇ (160 ఎ)

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం):

గౌ.సెకండరీ విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) ఎపిపిఎస్‌సి ద్వారా జూనియర్ లెక్చరర్లతోపాటు, గ్రేడు I, II, IV క్యాడర్‌ల రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్లు జారీ చేయడమయిందా;
(ఆ)అయితే, వ్రాత పరీక్షలు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

సెకండరీ విద్యా శాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు):

(అ) 16-9-2008 తేదీన ఎపిపిఎస్‌సి 1100 జూనియర్ లెక్చరర్ల పదవులను నోటిఫై చేయడమయింది. 26-11-2008 తేదీన ఎపిపిఎస్‌సి కూడా నోటిఫికేషన్ నెం. 19 / 2008 ద్వారా ఈ పదవులను నోటిఫై చేసింది.
(ఆ) వ్రాత పరీక్షలను మూడు నెలల వ్యవధి లోపల నిర్వహించడమవుతుందని ఆశించడమయింది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, సప్లిమెంటరీలకు సమాధానం చెప్పడానికిగాను సంబంధిత అధికారులు సభలో లేన్నట్లుగా నాకు అనిపిస్తోంది...

MR.CHAIRMAN: This is too much. The Minister concernd will reply to your supplementaries. The Minister is there.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, 2008 సెప్టెంబరులో పోస్టులను నోటిఫై చేయడం జరిగింది. కాని ఇంతవరకు పరీక్షలు జరపలేదు. ఆలస్యానికి కారణం ఏమిటి? రెండవది, ఈ సంవత్సరం కాలంలో కొత్తగా ఎన్ని ఖాళీలు అదనంగా క్రియేట్ అయ్యాయి?

ఉ.11.50

ఇక మూడోది, వచ్చే అకడమిక్ ఇయర్ ప్రారంభానికైనా లెక్చరర్లను నియమించి కాలేజీలకు పంపించే విధంగా చర్యలను తీసుకునేందుకు మంత్రి గారు స్పష్టమైన హామీ ఇస్తారా ?

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు : అధ్యక్షా, 1100 జూనియర్ లెక్చరర్ పోస్టులను రిక్రూట్ చేయాలని ఎపిపిఎస్సి వారికి ఇండెంట్ పెట్టడం జరిగింది. వారు 19/08 నోటిఫికేషన్ ద్వారా నోటిఫై చేయడం జరిగింది, ఆ ప్రాసెస్ జరుగుతోంది, అభ్యర్థుల హాల్ టికెట్లు స్కానింగ్ జరుగుతున్నాయి, త్వరలోనే ఎగ్జామినేషన్ జరుగుతుంది. ఈ ప్రాసెస్ అంతా జరిగిన తరువాత రిక్రూట్‌మెంట్ చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : సర్, నేను మూడు క్వశ్చన్స్ వేసాను. ఒకటి ఆలస్యానికి గల కారణం ఏమిటి ? ఈ సంవత్సరం ఎన్ని వేకెన్సీలు వచ్చాయి, వచ్చే అకడమిక్ సంవత్సరం ప్రారంభానికి వారు పోస్టులలో చేరతారా అనేది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : సర్, 1100 పోస్టులు భర్తీ చేయడానికి ఆదేశాలు ఇచ్చామని మంత్రి గారు చెప్పారు. ఏకీకృత సర్వీసులు లేకపోవడం వల్ల స్కూల్ అసిస్టెంట్లు నుంచి జూనియర్ లెక్చరర్లుగా వెళ్లలేకపోతున్నారు. అందువల్ల స్కూల్ అసిస్టెంట్ల నుంచి జూనియర్ లెక్చరర్‌గా ప్రమోట్ అయ్యే విషయంలో సుమారు 3000 నుంచి 4000 పోస్టులను భర్తీ చేయకుండా అట్లానే వుంచాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను, ఎపిపిఎస్సి ఎగ్జామినేషన్‌లో, ఆల్‌రెడీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లకు వెయిటేజ్ ఇచ్చే అవకాశం వుందా?

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, రిక్రూట్‌మెంట్ జరిగేటపుడు 50 శాతం పోస్టులు డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారాను, 50 శాతం పోస్టులు ప్రమోషన్ల ద్వారాను నింపాల్సి వుంటుంది. డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా 3 నెలల్లో రిక్రూట్‌మెంట్ చేస్తామని చెప్పారు. మరి ప్రమోషన్ల ద్వారా ఎప్పటిలోగా భర్తీ చేస్తారు ?

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : ఎపిపిఎస్సి వారు ఆ నోటిఫికేషన్‌లో ఇచ్చినట్లుగా 1100 పోస్టులు స్కానింగ్ చేస్తున్నారు. త్వరలో ఎగ్జామినేషన్ జరుగుతుంది. ఎగ్జామినేషన్ జరిగిన తరువాత, ఆ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ అయిన తరువాత, వారికి ప్లేస్‌మెంట్ వచ్చిన తరువాత, ఎన్ని వేకెన్సీలు వున్నాయనేది తెలుస్తుంది. మోహన్ రెడ్డి గారు ఏకీకృత సర్వీసుల గురించి అడిగారు. ఆ అంశం కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ వుంది, ఆ అంశం పరిష్కారమయ్యాక ఏకీకృత సర్వీసుల గురించి గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది . లక్ష్మణ రావు

గారు మాట్లాడుతూ, వెయిటేజ్ గురించి అడిగారు. ఆ అంశం ప్రస్తుతానికి నోటిఫికేషనులో లేదు. అందువల్ల ఆ అంశం గురించి తరువాత పరిశీలిస్తాము.

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, 50 శాతం డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారాను, 50 శాతం ప్రమోషన్ ద్వారాను భర్తీ చేస్తాము. ప్రమోషన్ ద్వారా చేసే విధానాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : 90 శాతం డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారాను, 10 శాతం ప్రమోషన్ ద్వారాను భర్తీ చేయడం జరుగుతుంది. ప్రమోషన్ ద్వారా జరిగేది ప్రాసెస్‌లో వుంది.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

MR. CHAIRMAN: Please take your seats.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : నేను చెప్పేది అఫిషియల్ ఇన్‌ఫర్మేషన్. I will again submit the written reply to the Hon'ble Members.

శ్రీ పి. సుధాకర రెడ్డి : మంత్రి గారు జిఒకు వక్రభాష్యం చెబుతున్నారు.

(తిరిగి అంతరాయం)

MR. CHAIRMAN: The Hon'ble Minister has said that he will again submit the written reply to the Hon'ble Members.

S. N. Q. No. 23-Z (160-B)

The second Short Notice Question No. 23-Z (160-B) has been postponed at the request of the Hon'ble Minister for Finance & Legislative Affairs.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సర్ నా క్వశ్చన్ పోస్ట్‌పోన్ అయినట్లుగా నాకు చెప్పలేదు.

MR. CHAIRMAN: Just now, I have received message. The Hon'ble Minister for Finance & Legislative Affairs is held up while answering a question in Legislative Assembly.

(Interruption from Sri Ch. Sitaramulu)

I am postponing the questions at the request of the Members. Can't I postpone the question at the request of the Minister? The Minister has requested me for postponement of the question. You kindly leave the matter to me. I will talk to you in my chambers and fix up the time and date with your consent.

The Papers to be Laid on the Table are deemed to have been laid on the Table.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రములు</u>

1. A copy in each of the Annual Reports and Accounts of the Andhra Pradesh State Wakf Board for the years from 2000-01 to 2005-06 and 2006-07 to 2008-09, as required under Section 98 of the Wakf Act, 1995, along with the reasons for delay.

2. A copy of the 27th Annual Report of the Andhra Pradesh State Handicrafts Development Corporation Limited for the year 2007-08, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

<u>సమితి నివేదికల సమర్పణ</u>

**i) విశేష అధికారాల సమితి నివేదిక :**

SRI MOHD. JANI (DEPUTY CHAIRMAN & CHAIRMAN, COMMITTEE OF PRIVILEGES): Sir, I beg to present:

"The First Report of the Committee of Privileges (2007-2009) "

MR. CHAIRMAN: Report presented.

**ii) అర్జీల సమితి నివేదిక :**

SRI MOHD. JANI (DEPUTY CHAIRMAN & CHAIRMAN, COMMITTEE ON PETITIONS) : Chairman Sir, I beg to present:

" The First Report of the Committee on petitions (2007-2009)".

MR. CHAIRMAN : Report presented. Now tea break for ten minutes.

(Then the House adjourned at 11.57 a.m., for tea break)

మ. 12.20

(సభ 'టీ విరామం' అనంతరం మ.12.20 ని.లకు ప్రారంభమైనది)
(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

<u>స్వల్పవ్యవధి ప్రశ్నలు (కొనసాగింపు)</u>

శ్రీ కె. రోశయ్య (ఆర్థికమంత్రి) ః అధ్యక్షా, ఈ రోజు అజెండాలో ఎస్.ఎన్.క్యూకు ఆన్సర్ చేయవలసి ఉండింది. శాసనసభలో హెల్డప్ అవ్వడంవల్ల అక్కడే ఉండిపోవలసి వచ్చింది. తమరు అనుమతి ఇస్తే ఇప్పుడు జవాబు చెబుతాను.

విద్యుత్ కనెక్షన్ నిమిత్తం రైతుల నుండి డబ్బు వసూలు

ఎస్.ఎన్.క్యూ నెంః23 జెడ్ (160 బి)

శ్రీ చేరుపల్లి సీతారాములు ;

గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) ట్రాన్స్‌కో సిబ్బంది నల్గొండ జిల్లాలోని రైతుల నుండి ఓవర్‌లోడింగ్ నివారణ కోసం మంజూరైన ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ కనెక్షన్‌కు రూ.3,000 ల నుండి రూ.5,000 ల వరకూ వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా;
ఆ) నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలానికి సంబంధించిన విషయం మండల పరిషత్తు దృష్టికి తీసుకువచ్చిన విషయం వాస్తవమేనా;
ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థిక శాఖామాత్యులు (శ్రీ కె. రోశయ్య):

అ) లేదండి
ఆ) లేదండి
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ప్రశ్న వేసిన దానిలో లోపం ఉంది. రూ.3,000 నుండి రూ.30,000 వరకూ వసూలు చేస్తున్నారు. ఎంత వసూలు చేస్తున్నారంటే సమాధానం వచ్చేదేమో. ప్రశ్న వేసిన దానిలో లోపం ఉందని అర్థం చేసుకున్నాను. ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ మంజూరు విషయంలో చాలా అవకతవకలున్నాయి. దాని మీద రైతుల వద్ద డబ్బులు విపరీతంగా డిమాండ్ చేసి వసూలు చేస్తున్నారు. దానికి కొన్ని ప్రశ్నలు తమరి ద్వారా అడగదలచాను. నల్గొండ జిల్లాలో ఓవర్‌లోడ్ నివారణకి అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు వచ్చాయా, వస్తే, ఎన్ని ఇస్తున్నారు? ట్రాన్స్‌ఫార్మర్స్‌తోబాటు అనుబంధ మెటీరియల్ ఇస్తున్నారా? ఇవ్వకపోవడంవల్ల ఆ పేరుతో రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న మాట వాస్తవం ఔనా, కాదా? అనుబంధ మెటీరియల్ ఇచ్చే విషయంలో అవతవకలు జరుగుతున్నాయి. సకాలంలో ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా? ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ మంజూరు విషయంలో ఫ్రీ అండ్ పెయిడ్ అన్న పేరుతో ఇస్తున్నారు. రైతులకు ప్రాధాన్యత ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అది లేకపోవడంవల్ల వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ని ఫస్ట్ ప్రియారిటిగా 100 శాతం డబ్బులు కట్టిన వారికే ఇస్తున్నారు. డబ్బులు కట్టని వారికి ఇవ్వడం లేదు. 400 ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలంటే 45 వచ్చాయి, ఫస్ట్ ప్రియారిటి వేరే వారికి ఇచ్చారు. రైతులకు ఇవ్వడం లేదు. దీనిని భవిష్యత్తులో సవరించడానికి ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె. రోశయ్యః సీతారాములుగారు చెప్పినట్లు, ఎక్కడా ట్రాన్స్‌ఫార్మర్స్ సరఫరా ఒక రోజు కూడా ఆలస్యం కావడం లేదు. నావద్ద ఉన్న సమాచారం మేరకు గ్రౌండ్ లెవెల్‌లో ఎక్కడయినా ఆలస్యం అయితే రైతులు వారి

ఆత్రుతకొద్దీ ఎవరినో ఆశ్రయించడం, దానికి కావలసిన కన్సెక్టెడ్ వైర్లు తెచ్చుకోవడం అనేది అప్పట్లో వింటూంటే వాడిని. 11.8.09న నార్కెట్‌పల్లి మండల సమావేశం జరిగింది. సదరు లేఖ కాపీని తెప్పించుకున్నాను. చదువు తాను. సబ్జెక్ట్, స్థాపన- నార్కెట్‌పల్లి మండలి సర్వ సభ్య సమావేశంలో విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ వారి గురించి . పై విషయమును అనుసరించి శ్రీ పి. జానారెడ్డి, విద్యుత్‌శాఖా సహాయ ఇంజనీరు నార్కెట్‌పల్లిగారి నుండి మా మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఇంతవరకూ ఎటువంటి ట్రాన్స్‌ఫార్మర్స్ గురించి డబ్బులు వసూలు విషయం మా దృష్టికి ఎప్పుడూ రాలేదు. అట్టి ఆరోపణలు కూడా ఎక్కడా లేదు. ఈ లేఖను తమ దృష్టికి పంపిస్తున్నామన్నారు. ప్రశ్న వేసిన తరువాత సమాచారం కలెక్ట్ చేయాలి కాబట్టి సమాచారం అడిగితే వారు జనరల్‌బాడి నుండి ఏకగ్రీవంగా తీర్మానం పంపించారు. నల్గొండ జిల్లాలో 2007-08లో జిల్లా మొత్తానికి 2,840 ట్రాన్స్‌ఫార్మర్స్ డిఫరెంట్ కెపాసిటీలో ఇవ్వడం జరిగింది. 2008-09లో 2,405, 2009-10 జూన్ నెల వరకూ 380 ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వడం జరిగింది. ప్రత్యేకంగా నార్కెట్‌పల్లికి సంబంధించిన ంతవరకూ 2007-08లో 56, 2008-09లో 29, 2009-10లో 7 వరకూ ఇవ్వడం జరిగింది. ఒకప్పుడు ట్రాన్స్‌ఫార్మర్స్ కొరత తీవ్రంగా ఉండేది. అందువల్ల రైతు ఇబ్బంది పడేవారు. పంటలు ఎండిపోయిన సందర్భాలు ఉన్నాయి. విద్యుత్ సరఫరా ఆగిపోయింది. వాటిని నివారించడానికి సఫీషియంట్ నంబర్ ఆఫ్ ట్రాన్స్‌ఫార్మర్స్ దగ్గరలో పెట్టి ఎప్పుడయితే ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్ అవుతుందో, సాధ్యమైనంతవరకూ 24 గంటలూ దాటకుండా వాటిని రీప్లేస్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. సీతారాములుగారిని కోరేదేమంటే, వారికి ఏదైనా స్పెసిఫిక్‌గా ఇన్సిడెంట్స్ ఉంటే వాటిని వ్రాసి పంపించమనండి. తప్పకుండా తగువిధంగా చర్య తీసుకొని ఎంక్వయిరీ చేయిస్తాము. We will take appropriate action. ఎస్టాబ్లిష్ అయితే, we will not hesitate to punish any Officer.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, రైతుల వద్ద బాగా డబ్బులు కలెక్ట్ చేస్తున్నారు. అనుబంధ మెటీరియల్ స్విచ్‌లుకానీ, ఇతర చిన్న చిన్న విషయాలు లేకపోవడంవల్ల ట్రాన్స్‌ఫార్మర్స్ బిగించడానికి నెలల తరబడి ఈ విధంగా ఆలస్యం చేస్తున్నారు. రైతుల ఆందోళన ఏమంటే, ఆ వస్తువు, ఈ వస్తువు కొనమంటున్నారు, వీరు కొంటున్నారు. వారే డ్రా చేస్తుకుంటున్నారు కాబట్టి ఈ విషయంలో పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: జనరల్‌గా పాలసీ చెప్పాను. అయినా వారు చెప్పిన సమాచారం తప్పుఅని చెప్పే ధైర్యం నాకు లేదు. వారి నోటీస్‌లో ఉంటే ప్రత్యేకంగా ఒక అధికారి ఇలా చేస్తున్నారంటే it will be enquired into the matter and appropriate action will be taken against the Officer concerned.

MR. CHAIRMAN: Now, we are going to special mention.

<u>సభా కార్యక్రమము</u>

<u>జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి విషయంలో ముఖ్యమంత్రి ఆదేశాల అమలు గురించి</u>

శ్రీ బి. మోహన్‌రెడ్డి: అధ్యక్షా, లక్షల మంది టీచర్లకు అన్యాయం జరుగుతోంది. ఇది దొంగ ఆర్డర్ అంటే, ముఖ్యమంత్రిగారు వెంటనే అభ్యంతరం పెట్టి ప్రక్కన పెట్టండని మా ముందు ఆదేశించి వ్రాసి ఇచ్చారు. అది ఇంత వరకూ ఆర్డర్ కాలేదు. ఇప్పుడు మళ్లీ పాత ఆర్డరే ఉందని అంటే మా గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. మమ్ములను కాపాడాలి. ముఖ్యమంత్రిగారితో ఆర్డర్ ఇప్పించాలి. మొత్తం స్కూల్ అసిస్టెన్స్ నుండి జూనియర్ లెక్చ

రర్లకు ప్రమోషన్స్ విషయంలో ముఖ్యమంత్రిగారు ఒప్పుకుని ఆర్డర్ ఇచ్చినా రాలేదు. జూనియర్ లెక్చరర్లుగా వారికి .....

( అంతరాయం )

రోశయ్యగారున్నారు. వారే కాపాడాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఆర్డర్ చేశారు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః ముఖ్యమంత్రిగారు ఆర్డర్ ఇచ్చిన తరువాత ఇంకా చేయలేదు. టీచర్స్, నాన్ టీచింగ్ కోటా ఉంది. 302 జీ.ఓ.,కి అమెండ్‌మెంట్ ఇచ్చినా, ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం జరిగితే ఎలా? అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చి ఉంటారు. అగర్‌వాల్‌గారు ఆఫీస్‌కి ఎందుకు రారు? ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరి ఇక్కడికి ఎందుకు రారు?

( అంతరాయం )

MR.CHAIRMAN: Don't take Officers name. It won't go on record.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః ఇంతకుముందు ఒక ఎంఎల్‌సి,తో అలా మాట్లాడారు.

శ్రీ కె. రోశయ్యః ఏ అధికారి అయితే ఇక్కడ ప్రజెంట్‌అయి డిఫెండ్ చేసుకోలేరో, అతని గురించి వద్దు. నేను అక్కడికి వెళ్లగానే ముఖ్యమంత్రిగారు ఇక్కడికి వస్తారు. ఈ ప్రశ్న వేశారు, చూసి ఆన్సర్ చేసి రండని చెప్పారు. నేను హౌజ్‌కి వెళితే వారు ఇక్కడకు వస్తారు, వారితో కలిసి మాట్లాడమనండి.

మ. 12.30

MR. CHAIRMAN: Now, Special Mention.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, రాజీవ్ విద్యామిషన్ జిల్లా కార్యాలయాలలో అవుట్ సోర్స్ ద్వారా ఆఫీస్ అటెండర్లను నియామకం చేస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అవుట్‌సోర్స్ ద్వారా నియమించబడిన అటెండర్లకు ప్రతి నెల రూ.3500లు రెమ్యునరేషన్ చెల్లించవలసి ఉంటే రాజీవ్ విద్యామిషన్ జిల్లా కార్యాలయాలలో వాళ్లకు నెలకు కేవలం రూ.2000లు మాత్రమే చెల్లిస్తున్నారు కాబట్టి వాళ్లకు నెలకు రూ.3500 చెల్లించేటట్లు ఆదేశాలు ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో టేకులపల్లె దగ్గర కొయ్యలగూడెం అనే ఒక గ్రామం ఉంది. ఆ గ్రామంలోని 125 మంది గిరిజనులు "చేతకుండా" ఫారెస్ట్‌లో గత 50 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నారు. సింగరేణి సంస్థ వారు అక్కడ ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ ఓపెన్ చేయడం వల్ల ఆ గ్రామంలోని గిరిజనులు భూమిని కోల్పోవడం జరిగింది కాని అది రిజర్వ్ ఫారెస్ట్ అయినందున వారికి నష్టపరిహారం ఇవ్వలేదు. ఇటీవల కాలంలో ప్రభుత్వం గిరిజనుల అటవీ హక్కును కాపాడటానికి ఒక చట్టం తీసుకువచ్చింది. తదనుగుణంగా, గతంలో ఖమ్మం జిల్లాలో రెవెన్యూ అధికారులు చేసిన సర్వే రికార్డుల ప్రకారం ఈ 112 ఎకరాలు గిరిజనుల స్వాధీనంలో ఉన్నట్లు ఉంది. రికార్డులలో ఆ భూమిని సాగుచేసుకున్న గిరిజనుల పేర్లున్నాయి కాబట్టి సింగరేణి

సంస్థ నుండి వారికి అందరితో సమానంగా నష్టపరిహారం ఇప్పించాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి అర్జీ పంపించడం జరిగింది. దీనిని పరిశీలించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఐటిడిఏ పరిధిలో ట్రైబల్ ఏరియాలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు ఎవరైతే క్రితం సంవత్సరం 35 శాతం రిలాక్సేషన్‌తో తిరిగి రెన్యూ చేయబడ్డారో అదే విధంగా ఈ సంవత్సరం కూడా చేయమని ఆ కాంట్రాక్ట్ లెక్చరర్లు అడగడం జరిగింది. దాని మీద గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం ఉంది. దీనిని వెంటనే అమలులోకి తీసుకువచ్చి 35 శాతం రిలాక్సేషన్‌తో తిరిగి నియమించాలని తమ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : స్వల్పకాల వ్యవధి చర్చ.

<u>సభాకార్యక్రమము</u>

<u>ప్రోటోకాల్, సౌకర్యాలు విశేషాధికాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, బాధ్యతలపై లఘుచర్చ గురించి</u>

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, సభ్యుల డ్యూటీస్‌కు సంబంధించిన అంశం ముఖ్యమంత్రి గారు సభకు వచ్చిన తరువాత చర్చకు చేపడతే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : ఉన్నత విద్యా శాఖ మంత్రి సభలో ఉన్నారు కదా. సమాధానమిస్తారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, రోశయ్య గారు ఇంతకు ముందు మాట్లాడుతూ, నేను శాసన సభకు వెళితే ముఖ్యమంత్రి గారు ఇక్కడకి వస్తారు కాబట్టి it can be answered అని చెప్పారు. అంతకంటే, శ్రీధర్ బాబు గారు సమాధానం చెప్పడానికి మాకేమి అభ్యంతరం లేదు. ఎలాగైనా, నిన్న సీతారాములు గారు ధరల విషయంలో రెయిజ్ అయి ఉన్నారు. Let him complete it. By the time the Chief Minister comes, he can answer. ముఖ్యమంత్రి గారు వచ్చే లోపు పూర్తి చేయిస్తే ఆ సమయానికి ముఖ్యమంత్రి గారి వీలు ప్రకారం ఆన్సర్ చేయించండి. లేకపోతే మంత్రి గారు చెప్పినా వింటాం. వినడానికి మాకేమి అభ్యంతరం లేదు.

MR. CHAIRMAN: Short duration discussion. Next topic is Price rise. సీతారాములు గారూ, మీ పేరు లేదు.

<u>లఘుచర్చ</u>

<u>నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై చర్చ (కొనసాగింపు)</u>

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నిన్న నేను చర్చ ప్రారంభించిన వెంటనే సభ వాయిదా పడడం జరిగింది.

మిస్టర్ చైర్మన్ : రెండు నిమిషాలు కూడా మాట్లాడకుండా సభ వాయిదా ఎట్లా పడుతుందండి. కొద్దిగా మాట్లాడితేనే సభ వాయిదా పడుతోంది.

సీతారాములు గారూ, ధరల విషయంలో మాట్లాడటంలో మీరు ఎక్స్‌పర్ట్ కాబట్టి రెండు నిమిషాలు మాట్లాడండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ధరలు విపరీతంగా పెరగడం వల్ల ప్రజలలో తీవ్రమైన ఆందోళన కలుగుతోంది. ఇప్పుడు మనకు పండుగల సీజన్ కాబట్టి ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉంది. ఆ విషయంలో ప్రభుత్వం రానున్న ప్రమాదాన్ని పసిగట్టి తగిన చర్యలు తీసుకుంటుందనే విశ్వాసం కలుగడం లేదు. ఎందుకంటే, ధరల విషయం మీద ప్రభుత్వం ఒక నోట్ సర్క్యులేట్ చేసింది. దానిలో ప్రస్తుతం ఏ వస్తువు ఎంత రేటు ఉందనేది కూడా ఇచ్చింది. నిన్న స్వయంగా కొన్ని దుకాణాలకు వెళ్లి పరిశీలించాను. ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో బియ్యం ధర రూ.26లు అని ఉంటే, మార్కెట్‌లో రూ.35లకు తక్కువ లేవు. కందిపప్పు రూ.87లు అని ఇస్తే రూ.95లు మార్కెట్‌లో ఉంది. అదే విధంగా మినపప్పు రూ.78, పెసరపప్పు రూ.76లు ఉంది. శనగపప్పు రూ.45లు ఉంది.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లి) : సీతారాములు గారూ, ఏ ఏరియాలో ఉన్న రేట్లను చెపుతున్నారు? దుకాణం పేరు చెపితే మేము కూడా వెళ్లి వస్తాం.

శ్రీ చేరుపల్లి సీతారాములు : నేను చెప్పే ధరలు ఓల్డ్ ఎంఎల్ఏ క్వార్టర్ల దగ్గర ఉన్న దుకాణాలలో ఈ రేట్లు ఉన్నాయి. నేను మిమ్ములను స్వయంగా తీసుకువెళతాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, సుధాకర రెడ్డి గారు వెంట వస్తే 50 శాతం సబ్సిడీ కూడా ఇస్తారు.

మిస్టర్ చైర్మన్ : మీ ఇద్దరు మాట్లాడుకుంటే ఎలా? మీ ఇద్దరికి ఫ్రెండ్‌షిప్ ఏమిటి? సుధాకర రెడ్డి గారూ, కొత్తగా ఫ్రెండ్‌షిప్ చేస్తున్నావు.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : సీతారాములు గారిది మా ప్రక్కనున్న నల్గొండ జిల్లా కాబట్టి ఆయనతో ఫ్రెండ్‌షిప్ చేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, చింతపండు రూ.26లు ఉంటే మార్కెట్‌లో రూ.50లు ఉంది. మిరపకాయలు రూ.53 నుండి రూ.60ల వరకు ఉన్నట్లు ఇస్తే బజారులో రూ.120లు ఉంది. చక్కెర ధర రూ.33లు ఉంది. అంటే ప్రభుత్వం చెప్పినటువంటి రేట్లకు హోల్‌సేల్ మార్కెట్‌లో కూడా లభ్యం కావు. రిటెయిల్ మార్కెట్‌లో ధరల ఏ విధంగా ఉంటాయో దీనిని బట్టి ఊహించుకోవచ్చు. ఈ మధ్య కాలంలో చక్కెర, బెల్లం రేట్లు విపరీతంగా పెరిగాయి. వినాయకచవితి సందర్భంగా అరకిలో, పావుకిలో బెల్లం అడిగితే ధరలు విపరీతంగా పెరగడం వల్ల చేతులకే 100 గ్రాముల వరకు అంటుకొని చాలా నష్టం జరుగుతోందని, ధరలు విపరీతంగా పెరగడం వల్ల మేము ఏమి అమ్మాలి, ప్రజలు ఏమి తినాలని షాపు వాళ్లు కూడా ఆందోళనలో ఉన్నారు. అటువంటి పరిస్థితిని నేను స్వయంగా చూశాను. ఈ విధంగా విపరీతంగా పెరుగుతున్న ధరలను అరికట్టకుండా ఉంటే సమాజానికి చాలా తీవ్రమైన నష్టం కలుగుతుంది. రోగం ఒకటైతే మందు మరొకటి అన్న రీతిలో ప్రభుత్వం ప్రపంచ మార్కెట్‌లో లేదా

దేశీయ మార్కెట్‌లో కొంత తగ్గిందని ఇలా లెక్కలు చెప్పి ప్రజలను కన్విన్స్ చేయడానికి ప్రయత్నం చేస్తోంది. ప్రభుత్వం చెప్పే వాటిలో కొన్ని వాస్తవాలున్నాయి కాదనను. అవి ఏమిటంటే, విధానపరమైనటువంటి అంశాలు. విధానపరమైన అంశాలను సవరించుకోకుండా, తగ్గించుకోకుండా, చట్టపరమైన అజమాయిషీని పెంచకుండా ధరలను కట్టుబాటు చేయడమనేది సాధ్యం కాదు. అందువల్ల ప్రభుత్వం తగినటువంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పెద్దలు పాలడగు వెంకట్రావు గారు నిన్న మాట్లాడుతూ చాలా విషయాలు రెయిజ్ చేశారు. ఆ పెద్ద మనిషి ఇంకా మాట్లాడి ఉంటే మరికొన్ని సూచనలు ప్రభుత్వానికి వచ్చేవి. మరింత ఉపయోగం జరిగేది. ధరల విషయంలో ప్రభుత్వం మీద ఒత్తిడి రావడానికి అవకాశం ఉండేది. ఈ సందర్భంగా రెండు, మూడు అంశాలు మీ ద్వారా తెలియచేస్తాను. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఫ్యూచర్ ట్రేడింగ్ విధానాన్ని అమలుచేస్తున్నది. దీనిని గతంలో బీజేపీ ప్రభుత్వ హయాంలో అనుమతిస్తే యూపీఏ ప్రభుత్వం ఈ ఫ్యూచర్ ట్రేడింగ్ విధానాన్ని కొనసాగిస్తోంది. ఫ్యూచర్ ట్రేడింగ్ పద్దతిని ఉపసంహరించుకోకుండా ఉంటే ఎగుమతి, దిగుమతి విధానాలలో మార్పులు రావు. ఆ విధానాలను మార్చుకొనే విధంగా కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. మనం కూడా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరముందని నేను తమరి ద్వారా కోరుతున్నాను. దీనివల్ల ఆహార పదార్థాలను చట్టపరంగా, చట్ట విరుద్ధంగా అక్రమ రవాణా చేస్తున్నటువంటి పరిస్థితులున్నాయి. ఇతర దేశాలకు ఆహార పదార్థాలను ఎగుమతి చేయడానికి ఒప్పందాలు కుదుర్చుకుంటే, దాని వల్ల సుమారు రూ.270 కోట్ల వరకు నష్టం జరిగిందని పార్లమెంటులో చర్చ జరిగినట్లు మనం ఈరోజు పత్రికలలో చూశాం. కనుక సిస్టమ్‌ను మార్చుకునే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. అదే విధంగా, చట్ట విరుద్ధంగా నిత్యావసర వస్తువులను అక్రమ రవాణా చేసే వారి పైన, అక్రమ నిల్వ చేసే వారి పైన ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? ఎంతమంది మీద చర్యలు తీసుకున్నారు? ఈ విధంగా సీజ్ చేసిన నిల్వలను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్నారా లేదా? ఈ విషయంలో స్పష్టమైన సమాధానం ప్రభుత్వం నుండి రావడం లేదు. అదే విధంగా, వ్యాట్ నిబంధనల వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది కాని ప్రజలకు మాత్రం విపరీతమైన భారం పడుతోంది. ఉదాహరణకు, పప్పు దినుసులను తీసుకుంటే, వ్యాట్ వల్ల దాదాపు రూ.120 కోట్లు అదనంగా ప్రజలపై పన్నులు పడుతున్నాయని ఈరోజు పత్రికలలో చూశాం. క్రిటికల్ పరిస్థితులు వచ్చినప్పుడు, కరువు పరిస్థితులు వచ్చినప్పుడు, ధరలు పెరుగుతున్నప్పుడు ప్రజలకు కావలసిన నిత్యావసర వస్తువులపై వ్యాట్‌ను తగ్గిస్తే ధరలు కొంత వరకు తగ్గడానికి అవకాశం ఉంటుంది. పెట్రోలు, డీజిల్ రేట్లు పెరుగుతున్నప్పుడు ప్రభుత్వానికి వ్యాట్ వల్ల ఆదాయం పెరుగుతోంది. అదే సమయంలో ప్రజలపై భారం పడుతోంది.

మ.12. 40

ధరలు పెరుగుతుంటే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది కాని ప్రజల మీద భారం పడుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని పన్నులను మినహాయిస్తే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడానికి అవకాశముందని నేను తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రభుత్వం ఇంకొక చిట్కా ఏం చెబుతున్నారంటే రైస్ మిల్లర్ల సహకారంతో షాపులను ఓపెన్ చేశామని చెబుతున్నారు. నల్లగొండ, మిర్యాలగూడలలో నేను స్వయంగా వెళ్లి చూసిన సంఘటన ఏమిటంటే రైతు బజార్లలో ఉన్న షాపులలో కేవలం బోర్డులు, అర బస్తా బియ్యం మాత్రమే ఉన్నాయి. పప్పులు, నూనెలు అసలు లేవు. ఉన్న బియ్యాన్ని కూడా ఉదయం వచ్చిన ఒకరిద్దరికి ఇచ్చి షాపును మూసివేసి వెడతారు. ఈ విషయంలో నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చౌకధరల దుకాణాలనైనా, రైస్ మిల్లర్ల సహకారంతో నడిపేవైనా ఫుల్‌ఫిల్ చేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా? ఇప్పటి వరకు ఏ రకమైన చర్యలు తీసుకోలేదు. రైతు బజార్లలో ఉండే దుకాణాలు ఇవ్వాళ మూతపడే పరిస్థితి ఉన్నది.

అదే విధంగా ఎన్నికలకు ముందు రూ.150/- కే నిత్యావసర వస్తువులను సరఫరా చేస్తామనే ప్యాకేజీని ప్రకటించారు కాని ధరలు పెరిగినందువల్ల అది అమలు జరగడం లేదు. కేవలం బియ్యం మాత్రం సక్రమంగా సరఫరా చేస్తున్నారు. మిగతావేవీ సక్రమంగా సరఫరా కావడం లేదు. గతంలో కందిపప్పును చౌక ధరల దుకాణాల ద్వారా పేద ప్రజలకు నెలకు కిలో సరఫరా చేస్తామని చెప్పారు, తర్వాత నెలకు అరకిలో మాత్రమే సరఫరా చేస్తామని చెప్పారు, ప్రస్తుతం అది కూడా సరఫరా చేయలేని పరిస్థితి నెలకొన్నది.

అదే విధంగా కల్తీ నిరోధక విభాగం మరియు తూకాలకు సంబంధించి చాలా ప్రమాదం ఉన్నది. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడమే కాకుండా అందులో కల్తీ జరుగుతున్నది, దొంగ తూకాలు వేస్తున్నారు. అసలు వివిధ శాఖల మధ్య సమన్వయం ఉన్నదా? ఈ సమన్వయం కోసం ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నదో చెప్పాలని కోరుతున్నాను.

ఇక ఫుడ్ కమిటీల విషయానికొస్తే రాష్ట్రంలో ఫుడ్ కమిటీ సమావేశాలు ఏమైనా జరుగుతున్నాయా? ఫుడ్ కమిటీ సమావేశాలు, రెవ్యూలు జరగకుండా చౌక ధరల దుకాణాలలో జరిగే అవినీతిమీద గాని అదే విధంగా నిత్యావసర వస్తువుల మీద కొంత మంది దళారులు లాభాలు ఆర్జించే వారి మీదగాని చర్యలు తీసుకోవాలి, చర్యలు తీసుకోకపోతే నష్టం జరుగుతుంది. ఫుడ్ కమిటీలను కూడా రెగ్యులర్‌గా సమావేశపర్చి ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. ప్రస్తుతం పండగల సీజన్ కాబట్టి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి మధ్య దళారులు దోచుకునే ప్రమాదముంది. దీని మీద ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ముఖ్యంగా పేద ప్రజలు నష్టపోయే ప్రమాదమున్నది కనుక ఈ విషయంలో ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి:- అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన దానికి సంబంధించి ప్రభుత్వం ద్వారా ఒక రిపోర్టు ఉన్నది. దీంట్లో కొన్ని వాస్తవాలు, కొన్ని సత్య దూరంగా ఉన్న విషయాలు ఉన్నాయని నేను భావిస్తున్నాను. అసలు పర్యావరణంలో వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకోకుండా వర్షం పడలేదు అంటే వర్షం ఎట్లా పడుతుంది. ఒక ప్రక్కన రాష్ట్రంలో చెట్లను నరికివేస్తున్నాం. ఎక్కడా చెట్లు కనబడకుండా పోయేటటువంటి పరిస్థితులలో వర్షం పడిన దానిని బట్టి గాని లేక సీజనల్‌గా వర్షాలు రాలేదనే పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వర్షాలు రాలేదు కాబట్టే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయనే మాట సరైనది కాదని నా అభిప్రాయం. మన జనాభాకు తగినంత ఉత్పత్తి లేదు కాబట్టి, ఉత్పత్తి ఉన్న దాంట్లో కూడా కొంత మంది దొంగ వ్యాపారులు సరుకులను దాచుకోవడం వలన ధరలు పెరుగుతున్నాయని నేను గమనించిన అంశంగా మనవి చేస్తున్నాను.

గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కాని, కాంగ్రెస్ ప్రభుత్వం కాని చౌకధరల దుకాణాల ద్వారా కూరగాయలు తప్ప అన్ని రకాల నిత్యావసర వస్తువులను ఇచ్చేవారు. ఆ పద్ధతిలో ప్రభుత్వం డైరెక్టుగా మార్కెటింగ్ వ్యవస్థను ప్రోత్సహించి నేరుగా చౌకధరల దుకాణాల ద్వారానే అన్ని రకాల నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు అమ్మే ప్రయత్నం చేయాలని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ప్రధాని గారి ప్రసంగంలో దేశమంతా కరవు వ్యాపించింది, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి అయినా కూడా మీకేం భయం లేదు ఎందుకంటే అయిదు లక్షల టన్నుల బియ్యం, గోధుమలు నిల్వ ఉన్నాయి వాటిని పేద ప్రజలకు సరఫరా చేస్తామనే మాట చెప్పారు. ఈ మధ్యనే నేను పత్రికలలో చూసిన

విషయమేమంటే రాజశేఖర్ రెడ్డి గారు బాధపడి మా రాష్ట్రానికి తగినంత ధాన్యం పంపమని, ఈ విధంగా నిర్బంధం పెడితే బాగుండదని ఉత్తరం రాసినట్లుగా పత్రికలలో చూడటం జరిగింది. మన రాష్ట్రానికి డబ్బు కంటే కూడా ధాన్యం ముఖ్యం కనుక ఎక్కువ ధాన్యాన్ని మన రాష్ట్రానికి దిగుమతి చేసుకునే పద్ధతిలో మనం ప్రయత్నం చేయడం అవసరమనే విషయాన్ని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ధరల పెరుగుదల వల్ల చాలా మంది రైతులు, కూలీలుగా మారి చాలా ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. అసలు అయిదు వేలు,ఆరు వేల రూపాయల జీతం తీసుకునే ఉద్యోగస్థులు పడే కష్టాలు చెప్పనలవి కాదు. తక్కువ వేతనంతో వారి జీవనం కొనసాగిస్తున్న వారు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన నేపథ్యంలో చాలా కష్టాలు పడుతున్నారనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మధ్య తరగతి మరియు తక్కువ వేతనంలో ఉండే ఉద్యోగుల పరిస్థితులు కూడా చాలా దయనీయంగా ఉన్నాయి కనుక దీని గురించి కూడా మనం ఆలోచన చేయాలని నేను మనవి చేస్తున్నాను.

ధాన్యం విషయంలో అక్రమాలు జరగకుండా టాస్క్‌ఫోర్సులు పెట్టామని మంత్రిగారు చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎన్ని టాస్క్‌ఫోర్సులు పని చేస్తున్నాయి? టాస్క్‌ఫోర్సుల ద్వారా ఎంత అక్రమ ధాన్యాన్ని సేకరించగలిగాం, ఆ అక్రమ ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ నుంచి చౌకధరల దుకాణాల ద్వారా ఎంత వరకు సరఫరా చేస్తున్నామన్నది కూడా చెప్పాలని మీ ద్వారా నేను అడుగుతున్నాను.

జనాభా ప్రాతిపదిక తీసుకున్నప్పుడు గత సంవత్సరం చైనాలో 130 కోట్ల జనాభా ఉంటే 550 మిలియన్ టన్నుల పంట పండింది. మన రాష్ట్రంలో 100 కోట్ల జనాభా ఉంటే 220 మిలియన్ టన్నుల పంట మాత్రమే పండింది. ఖచ్చితంగా ధాన్యం తగ్గిపోయింది కాబట్టి మనకు ధాన్యం అవసరం కనుక బ్లాక్ మార్కెట్లలో నిత్యావసర వస్తువులను దాచిపెడుతున్నారు కనుకనే నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయనే విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉన్నది.

అదే విధంగా రైతులు పండించిన పంటకు మద్దతు ధరలు ఇవ్వకపోవడం వల్ల కూడా ఈ పరిస్థితులు వస్తున్నాయి. ఎందుకంటే రైతులు పండించిన పంటకు సరైన ధర లేకపోతే, ఆ పంటను నిల్వచేసుకోవడానికి కనీసం గోదాములు కూడా లేవు. గతంలో అంటే భూమి లోపల పెద్ద పెద్ద గాదెలు, పాతర్లు ఉండేవి కనుక ధాన్యాన్ని దాచుకునేవారు. ఇప్పుడు అటువంటి పరిస్థితులు లేవు. పంట పండిన వెంటనే రైతులు అప్పులు కట్టాలి కాబట్టి పంటకు సరైన ధర లేకపోయినా అమ్ముకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందువల్ల రైతులు పండించిన పంటలను నిల్వ ఉంచుకోవడానికి వారికి అవకాశం కల్పించాలి, లేదంటే పంటలకు మద్దతు ధరను పెంచి ధాన్యాన్ని మార్కెట్లోకి తెచ్చే ప్రయత్నం చేసే అవసరముందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రస్తుతం దాదాపుగా దేశ వ్యాప్తంగా 167 జిల్లాలలో మాత్రమే కరవు ఉన్నట్లుగా మనం పత్రికలలో చూడటం జరిగింది. రాష్ట్రంలో ఉన్న 23 జిల్లాలు కరవు ప్రాంతాలుగానే అయ్యాయి. కొన్ని చోట్ల ఎక్కువ వర్షం వచ్చి పంట నష్టం జరిగితే కొన్ని చోట్ల వర్షం రాక పంట నష్టం వచ్చిన పరిస్థితి.

1987 సంవత్సరంలో ఇదే విధమైన కరవు పరిస్థితులు ఏర్పడితే మంచి నీళ్లను రైల్వే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసిన ఉదంతాన్ని మనం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి.

మనకు పాల ఉత్పత్తి అవసరం కాబట్టి పశువులు కూడా అంతే ముఖ్యం. పశువులకు సంబంధించిన పశుగ్రాసాన్ని గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. అట్లాగే కరవు ఏర్పడినందువల్ల రైతులు కూలీలుగా మారిన నేపథ్యంలో ఉపాధి హామీ పథకాన్ని కంటిన్యూ చేయాలి. దాని రేట్లను కూడా పెంచి వారికి తక్కువ ధరలో నిత్యావసర వస్తువులను సరఫరా చేసే పద్దతి తేవాల్సిన అవసరమున్నది.

రాష్ట్రంలో కోటి యాభై లక్షల మంది పిల్లలకు ఒకటవ తరగతి నుండి పదవ తరగితి వరకు మధ్యాహ్న భోజనం పెట్టే పాఠశాలలకు ఇవ్వాళ బియ్యం సరఫరా చేయలేని పరిస్థిలలో ఉన్నాం. దయచేసి మంత్రి గారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠశాలలకు మధ్యాహ్ భోజనం కార్యక్రమం కోసం బియ్యన్ని సరఫరా చేయాల్సిన అవసరముందన్న విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇప్పుడు రాష్ట్రంలో అంత్యోదయ, ఆదరణ పథకమని ఇంకా రక రకాల పథకాల ద్వారా బియ్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నది. ఇవి మిస్ యూజ్ అవుతున్నాయి. వీటిని కూడా బ్లాక్ మార్కెట్ చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తున్నారు. అంటే ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు కూడా చేయకుండా కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉన్నది.

రెండు రూపాయలకు కిలో బియ్యం పథకంలో కొన్ని ఇతర రాష్ట్రాలకు తరలిపోయి అక్కడ ఎక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితులు కూడా మనకు అక్కడక్కడ కనబడుతున్నాయి. దీన్ని కూడా కంట్రోల్ చేయాల్సిన అవసరమున్న విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రైతులకు, వ్యాపారులకు మద్య దళారీ వ్యవస్థ నడుస్తున్నది. ఈ దళారీ వ్యవస్థ నడవడం వల్లనే ధరలు పెరుగుతున్నాయి కాబట్టి దళారీ వ్యవస్థను పోగొట్టి రైతులకు నేరుగా ప్రభుత్వంతో సంబంధం ఉండేటట్లు చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అలాగే అక్రమ నిల్వ దారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలి. మేం ఎవ్వరమూ ఒక్క అక్రమ నిల్వ కేసును కూడా పట్టించలేదు. ఎవరైనా అక్రమ నిరోధకదారులు ఉంటే వారిని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి వారిని జైళ్లలో పెట్టే పద్దతిలో ఆలోచన చేస్తే తప్ప భయపడి నిల్వచేసిన ధాన్యమంతా బయటకి వచ్చే అవకాశం లేదని ఈ సందర్భంగా సవినయంగా మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 12.50

మిస్టర్ ఛైర్మన్: డా.ఎం.వి.రావు గారు,

డా. ఎం.వి. రావు (నామినేటెడ్) : అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు చెబుతున్నాను. ఈ కరువు వచ్చిన మూలాన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగారైన శ్రీ శరద్‌పవర్‌గారు, భారత దేశం మొత్తంలో 10 మిలియన్ టన్నులకు ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోయిందని చెప్పారు. ఆ స్టేట్‌మెంట్‌ను చూసి, అంత భయపడవలసిన అవసరం లేదు కానీ, శరద్‌పవర్‌గారు ఎందుకు ఆ విధంగా స్టేట్‌మెంట్ ఇచ్చారని నేను అనుకున్నాను. ఎందుచేతంటే, మనకు ప్రతి మూడు, నాలుగు సంవత్సరాలకు మన దేశంలో వాతావరణం ఇలా

విపరీతంగా మారడం మూలాన, ఈ విధంగా అప్స్ అండ్ డౌన్స్ వుంటాయి కాబట్టి, In a big country like India, will have some problem in some part or the other. ఒకచోట వర్షాలు ఎక్కువగా కురుస్తాయి, మరోచోట వర్షాలు తక్కువగా వుంటాయి, ఇంకా కొన్ని చోట్ల అసలు వర్షాలే కురియవు. లేకుంటే ఇంకా కొన్ని చోట్ల వరదలు వస్తాయి, తుఫాన్ వస్తుంది, అందుకని, సమాచారంకోసం ఒక విషయాన్ని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

1965-66 సంవత్సరంలో మనం పదహేడు మిలియన్ టన్నుల ఆహారధాన్యాలను నష్టపోయాం. రీసెంట్‌గా 2001-02 సంవత్సరంలో 38 మిలియన్ల టన్నుల ఆహారధాన్యాలను మనం నష్టపోయాం. అంటే అంత డౌన్‌ఫాల్ వుంది. అయినప్పటికి మనం ఆ పరిస్థితిని తట్టుకున్నాం. దీని గురించి నేను పెద్దగా బాధపడడం లేదు. మనకు ఆ కెపాసిటి వుంది కాబట్టి దీని గురించి మనం పెద్దగా బాధపడాల్సింది ఏమి లేదని నా ఉద్దేశం. కానీ, ఇప్పుడు మనం నిత్యావసరవస్తువుల ధరలు పెరిగినాయనే దానిపై చర్చ జరుపుతున్నాం.

అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల విషయం ఎప్పుడు సప్లై, డిమాండ్‌ల మీద ఆధారపడివుంటుంది కాబట్టి ఇవి ఎక్కువ అయిపోయినప్పుడేమో ధరలు పడిపోతున్నాయి, తక్కువైపోయినప్పుడేమో ధరలు ఎక్కువైతున్నాయి. ఉదాహరణకు మనం టమోటొ పంటను ఎక్కువగా పండిస్తాం. మదనపల్లెలో టమోటో పంటను ఎక్కువగా పండిస్తారు. అక్కడ పంటను అమ్ముకోలేక ప్రక్కన రోడ్డు పైననే పడేస్తుంటారు రైతులు. నేను కర్నూలు, నంద్యాల మార్కెట్‌ను సందర్శించాను. ఆ మార్కెట్లల్లో కిలో టమోటొ ఇరవై పైసలంటే కూడా కొనేవాళ్లులేరు. అదేవిధంగా పంజాబ్, ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో ఆలుగడ్డను అమ్ముకోలేక రోడ్డుపైన పడవేస్తారు అక్కడి రైతులు. ఆఖరికి డిగ్గింగ్ కూడా అనవసరమని అక్కడ చేసుకొవడం లేదు. ఒక్కోసారి సప్లై, ధరల విషయంలో అట్లాంటి పరిస్థితి వుంటుంది. కానీ, నేను దీని గురించి ఎక్కువగా మాట్లాడను. కానీ, మనం ఇప్పుడు ఏమి చేయాలి.

మిస్టర్ ఛైర్మన్ : కానీ, టమోటొ ధర తగ్గింది.

శ్రీ పోచిం రెడ్డి సుబ్బారెడ్డి : మదనపల్లెలో టమోటొ రోడ్డు ప్రక్కన పారవేస్తున్నారు ధరలు లేక రైతులు.

మిస్టర్ ఛైర్మన్ : నేను హైదరాబాద్ సంగతి చెబుతున్నాను. మీరు మార్కెట్‌కు పోయి కూరగాయలు కొనరు. నేను వెళ్లి కొన్న సంగతి గురించి చెబుతున్నాను.

(సభలో సభ్యుల నవ్వులు )

డా. ఎం.వి.రావు : కానీ, ఈ పరిస్థితుల్లో మనం ఏమి చేయాలి. షార్ట్ టర్మ్‌లో, లాంగ్‌టర్మ్‌లో ఏమి చేయాలనేదే నా దృష్టి అంతా. ఒకటి ఏమిటంటే, Controlling of hoarding and black-marketing is the first priority. మంత్రిగారు చెప్పారు. వారి స్టేట్‌మెంట్‌లో చెప్పారు, ఎంత మందిని పట్టుకున్నారు, ఎంత మంది మీద జరిమానా విధించారనే విషయాలను కూడా చెప్పారు. అయినప్పటికి మనం, ఈ Inter-State movement of food grains ను కంట్రోల్ చేయడమనేది చాలా కష్టమైపోతుంది. మనం ట్రక్కులను పట్టుకుంటున్నాం. కానీ, మిగితా దారుల్లో చాలా సరుకు స్మగ్లింగ్ అవుతోంది.

అధ్యక్షా, నేను ఒకసారి మహారాష్ట్ర నుంచి ఆంధ్ర ప్రదేశ్‌కు రోడ్డు మార్గం గుండా అగ్రికల్చర్ ఏరియాలను చూసుకుంటూ వస్తున్నాను. నాందేడ్ దాటి మన మనరాష్ట్రంలోకి ఎంటర్ అయ్యేటప్పుడు వేల కొలది ప్రజలు సైకిళ్లపై మూటలు కట్టుకుని ఆంధ్ర ప్రదేశ్ నుండి మహారాష్ట్రకు వెళ్లుతున్నారు, అలాగే మహారాష్ట్ర నుంచి వందలకొలది ప్రజలు సైకిళ్లపై మూటలు కట్టుకుని మన ఆంధ్ర ప్రదేశ్‌కు వస్తున్నారు. ఎందుకు ఇలా వస్తున్నారో నాకు అర్థం కాలేదు. అర్థం కాక వారిని అడగ్గా, వాళ్లన్నది ఏమిటంటే, మహారాష్ట్రలో ఫుడ్‌గ్రైన్స్ తక్కువగా లభ్యమౌతున్న మూలాసే, ఆంధ్ర ప్రదేశ్ నుంచి అక్కడకు స్మగ్లింగ్ అవుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో ఫర్టిలైజర్‌కు డిమాండ్ ఎక్కువగా వుంది. మహారాష్ట్రలో ఫర్టిలైజర్‌ను అక్కడి రైతులు ఎక్కువగా వాడరు. అందుకని ఇక్కడకు ఫర్టిలైజర్ స్మగ్లింగ్ అవుతుంది. అలాగే Inter-State smuggling అనేక రకాలుగా జరుగుతుంది కాబట్టి మనం దాన్ని కంట్రోల్ చేయడం కూడా కష్టం. కానీ, floating Black-marketing ను మాత్రం మనం కొంచెం కంట్రోల్ చేయడానికి ఆస్కారం వుంది. కాబట్టి ప్రభుత్వం ఆ విషయంలో అక్రమాలకు పాల్పడే వారిని పట్టుకుని appropriate punishments ఇచ్చి, దాన్ని అరికట్టడం ఒకటే మార్గం.

రెండవది - "Educate the Consumers on the nature of Food-grains of Super-fine quality" ఇది అనవసరమండి. సూపర్‌ఫైన్ లేదా ముతక బియ్యం అనేది న్యూట్రిషన్ ప్రకారం చూస్తే రెండు ఒకటే. ఇంకా చెప్పాలంటే, ముతక బియ్యంలో బెటర్ న్యూట్రిషన్ వుంది ఈ సూపర్‌ఫైన్ బియ్యం కంటేను. In fact, నేను గతంలో National Institute of Nutrition లో ఒక మీటింగ్ పెట్టాను. ఏమిటంటే, గవర్నమెంట్ మూడు రూపాయలకు కిలో బియ్యం ఇస్తుంటే, ఇది సరైన పాలసీనా కాదా అంటే మా కంక్లూజన్ ఏమిటంటే, సరైన పాలసీ కాదనేది. ఎందుచేతనంటే, rice on the nutrition లేదండి. మనం balanced food కోసం అన్నివర్గాల ప్రజలను కేవలం రైస్ అంటే మాత్రం, న్యూట్రి షన్, అందుకే మనకు బ్లెడ్‌ప్రెషర్స్ తరువాత సుగర్‌లాంటి అన్ని ప్రాబ్లమ్స్ వస్తున్నాయని పేపర్లల్లో మనం చదువుతున్నాం. నిన్న పేపర్లల్లో వచ్చిందేమిటంటే, ముఖ్యమంత్రిగారు ముతక బియ్యం, గుత్తొంకాయ తింటున్నారు, కాబట్టి అందరూ వాటినే తినాలనేటటువంటి వార్తలు వచ్చాయి. దాన్ని నేను చాలా సపోర్ట్ చేస్తున్నాను ఎందుచేతనంటే, సూపర్ ఫైన్ రైస్‌లో పెద్దగా న్యూట్రిషన్ లేదండి. నేను వైస్ ఛాన్సలర్‌గా వున్న రోజుల్లో, మేము సోనా మసూరి బియ్యం గురించి చాలా పరిశోధనలు చేశాం. దానికి, మిగితా వెరైటీస్ అయిన ఐ.ఆర్. 8 అని, 20 అని, 36 అని, వీటినన్నింటిని మేము రిలీజ్ చేశాం. మొన్న మార్టూర్ సెంటర్ నుంచి విజేత అని, కాటన్ సన్నాలని వచ్చాయి. వాటికి, వీటికి పది బస్తాలు దిగుబడిలో తేడా వుంది. మన సోనా మసూరి బియ్యం ఇరవై ఐదు బస్తాలుంటే, అవి ముప్పై ఐదు, నలభై బస్తాల దాకా దిగుబడిలో వ్యత్యాసం వుంటుంది. ఆ విధంగా వుంటే, ఏ రైతు సాక్రిఫైజ్ చేస్తాడు. సాక్రిఫైజ్ చేయడు. అట్లాగ, మాకు ఇదే కావాలంటే కుదరదు. రైతులకు నష్టం కల్గుతుంది. అది కూడా మనం కొంచెం మనసున పెట్టుకుని నడచుకోవాల్సి వుంటుంది. ముతక బియ్యం తిన్నా ఒకటే, సూపర్‌ఫైన్ బియ్యం తిన్నా ఒకటే, పెద్ద తేడా లేదు. ఏ బియ్యం తిన్నప్పటికి ఒకటే న్యూట్రిషన్ కాబట్టి, ఆ విషయంలో మనం అందరిని ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరం వుంది. తరువాత, మూడవది, "Encourage Production" ఈ టైమ్‌లో మనం బాగా చూడవలసింది ఏమిటంటే, ఏ రకం బియ్యమైనా shortage లేకుండా వుండడం. తరువాత, "Study the Market regularly", so that the producer gets the appropriate price and the Consumer is protected. ఇది గవర్నమెంట్ పని. ప్రొడెక్షన్‌ను ఇంక్రీజ్ చేయాలి మనం. కానీ, ఇప్పుడు ప్రొడ్యూస్ చేయడానికే మనకు చోటులేకుండా వుంది.

నా తోటి సభ్యులకు నేను సవినయంగా చెప్పేదేమిటంటే, history లో ఎప్పుడూ డైల్యూట్ కాను. 558 లక్షల టన్నుల ఫుడ్ గ్రైన్స్ మన బఫర్‌స్టాక్‌లో వున్నాయి. చరిత్రలో ఎప్పుడూ అలా జరుగలేదు. అడ్మినిస్ట్రేటివ్

ప్రాబ్లమ్స్ వల్ల వాటిని ప్రభుత్వం రిలీజ్ చేయలేదు. ఇప్పుడు మన ఆంధ్ర ప్రదేశ్‌లో వాటిని స్టోర్ చేసుకోలేకపోతున్నాం. ఉదాహరణకు తాడేపల్లిగూడెం, నల్లగొండ వంటి ప్రాంతాలకు ఎక్కడికి వెళ్లినాగానీ, వేలకొలది అక్రమ నిల్వలు వున్న ఆహారధాన్యాలు బయటపడ్డాయి. పంజాబ్ రాష్ట్రంలో కూడా మొన్న పదహేను లక్షల టన్నుల గోధుమలు అక్రమంగా నిల్వ చేసినట్టుగా పేపర్లల్లో వార్తలొచ్చాయి. మనం వున్నవాటిని ప్రొటెక్ట్ చేసుకోలేకపోతున్నాం. ఇంక్రీజ్‌చేస్తే ఏమి లాభమండి. అందువలన, ఆ విషయాన్ని కూడా మనం మనసున పెట్టుకోవాలి. అందుకని, వీటిని షార్ట్‌టర్మ్ క్రింద మనం చూసుకుని అన్ని ఎఫర్ట్స్ చేయవచ్చు. ఇంకోటి లాంగ్‌టర్మ్‌లో మనం ఏమి చేయాలి, ఇదేమో కంజ్యూమర్ మార్కెట్ అయిపోయింది. కంజూమర్ డిమాండ్ ప్రకారం మనం కూడా ప్రొడ్యూస్ చేయాలన్నది చాలా ఇంపార్టెంట్. ఒకసారి చూసిన సంఘటన నాకు బాగా గుర్తు వుంది. నేను ఇజ్రాయిల్ దేశంలో పర్యటించిన సందర్భంలో జరిగినది. అక్కడి వ్యవసాయం తదితర విషయాలను చూడడానికి వెళ్లినప్పుడు, అక్కడి ఒక రైతు చెప్పిన మాటలు నా మనసున వుండిపోయాయి. ఏమిటంటే, "Dr. Rao, before you plan production of any commodity, study the market. If you don't study the market and produce, you *produce and perish*". మార్కెట్ ప్రకారం, నువ్వేమో ప్రొడ్యూస్ చేసుకోవాలి, అంతేగానీ బ్లైండ్‌గా ప్రొడ్యూస్ చేయకూడదు. అందుకని, డి.పి.టి.గురించి మన సైంటిస్ట్‌లకు చెబుతున్నాను. దాన్ని పొట్టి వంగడం క్రింద తయారు చేసి, కొంతకాలం అలా వుంచి, నాలుగు సంవత్సరాల్లో నాలుగు వెరైటీలను మనం తయారు చేసుకోవచ్చు. ఒక మిషన్‌మోడ్ క్రింద మనం తయారు చేసుకుంటే, మనం కంజూమర్‌ను కూడా ఒక ఫైన్ రైస్ క్రింద తయారు చేసుకోవచ్చు. అది లాంగ్ టర్మ్. తరువాతదేమో, ప్లానింగ్, క్రాపింగ్ సిస్టమ్స్. మన కంజ్యూమర్ క్రాప్ వున్న విధంగా క్రాపింగ్ సిస్టమ్సనన్నింటిని పాపులరైజ్ చేయాలి. ఉదాహరణకు, అనంతపురం జిల్లాలో మేము వేరుశనగ పంటకు ఆల్టర్‌నేటివ్‌గా ఏదైనా వేరే పంట వుందా అని ఎంతో స్టడి చేశాం. మాకు ఏమి కనిపించలేదు. ఎందుకంటే, Ananthapur District is the biggest groundnut producing district not only in India, but in the whole World. అంత ఏరియా ప్రపంచంలో మరెక్కడా లేదండి. అందుకని, దానికి ఆల్టర్‌నేటివ్ ఎక్కడా లేదు. ఇంకొకటి, పప్పులు, నూనెలు చాలా తక్కువగా వున్నాయని చెప్పి ప్రతివాళ్లు కంప్లైంట్ చేస్తున్నారు. దీని గురించి కూడా మేము చాలా తప్పు పని చేశామండి. పప్పులో మేము ఫెయిల్ అయ్యామండి. పప్పులో గత ఏడు సంవత్సరాల నుంచి పదహేను మిలియన్ టన్నుల కంటే క్రాస్ చేయలేకపోయాం. కానీ, per capita availability, పప్పులో it has come down from 74 gms to 24 gms, now. Therefore, the vegetarian country like India will have to produce more pulses. దాని కోసం మనం చాలా ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకోసం నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశాను. చేసి కూడా మూడు సంవత్సరాలు అయిపోయింది. ఉదాహరణకు సోయాబిన్ పంటను మనం చాలా ఎక్కువగా పండిస్తున్నాం. సోయాబిన్ ఉత్పత్తిలో మన దేశం ప్రపంచంలోనే నాల్గవ స్థానంలో వున్నది. ఏమిచేస్తున్నామంటే, సోయాబిన్‌లో ఆయిల్‌ను తీసిన తరువాత, defected flour is exported to feed pigs and cattle in foreign countries. అందులో వున్నది 55 to 58% ప్రొటీన్స్. పప్పులో వున్నది 29 to 30% ప్రొటీన్స్. అంటే, మనం తినే మినపప్పుగానీ, పెసరపప్పుగానీ, కందిపప్పుగానీ, అందుల్లో వున్న ప్రొటీన్స్ కంటే డబుల్ వుంది defacted Soyabeanలో. దాన్నేమో మనం పందులు, కోళ్లకు ఆహారం కోసం ఎక్స్‌పోర్ట్ చేస్తున్నాం. నేననేమిదేమిటంటే, you re-cycle it. నేను ఆ విషయం గురించి ప్లానింగ్ కమీషన్‌కు కూడా వ్రాసాను. Recycle that one, so that Protein will be made available in the country. తరువాత ఆయిల్స్ విషయంలో కూడా మేము సక్సీడ్ అయ్యాం. When I was Head of the Prime Minister's Technology Mission. కానీ, ఇప్పుడేమైందంటే, మనకు డిమాండ్ ఎక్కువైపోయింది. ఇన్నాళ్లు three K.Gs. per capita consumption per year. Now that rose to 13 K.G.s. అంటే, మనకు జేబులో డబ్బు ఎక్కువగా వుంటే, మనం ఎక్కువ నూనెను కొని ఖర్చుచేస్తున్నాం. It is oriented for more consumption.

మ.1.00

దీనిని డబుల్, ట్రిపుల్ చేయవలసిన అవసరముంది. అందుకని నేను రఘువీరారెడ్డిగారికి, శరద్‌పవార్‌గారికి చెప్పడం జరిగింది. Two million hector of oil palms ను దేశంలో తీసుకురాగలిగితే 90% of the import can be controlled. ఒక హెక్టారుకు 6 టన్నులు, 7 టన్నులు, 11 టన్నుల పామాయిల్ పండుతున్నది. whereas our best groundnut crop can give 1 Tonn oil per hector. అంత తేడా ఉంటుంది. కాబట్టి, మన స్ట్రాటజీ మారాలి.

'Discourage Imports" - అనేది మరొక విషయం. నేను, స్వామినాథన్‌గారు చెప్పిందేమంటే importing Agricultural products is like importing agricultural employment. ఎందుకంటే మన దేశంలో అరవై శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. మనం ఎంతసేపు అగ్రికల్చరల్ ప్రొడక్ట్స్‌ను ఇంపోర్ట్ చేసుకోకూడదని మేము చెబుతున్నాను. కానీ, అవసరాన్ని బట్టి ఇంపోర్టు చేస్తున్నారు. చివరిగా సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులను, నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమును ఉపయోగించుకొని మనం కావలసిన కాయగూరలు, పప్పులు వంటి అవసరమైన సరుకులు పండించుకుంటే బాగుంటుంది. లాంగ్‌టర్మ్, షార్ట్‌టర్మ్ స్ట్రాటజీస్ వల్ల ధరలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితులలో వాటిగురించి ప్లాన్ చేసుకుంటే బాగుంటుందని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ జె. కృష్ణారావు (ఆహార, పౌరసరఫరాల శాఖామంత్రి): నిత్యావసర వస్తువుల ధరల గురించి చర్చ జరుగుతున్నది. ధరల పెరుగుదలకు సంబంధించి.....

<u>సభా కార్యక్రమము</u>

**<u>i) శాసనపరిషత్తు సభ్యుల విధులు, బాధ్యతలు, ప్రోటోకాల్‌పై లఘుచర్చను 28.8.09 న కొనసాగించడం గురించి</u>**

(గౌరవ ముఖ్యమంత్రిగారు సభలోకి రాగానే ప్రతిపక్ష సభ్యులు ఎమ్ఎల్‌సీల ప్రివిలేజెస్‌పై చర్చ జరిగాలని కోరారు.)

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి (ముఖ్యమంత్రి) : అధ్యక్షా, ధరల పెరుగుదల గురించి మాట్లాడుతున్నప్పుడు అది పక్కన పెట్టి ప్రివిలేజెస్‌కు వెళ్లడం బాగుండదేమో. ఎల్లుండి దానిపైన చర్చించుకుందాము. This is very important subject concerning people, whereas, privileges concern us. మన ప్రివిలేజెస్ మనకు సంబంధించినవి. కాబట్టి దీనిపై ఎల్లుండి చర్చిద్దాము. My suggestion is, let us continue with the discussions on price rise.

**<u>ii) టీచర్ల ప్రమోషన్ల విషయంలో ఆదేశాలు జారీ చేయకపోవడం గురించి</u>**

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, గతంలో జూనియర్ లెక్చరర్ల ప్రమోషన్ల విషయంలో 50:50 ఉండేది. టీచర్ల ప్రమోషన్ల విషయమై ఆర్డర్ ఇంతవరకూ ఇవ్వలేదు. అబేయన్స్ పెట్టారు. గత ఏడాదినుండి ప్రమోషన్లు రావడం లేదు.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : ఆ జీవోను గౌరవ ముఖ్యమంత్రిగారు అబేయన్స్‌లో పెట్టారని సభదృష్టికి తీసుకువచ్చారు. ఆ ఫైల్ ఇంకా కింద ఆఫీసర్లకు సర్క్యులేట్ అవలేదు. ఈరోజు సాయంత్రం 3.00గంటలకు అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసుకున్నాము.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులనుండి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మీరు టీచర్లు కొద్దిగా ఓపిక ఉండాలి. మినిస్టరు గారు చెప్పేది వినండి.

శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావు : సాయంత్రం మూడుగంటలకు మీటింగ్ పెట్టుకున్నాము. అబేయన్స్ ఆర్డర్స్ ఇంప్లిమెంట్ చేస్తాము, ముఖ్యమంత్రిగారి ఆదేశాలను ఇంప్లిమెంట్ చేస్తాము.

MR. CHAIRMAN : (addressing Members from Teachers' Constituency) Finally, you got your point....

Sri B. MOHAN REDDY : Thank you Sir,

(Interruptions)

MR. CHAIRMAN: Please allow the discussions on price rise to go on. You already got your point.

**<u>లఘుచర్చ (కొనసాగింపు)</u>**

**<u>నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై చర్చకు ఆహార, పౌరసరఫరాల మంత్రి సమాధానం</u>**

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, గత కొద్దికాలం నుండి పెరుగుతున్న ధరలపై చర్చ జరుగుతున్నది. అన్ని నిత్యావసర వస్తువులలో అన్ని వస్తువుల ధరలు పెరిగిన మాట వాస్తవం కాదు. ప్రధానంగా ప్రిఫర్డ్ రైస్ యొక్క ధర పెరిగిన మాట వాస్తవము. కందిపప్పు విషయంలో కూడా ధర కొంత పెరిగిన మాట వాస్తవము. గత సంవత్సరం, ఈ సంవత్సరం పోల్చి చూసుకున్నప్పుడు కందిపప్పు గత సంవత్సరరలో రూ. 41 లు ఉంటే, ఈ సంవత్సరం రూ.74, రూ.75లు ఉన్నది. గ్రీన్‌గ్రామ్ తీసుకుంటే గతంలో రూ.43 లు ఉంటే ఇప్పుడు రూ.58లు ఉన్నది. శనగపప్పు గతంలో రూ. 36.75 పై. ఉంటే ఈ సంవత్సరం రూ.34లు ఉన్నది. అట్లాగే నూనెకు సంబంధించి వేరుశనగ నూనె గత సంవత్సరం రూ. 74లు ఉంటే ఈ సంవత్సరం రూ. 63లు ఉన్నది. అంటే 14 శాతం తగ్గింది. సన్‌ఫ్లవర్ అయిల్ గత సంవత్సరం రూ. 77లు ఉంటే ఈ సంవత్సరం రూ 54లు ఉన్నది. అంటే ముప్పైశాతం ధర తగ్గింది. పామోలివ్ ఆయిల్ గత సంవత్సరం రూ. 55లు ఉంటే ఈ సంవత్సరం రూ. 40.70పైసలు ఉన్నది. ధరల పెరుగుదల అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి మాత్రమే కాదు, దేశం యావత్తు ఇదే పరిస్థితి ఉన్నది. దానికి రకరకాల కారణాలు ఉన్నాయి. కూరగాయల విషయానికి వస్తే మన రాష్ట్రంలో టమాట కిలో రూ. 9, రూ. 10లు ఉంటే గుజరాత్‌లో కిలో రూ. 9లు ఉన్నది. హర్యానా రాష్ట్రంలో రూ.15లు, మహారాష్ట్రలో పది రూపాయలు, పంజాబ్‌లో రూ.20లు, రాజస్థాన్‌లో రూ.13లు, ఉత్తరప్రదేశ్‌లో రూ.19లు వివిధ రాష్ట్రాలలో ఇంకా ఇంతకంటే ధరలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన విషయం కాదు. ఇందుకు రకరకాల కారణాలున్నాయి. ముఖ్యంగా ప్రిఫర్డ్ వెరైటీ రైస్ కు సంబంధించి కేవలం హోర్డింగ్స్‌వల్లనే ధరపెరుగుతున్నదనే విషయం కరక్ట్ కాదు. It is only one of factors, among many other factors.

ఒకవైపు ధాన్యాల నిల్వలు విపరీతంగా ఉన్నాయి, గోడౌన్స్‌లో పెట్టుకోడానికి స్థలం ఉండడంలేదని పత్రికలలో వస్తున్నాయి. రెండోవైపు ధరలు పెరుగుతున్నాయి. ఇక్కడ మనం ఈ తేడాను అర్థం చేసుకోవాలి. ప్రిఫర్డ్ రైస్‌కు ఈ పరిస్థితి ఉన్నది. ఇతర రకాలకు సంబంధించి ముడి బియ్యం, కామన్ రైస్ ఉన్నాయి. రూ. 14, రూ. 15లకు కొనే పరిస్థితి లేదు. మన రాష్ట్రంలో, దేశం యావత్తు ఈ రకాలకు సంబంధించి విపరీతమైన నిల్వలు ఉన్నాయి. పెద్దలు శ్రీ రావుగారు చెప్పినట్లు ఈ సంవత్సరం మనకు కరవు వచ్చినా కూడా we have got sufficient buffer stocks. మనం ఆందోళన పడవలసిన అవసరం లేదు.

మ. 1.10

ఈనాడు మిల్లర్లు మా స్టాక్స్ వెళ్లడం లేదు కాబట్టి ఫుడ్ కార్పొరేషన్ ద్వారా మాకు పర్మిషన్ ఇప్పించండని అంటున్నారు. రైతులదగ్గర కొన్నవాళ్లకు కూడా స్టాక్స్ మూవ్ అవ్వని కారణంగా కొంత ఇబ్బంది కలుగుతోంది. ఇంకా రెండు మాసాలలో ఖరీఫ్ పంట వస్తోంది. ప్రస్తుతం సఫిషియంట్ స్టాక్స్ ఉన్నాయి, కానీ కొనడం లేదు. ఇది వాస్తవ పరిస్థితి. కారణమేమిటంటే మన రాష్ట్రంలో ప్రిఫర్డ్ రైస్‌కు సంబంధించి 215 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండితే అందులో సూపర్ ఫైన్‌కు సంబంధించి కేవలం అరవై లక్షల నలభైనాలుగు వేలు. అంటే ఇది 27% వస్తోంది. సుమారుగా 70-75 శాతం కామన్ వెరైటీ ఉంటే ప్రిఫర్డ్ వెరైటీ 25 శాతం ఉంది. అయితే డిమాండ్ ఈ ప్రపోర్షన్‌లో లేదు. దయచేసి రాజకీయాలను పక్కనపెట్టి వాస్తవాలను అంగీకరించాలి. అసలీ పరిస్థితి ఎందుకు వచ్చింది. ప్రిఫర్డ్ వెరైటీకి డిమాండ్ ఎక్కువ ఉన్నది. ప్రొడక్షన్ తగ్గలేదు. అది కాన్‌స్టంట్‌గా ఉన్నది. ప్రొడక్షన్ కొద్దిగా పెరిగినా కూడా ధర ఎందుకు పెరిగిందంటే డిమాండ్ పెరిగింది కాబట్టి. ఎకనామిక్స్‌లో సప్లై అండ్ డిమాండ్ విషయంలో డిమాండ్ పెరిగితే ఆటోమాటిక్‌గా ధరలు పెరుగుతాయి. ప్రిఫర్డ్ వెరైటీ అయిదు మాసాల పంట. అట్లాగే ప్రొడక్షన్‌కు సంబంధించి ఒక ఎకరానికి కామన్ వెరైటీకి సంబంధించి 30, 33 క్వింటాళ్లు వస్తే, ప్రిఫర్డ్ వెరైటీకి సంబంధించి కేవలం 20,22 క్వింటాళ్ల ప్రొడక్షన్ ఉంటుంది. ఒక మాసం అధికంగా పడుతుంది, ప్రొడక్షన్ తగ్గుతుంది. ఒకవేళ ఈ పరిస్థితిని అధిగమించాలి అంటే ప్రొడక్షన్‌ను పెంచాలి. సంవత్సరానికి రెండు కోట్ల జనాభా పెరుగుతోంది. ప్రొడక్షన్ పెంచుదామంటే దాని ఇంపాక్ట్ అన్నిటిపై పడుతున్నది. What would be the net result? Everybody has to suffer again and we have to bank on Imports. ఆ పరిస్థితి రాకుండా ఉండడం కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నది. ఇది తప్ప వేరే కారణమంటూ లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు, ప్రొఫెసర్ రావుగారు చెప్పినట్లు ఏరకమైన బియ్యంలోనైనా సరే కామన్‌గా ప్రోటీన్లు, న్యూట్రిషియన్లు వంటివి ఉంటాయి. దీనిపై గౌరవ సభ్యులు చెప్పిన సలహాలను తప్పకుండా పాటిస్తాము.

(అంతరాయం)

కొంచెం సమయమిస్తే సభ్యులు సంతృప్తి చెందేలా వారుఅడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిస్తాను.

శ్రీ దాడి వీరభద్రరావు : మమ్మల్ని సంతృప్తి పరచడం కాదు, ధరలు తగ్గించి ముందు ప్రజలను సంతృప్తి పరచండి.

శ్రీ జె. కృష్ణారావు : ఇటువంటి పరిస్థితి వచ్చినప్పుడు మా ప్రభుత్వం రాకముందు గత ప్రభుత్వం వారు ఏమి చేశారో సలహా ఇస్తే, మేము చేసిన వాటికంటే అవి బాగున్నాయనిపిస్తే వాటిని మేము తప్పకుండా

స్వీకరిస్తాము. Definitely, we don't mind or hesitate to implement. రైస్‌కు సంబంధించి 1999 సంవత్సరంలో ఎమ్ఎస్‌పి ప్రైస్ రూ.470 ఉన్నప్పుడు మార్కెట్‌లో కిలో రూ.14.28 పై. ఉండేది. 2002లో రూ.560 సపోర్టు ప్రైస్ ఉన్నప్పుడు కిలో రూ.15.80 ఉండేది. ఈనాడు రూ.980 లు ఉంటే కిలో రూ. 30,35 లు ఉన్నది. ఇది నేను ఇచ్చినదికాదు, గత పది సంవత్సరాలుగా ఉన్న రికార్డు. డిమాండ్ సప్లై తేడా ఉన్నప్పుడు ఈ ధరలు పెరగడమనేది వాస్తవం . ఇది ప్రభుత్వం చేసిన పని కాదు. ఇటువంటి పరిస్థితి వచ్చినప్పుడు సొల్యూషన్ ఆలోచిద్దాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మీరు సమర్థించుకుంటున్నారు.

శ్రీ జె. కృష్ణారావు : సమర్థించుకోవడం కాదు, ఉన్న పరిస్థితిని వివరిస్తున్నాను. You can contradict by giving your figures. అట్లాగే ఒకప్పుడు గత నాలుగైదు సంవత్సరాల క్రితం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రొక్యూర్ చేసే ప్యాడీలో ప్రిఫర్డ్ రైస్ వచ్చేవి. రేషన్ షాపులద్వారా వివిధ రకాల బియ్యం అందుబాటులోకి వచ్చేవి. ఈనాడు ఎమ్ఎస్‌పి కంటే రైతాంగానికి అధికంగా ధర వస్తోంది కాబట్టి మనకు ఈ వెరైటీ ఇప్పుడు రావడం లేదు. డిమాండ్ అనేది ఖచ్చితంగా పెరిగిందనేది మనకు దీనిద్వారా తెలుస్తోంది. ప్రొడక్షన్ పెరిగింది, దానిని బట్టి డిమాండ్ మరింతగా పెరిగింది. పెరగడానికి కారణాలు ఏమిటో గౌరవ సభ్యులకు తెలుసు. ప్రభుత్వం టేకప్ చేసినటువంటి సోషల్ యాక్టివిటీస్, డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ వంటివి ఇందుకు కారణమవ్వచ్చు. ఒక వ్యక్తి యొక్క ఆదాయం, ఖర్చులు కూడా కొన్ని కోణాలలో పెరిగి ఉండవచ్చు. Conversion of the people. If more percentage of people are converted, we have to welcome it....

శ్రీ దాడి వీరభద్రరావు : పర్‌కాపిటా కన్‌జమ్‌షన్ ఆఫ్ రైస్ గతంలో కంటే ఇప్పుడు తగ్గింది. డిమాండ్ పెరిగి ఉండవచ్చు కానీ కన్‌జంప్షన్ తగ్గింది. దానిని కూడా ఎగ్జామిన్ చెయ్యండి.

శ్రీ జె. కృష్ణారావు : రైతు ఒక ఎకరం పండించాలంటే దున్నడం, విత్తనాలు, ఎలక్ట్రిసిటీ వంటివి అన్నీ కలిపి ఎకరానికి రెండువేలు, మూడువేలు ఖర్చయ్యేది. ఈనాడు పంట పండిన అనంతరం కేవలం కోసిన తరువాత నూర్పిడి చేసి కుప్ప వేయడానికే ఎకరానికి మూడువేలు ఖర్చవుతున్నది. ఇన్‌పుట్ కాస్ట్ పెరిగింది. ఎమ్ఎస్‌పి పెరిగింది, డిమాండ్ పెరిగిందనే వాస్తవాన్ని అర్థం చేసుకోమని చెబుతున్నాను. ఇది రైస్‌కు సంబంధించిన విషయం.

మ.1.20

అట్లాగే రెడ్‌గ్రామ్‌కు సంబంధించి ధరలు పెరిగిన మాట వాస్తవం. దానికి కారణం గత 20, 25 సంవత్సరాలుగా దేశం మొత్తం మీద కంది పప్పు ఉత్పత్తి నిలకడగా ఉంది. అదే ప్యాడీ గాని , ఇతర ధాన్యాలకు సంబంధించి గాని 200, º300 శాతం ఉత్పత్తి పెరిగింది. అయితే ఇతర పప్పు ధాన్యాలు ముఖ్యంగా రెడ్‌గ్రామ్‌కు సంబంధించి ఉత్పత్తి మెరుగు కాలేదు. మన దేశ అవసరాలకు 30 లక్షల టన్నులు కావలసి వస్తే, ఉత్పత్తి అవుతున్నది 20 లక్షల టన్నులు మాత్రమే. So, almost 30%, we are banking on imports.అది వియత్నాం కావొచ్చు, మలేషియా, బర్మా కావొచ్చు. ˘నిషి యొక్క సగటు అవసరాల్ని దృష్టిలో పెట్టుకుంటే. మన రాష్ట్రానికి సంబంధించి 4 లక్షల 50 వేల టన్నులు అవసరం. కాని మన రాష్ట్రంలో గత సంవత్సరం ఉత్పత్తి అయింది కేవలం రెండు లక్షల టన్నులు మాత్రమే. అంటే మన రాష్ట్రంలోనే 50 శాతం ఉత్పత్తి షార్టేజ్ ఉంది. ఆ మేరకు మనం ఇంపోర్ట్ చేసుకుంటున్నాము ఇతర రాష్ట్రాల నుండి కాని, ఇతర దేశాల నుండి కాని. కందిపప్పుకు సంబంధించి మన

రాష్ట్రంలోనే కాదు, ప్రతి రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉంది. మీరొక విషయాన్ని అప్రిసియేట్ చేయాలి. క్రిటిసైజ్ చేయడం పక్కన పెట్టండి. ఎందుకంటే రెండు లక్షల టన్నుల ప్రొడక్షన్ ఉంటే, లక్షా ఏభై వేల మె.ట. పప్పును వచ్చే డిసెంబరు దాకా కిలో రూ.55 లు చొప్పున సరఫరా చేసే పరిస్థితి ఉంది. కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, తమిళనాడును చూసి నేర్చుకోవాలన్నారు. పిడిఎస్ ద్వారా కిలో రూ.55 చొప్పున సరఫరా చేసేందుకు ఇంకా రెండు నెలల వరకు సరిపడ స్టాక్ ఉంది. పోయిన నెల వరకు మనం ప్రతి రేషన్‌కార్డు మీద కిలో కందిపప్పు ఇచ్చేవాళ్లం, ఇప్పుడు అర కిలో ఇస్తున్నాం. విదేశాల నుండి ఇంపోర్ట్ చేసుకోనే 50 వేల మె.ట.ల్లో 25 వేల మె.ట.లకు ఆర్డర్ ప్లేస్ చేస్తే, The Government of India Organizations are unable to supply and still our indent is pending with them. కాని అదే తమిళనాడులో రూ.89 ల చొప్పున కొనుగోలు చేశారు. అంటే మన ప్రొడక్షన్ రెండు లక్షల టన్నుల వరకు ఉండి, లక్షా ఏభై వేల టన్నుల వరకు కందిపప్పును మనం కొని, పిడిఎస్‌ల ద్వారా రెండు కోట్ల మూడు లక్షల రేషన్‌కార్డు దారులకు కిలో చొప్పున సప్లయ్ చేయడం జరిగింది. ఈ విధంగా దేశంలో ఏ రాష్ట్రంలో అయినా జరిగిందా? చాలా మంది సభ్యులు మాట్లాడుతూ మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ క్రియేట్ చేయమన్నారు. మన గవర్నమెంట్ ఇంటర్‌వీన్ అయిన తర్వాతనే, ఇతర రాష్ట్రాల నుండి కొని, సబ్సిడీ ఇచ్చి, మన రేషన్ షాపుల ద్వారా సప్లయ్ చేస్తున్నాము. Is it not market intervention? ఫండ్ అంటే కాన్‌స్టాంట్‌గా ఉంటుంది. కాని మనం ఇక్కడ సబ్సిడీ ఇచ్చి సప్లయ్ చేస్తున్నాం. ఏ రాష్ట్రంలో కూడా లేదు. రెండు కోట్ల మూడు లక్షల కార్డుదారులకు అంటే మన జనాభాలో దాదాపుగా తొంభై శాతం జనాభాకు, నార్మల్‌గా కుటుంబంలో నల్గురు సభ్యులుంటారు, we require about 2 Kg per month and that is the calculation as per Government records. ఇంత పెద్ద ఎత్తున సప్లయ్ చేస్తున్నాము. అయినా కూడా, మనకు ఈ సమస్య ఉంది. ఒక వైపు మనం ఏమంటున్నాం --కంట్రోల్ చేయడం లేదని. మనం కొన్ని చర్యలు తీసుకుంటున్నాము. దానివల్ల కొన్ని లాభాలు ఉన్నాయి, కొన్ని నష్టాలు ఉన్నాయి. మన దగ్గర Stock Control Order ఇంప్లిమెంట్ చేస్తున్నాము. అదే మహరాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో దాన్ని ఇంప్లిమెంట్ చేయడం లేదు. So, they are storing more there. ఈ డిస్కషన్ కూడా జరిగింది. అంటే దీని వల్ల కొన్ని సమస్యలున్నాయి. అందుకే షార్ట్ టర్మ్ మెజర్స్ కింద ఈ సమస్యను అధిగమించడం కోసం వీలైనంత ఎక్కువగా కందిపప్పును మనం ఇతర రాష్ట్రాల నుండి, ఇతర దేశాల నుండి కొని సరఫరా చేసే కార్యక్రమం చేస్తున్నాం. దీనికి అదనంగా, పెద్దలు చెప్పినట్లుగా పప్పు ధాన్యాల్లో న్యూట్రియంట్ వాల్యూస్ ఎక్కువగా ఉంటాయి కాబట్టి, ఆ విలువల్ని తగ్గించకుండా, సరఫరా చేసే అర కిలో కందిపప్పును ఏ మాత్రం తగ్గించకుండా, శనగలు, బఠాణి వంటి ఇతర పప్పు ధాన్యాలను రేషనుషాపుల ద్వారా కిలో రూ. 20 లు చొప్పున అమ్మడానికి చర్యలు తీసుకుంటున్నాము. వాటిని హాస్టళ్లకు కూడా సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. బెంగాల్ గ్రామ్‌ను రూ.30 లు చొప్పున ప్రజలకు కావలసిన న్యూట్రియంట్ వాల్యూస్ తగ్గించకుండా సప్లయ్ చేయడం జరుగుతోంది. We are taking all these steps. ఇవన్నీ షార్ట్ టర్మ్ మెజర్స్. లాంగ్ టర్మ్ మెజర్స్‌కు సంబంధించి, గౌ.ముఖ్యమంత్రిగారు వ్యవసాయ శాఖ మంత్రితోనూ, వ్యవసాయ శాఖాధికారులతోనూ అనేకసార్లు సమావేశాలు నిర్వహించి, భవిష్యత్తులో ఇటువంటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. అందులో భాగంగానే ఆల్ ఇండియా లెవల్‌లో వరికి సంబంధించి మినిమమ్ సపోర్టు ప్రైజ్ గతంలో రెండు వేల రూ.లు ఉంటే, అది ఇప్పుడు రూ.2300 అయింది, దానికి యాడెడ్‌గా రాష్ట్ర ప్రభుత్వం మినిమమ్ సపోర్టు ప్రైజ్‌ను రూ. 3500 లకు పెంచడం జరిగింది. అంటే more or less, double the cost. These are all long term measures.

అధ్యక్షా, కంది పంట ఉత్పత్తిని పెంచవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం చేయవలసిన ఇంటర్ క్రాపింగ్ సిస్టమ్‌ను ప్రభుత్వం చేస్తుంది. అయితే ఈ సందర్భంగా మిమ్మల్నందర్నీ అభ్యర్థిస్తున్నాను. ఇక్కడ గాని,

శాసనసభలో గాని చాలా మంది సభ్యులకు పొలాలు, ల్యాండ్స్ ఉన్నాయి. మొత్తం 294 నియోజకవర్గాల్లో దాదాపు 25 వేల గ్రామాలున్నాయి. ఒక్కొక్క గ్రామంలో 30,40 ఎకరాల వరకు రేపు వచ్చే రబీలో కనుక బావుల కింద, చెరువుల కింద కంది పంటను పెంచగల్గితే మనకు దాదాపు నాలుగు లక్షల టన్నుల కందిపప్పు వస్తుంది. దాంతో మన రాష్ట్ర అవసరాలు తీరుతాయి.

శ్రీ దాడి వీరభద్రరావు : రబీలో టైమ్ చాలదు.

శ్రీ జె. కృష్ణారావు : బోర్ల కింద, బావుల కింద పంట వేసే అవకాశం ఉంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మీరు తీసుకుంటున్న చర్యలేమిటో చెప్పండి.

శ్రీ జె. కృష్ణారావు : ఇప్పుడు నేను చెప్పినవన్నీ చర్యలే. గౌ.సభ్యులు గమనించాలి. వంద కోట్ల రూ.ల సబ్సిడీ ఇచ్చి, రెండు కోట్ల రేషన్‌కార్డుదారులకు పప్పును సప్లయ్ చేయడం ప్రభుత్వం యొక్క ఇంటర్‌వెన్షన్ కాదంటారా? ఇంపోర్ట్ చేసుకోవడం చర్య కాదా? దేశంలోనే ఎక్కడా లేని విధంగా 90 శాతం సబ్సిడీపై కందిపప్పు సప్లయ్ చేస్తున్నాము. అదే విధంగా సపోర్టు ప్రైజ్‌ను రూ. 3500 లు చేశాము. ఇవన్నీ చర్యలు కావంటారా? తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లన్నీ చేస్తున్నాము. అయితే ప్రొడక్షన్‌కు, అవసరాలకు మధ్య కొంత గ్యాప్ ఉంది. దాన్ని ఫిలప్ చేసే కార్యక్రమం చేస్తున్నాము. అట్లాగే విజిలెన్స్ దాడుల గురించి గౌ.సభ్యులు చెప్పారు. ప్రొడక్షన్ పెంచే కార్యక్రమంతోపాటు, ఇంపోర్ట్ చేసుకుని సప్లయ్ చేసే కార్యక్రమాలతోపాటు, ఎక్కడయితే అక్రమ నిల్వలు ఉన్నాయో, వాటిని బయటకు తీయడం జరుగుతోంది. 2008 సంవత్సరంలో మొత్తం రూ.200 కోట్ల విలువైనటువంటి ధాన్యాన్ని సీజ్ చేస్తే, కేవలం గత నాలుగైదు నెలల్లో రూ.230 కోట్ల విలువ గల ధాన్యాన్ని సీజ్ చేయడం జరిగింది. సమస్య ఎక్కడ వస్తున్నది అంటే, సీజ్ చేసిన ధాన్యం మొత్తాన్ని మార్కెట్లోకి తీసుకుని రాలేకపోతున్నాము.

అదే విధంగా స్టాక్ లిమిట్స్‌కు సంబంధించి preferred rice విషయంలో గతంలో ఒక మిల్లరు

మ.1.30

వారి మిల్లింగ్ కెపాసిటీని బట్టి 10 శాతం వరకూ స్టోర్ చేసుకునే పరిస్థితి వుండేది. ఈ రోజు దానిని 5 శాతానికి తగ్గించాము. అదే కాకుండా ఈ రోజు మాగ్జిమమ్ సీలింగ్ పెట్టాము. గతంలో 9000 మె.ట. స్టోర్ చేసుకునే పరిస్థితి వుండేది. ఇప్పుడు మాగ్జిమమ్ 1800 మె.ట.లకు తగ్గించే కార్యక్రమం చేయడం జరిగింది.

ఇక కేసులకు సంబంధించి చూసినట్లయితే, కందిపప్పుకు సంబంధించి సుమారుగా 89, 90 కేసులను రిజిస్టర్ చేయడం జరిగింది. వాటిని కూడా బయట అమ్మించే కార్యక్రమం చేస్తున్నాము. ఇది కాకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి వ్రాయడం జరిగింది, ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని శరద్ పవార్ గారితో మాట్లాడడం కూడా జరిగింది.

మనకు 6 (ఎ) కేసుల ద్వారా వచ్చిన స్టాకులను రిలీజ్ చేయాలంటే సమస్య వస్తోంది. మరి వాటిని రిలాక్స్ చేయడమనుకోండి, లేక ఒక రేటును ఫిక్స్ చేసి డిస్ట్రిబ్యూట్ చేస్తే త్వరగా ప్రజలకు చేరుతుంది. కోర్టు ద్వారా నిర్ణయం చేయాలంటే, నెలల తరబడి, సంవత్సరాల తరబడి ఆగాలి. ఆ విధంగా ఆగకుండా, గవర్నమెంట్

లెవెల్‌లోనే సీజ్ చేసిన స్టాకులకు రేటు ఫిక్స్ చేసి, ఆ రేటు ప్రకారంగా సివిల్ సప్లయ్స్ కార్పొరేషను టేకోవర్ చేసి, పబ్లిక్‌కు డిస్ట్రిబ్యూట్ చేయడం కోసం కూడా ఫైల్‌ను రన్ చేస్తున్నాము. కాని మనకు అందుకు అధికారం లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి కాంకరెన్స్ కోసం ప్రయత్నిస్తున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మనకు పర్మిషన్ కాని, కాంకరెన్స్ కాని ఇచ్చినట్లయితే, ఫిక్స్డ్ రేటుకు అమ్మించే ఏర్పాటు చేస్తాము. ముఖ్యమంత్రి గారు కూడా సంబంధిత అధికారులను మంత్రులనూ పిలిచి మాట్లాడి, ఎక్కడైతే అధిక ధరలకు అమ్ముతున్నారో, వాటిని నియంత్రించడానికి మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో సెపరేటుగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు.

ఇందులో అధికారులను, వినియోగదారులను సభ్యులుగా చేస్తూ, మహిళలను కూడా ఇన్‌వాల్వ్ చేయడం జరుగుతోంది. ఆ విధంగా వారు బయట ఎక్కువ ధరలకు అమ్మకుండా చేస్తున్నారు. ఈ రకంగా ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమాలను ప్రభుత్వం చేస్తున్నది. మేము చేసే కార్యక్రమాలు, 1. ప్రొడక్షన్‌ను పెంచే కార్యక్రమం చేస్తున్నాము, 2. విజిలెన్స్ రెయిడ్ చేస్తున్నాము, 3. సపోర్ట్ ప్రైస్ ఇస్తున్నాము, 4. ప్రొడక్షన్‌కు కావలసిన ఇన్‌సెంటివ్స్ – అంటే ఫ్రీ పవర్ వంటివి – ఇస్తున్నాము.

తరువాత, ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో, 2.03 కోట్ల రేషన్ కార్డులకు సంబంధించి రూ.4000 కోట్ల సబ్సిడీ ఇచ్చి, ఈ దేశంలో కాని, ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా మనకున్న జనాభాలో సుమారుగా 90 శాతం పైన జనానికి, సుమారుగా 8 కోట్లకు పైన వుండే జనాభాకు కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. గతంలో ఏ ప్రభుత్వమూ చేయనటువంటి కార్యక్రమాన్ని చేస్తున్నాము. ఇవన్నీ మేము తీసుకుంటున్న చర్యలే. అవి మీకు కనిపించవు. పోనీ అవి సరిపోకపోతే మీరు సజెస్ట్ చేయండి.

గతంలో మార్కెట్‌లో కిలో బియ్యం రూ.6, రూ.8 లకు దొరికేటపుడు, కిలో రెండు రూపాయలకు బియ్యం ఇవ్వలేమని రు.5.50 లకు పెంచడం జరిగింది. కందిపప్పుకు సంబంధించి కూడా కందులు సపోర్ట్ ప్రైస్ రూ.800 వుంటే, మార్కెట్‌లో కందిపప్పు గత ప్రభుత్వ హయాంలో రూ.30/– లకు వెళ్లింది. ఆ విధంగా ఒకటి, ఒకటిన్నర సంవత్సరాలు వుంది. ఇప్పుడు మేము తీసుకున్న చర్యల గురించి అడుగుతున్నారు. గతంలో మీరు ఏమి చర్యలు తీసుకున్నారు ? రేషన్ షాపుల ద్వారా కందిపప్పు ఇచ్చారా ? గతంలో మీరు ఎన్నడైనా ఇంత పెద్దఎత్తున సబ్సిడీలు ఇచ్చి ప్రజలకు కందిపప్పు, నూనె, బియ్యం సరఫరా చేసారా ?

ఈ ప్రభుత్వం ఎవరు అవునన్నా, కాదన్నా, ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో అన్ని రకాలైన చర్యలనూ తీసుకుంటున్నది. ఏ స్కీమ్‌ను తీసుకున్నప్పటికీ, జనాభా మొత్తానికి వర్తించేలా అన్నీ సాచ్చురేషన్ పాయింట్‌కు వెళ్లడం జరుగుతోంది. ఇళ్లయినా, పెన్షన్లయినా, బియ్యమైనా, నూనైనా అన్నీ సరియైన ధరలకు ఇవ్వాలని కార్యక్రమాలను చేయడం జరుగుతోంది. మీరు మీ సూచనలను, సలహాలనూ చెప్పండి, వాటిని తప్పకుండా పాటిస్తాము. కాని మీరు పాలిటిక్స్ కోసం మాట్లాడకండి. ఈ ప్రభుత్వం లాంగ్ టెర్మ్ చర్యలు, షార్ట్ టెర్మ్ చర్యలూ తీసుకుంటున్నది. కొన్ని కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాము. We are not hesitating to implement.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, 2 కోట్ల కార్డులకు, ఒక్కొక్క కార్డుకు అర కిలో చొప్పున ఇస్తున్నట్లుగా చెప్పారు. అంటే కోటి కిలోలను ఇస్తున్నట్లు లెక్క. టోటల్‌గా ఎంత క్వాంటిటీని ఇప్పటి వరకూ ఇచ్చారు ?

రాష్ట్రంలోనే ఎక్కడా లేదని చెబుతున్నారు కదా, లేనపుడు ఎక్కడ నుంచి కొంటున్నారు, ఏ రేటుకి కొన్నారు ? అందులో సబ్సిడీ ఎంత ఇచ్చారు ?

రెండో విషయం రబీలో వేస్తామని అంటున్నారు. రబీలో వేయడానికి కావలసిన టైమ్ సరిపోదు. ఇది రైస్‌లాగ తక్కువ వెరైటీలో వేసుకునేది కాదు కాబట్టి పూర్తిగా ఖరీఫ్‌లో వేసుకునే పంట. మళ్లీ నెక్స్ట్ సీజన్‌లో వేసుకోవాలి తప్ప, రబీలో వస్తుందని ఆశ పడవద్దు. దీంట్లో ఆ విధమైన ఆశ పెట్టుకుంటే, ప్రభుత్వం డిజపాయింట్ అయ్యే పరిస్థితి వుంటుంది. కాబట్టి ఎక్కడ నుంచయినా తెప్పించుకుని స్టాకు పెట్టుకునే ప్రయత్నం చేయాలి.

తరువాత గతంలో సివిల్ సప్లయ్స్ మినిస్టర్ గారు ఈ హౌజ్‌లోనే అనౌన్స్ చేసారు. సీజ్ చేసిన రైస్ నిల్వలను డిస్ట్రిబ్యూషన్‌కు పంపించామని చెప్పారు. ఇప్పుడు ప్రభుత్వం చెబుతున్నదేమిటంటే, సీజ్ చేసిన రైస్ నిల్వలను డిస్ట్రిబ్యూషన్‌లో పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి కావాలని చెబుతున్నారు. అంటే, ఇదివరకు సీజ్ చేసింది ఒక్క బ్యాగ్ కూడా డిస్ట్రిబ్యూషన్‌లోకి వెళ్లలేదనేది కరెక్టేనా ? గతంలో మంత్రి గారు చెప్పిన దానికీ, ఇప్పుడు చెబుతున్న దానికీ కాంట్రాడిక్షన్ కనిపిస్తోంది. సీజ్డ్ స్టాక్స్ డిస్ట్రిబ్యూషన్‌కు పంపించారా ? పంపిస్తే ఎంత పంపించారు? పంపనట్లయితే ఎన్నాళ్లలోగా పంపిస్తారు ?

ఈ రోజు రైస్ ప్రొడక్షన్ మనకు కావలసిన మేరకు పెరగనప్పటికీ, కూడా డిమాండ్ పెరిగింది, కన్‌జంప్షన్ పెరిగింది. ఏది ఏమైనా మార్కెట్లో ప్రైసెస్ తగ్గాలనుకుంటే, గొడౌన్స్‌లో వుండే స్టాకులను బయటకు తియ్యాలి. మనం ఇంకా ఎక్కువగా ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. సూపర్‌ఫైన్ బియ్యం చెన్నై వెళ్లిపోతున్నాయి. చెన్నయ్ వెళ్లిపోకుండా మీరు ఏ విధంగా అరికడతారు, అందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను. మొత్తం మీద పప్పులు కాని, బియ్యం కాని, ఎంత సమయంలో, నిర్దిష్టంగా ఎప్పుడు తక్కువ రేట్లకు అమ్మించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందో చెబుతారా ?

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, ఒక సూచన చేస్తాను. అట్లాగే ఒక క్లారిఫికేషను కూడా కావాలి. చీఫ్ మినిస్టర్ గారి పేరు మీద, లేక వారిని ఇన్‌వాల్వ్ చేసి, no doubt it is his Government. అయినా సరే, ఫలానాది తినమని, ఫలానాది సబ్‌స్టిట్యూట్ అని వారి చేత చెప్పిస్తున్నారు. అది న్యాయమని నాకు అనిపించడంలేదు.

కందిపప్పు షార్టేజ్ వుంది. రైస్ షార్టేజ్ వుంటే ఆలోచన చేయవచ్చు. కందిపప్పు కావాలని మార్కెట్‌లోకి వెళితే బటాణీలు కొనండి, శనగలు కొనండని అంటారు. మిమ్మల్ని అగౌరవ పరచాలని నేను చెప్పడం లేదు. It is not a correct answer. ఎడ్యుకేట్ చేయాలంటే, మేమూ ఎడ్యుకేట్ చేస్తాము, మీరూ ఎడ్యుకేట్ చేద్దురు గాని. అందరమూ ఎడ్యుకేట్ చేద్దాము.

మ. 1.40

తమ ద్వారా నా చిన్ననాటి అనుభవాన్ని చెబుతున్నాను. నా చిన్నతనంలో హైస్కూల్ రోజుల్లో విద్యార్థిగా ఉన్నప్పుడు పెసరపప్పు తినేవారము. తరువాత ఈ కందిపప్పులాంటివి వచ్చాయి. 50 సంవత్సరాల క్రిందట లేదు. పెసరపప్పు, శనగలు, ఇవన్నీ వచ్చాయి. ఈ రోజు కందిపప్పు తినడంవల్ల మాంసకృత్తులు పెరిగి, జబ్బులు లేకుండా ఉంటుందన్నారు. పరీక్ష చేసిన పప్పుదినుసులు మార్కెట్‌లో వాడుకలో ఉన్నాయి. వాటి గురించి ఆలోచన చేస్తూ ఉంటే, నేనొక లేమెన్‌గా అడుగుతున్నాను. ప్రతీ కార్డ్ హోల్డర్‌కి 2 కోట్ల 3 లక్షల మందికి కేజీ కందిపప్పు

ఎప్పుడు ఇచ్చారు? ఇప్పుడు అరకిలో ఎప్పటి నుండి ఇస్తున్నారు? ఎక్కడి నుండి కొన్నారు, ఎంత బిల్లు అయ్యింది, ఎవరు పే చేశారు? కాకుల లెక్కల్లా కాదు. అధికారులు చెబుతున్నారు. అది మంత్రులు చెబుతున్నారు. మేము విన్నాము, ఇది వాస్తవం కాదు. కార్డుల మీద అంత కంది పప్పు డిస్ట్రిబ్యూషన్ జరగలేదు. వెళ్లి ఎంక్వయిరీ చేయి ద్దాము. ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చింది. ఇంత ఇచ్చామని ప్రతీదానికి లెక్క ఉంటుంది. పప్పు దినుసులకి, బియ్యానికి, నూనెకి ఇంత ఇచ్చామని ఉంటుంది. ఆ లెక్కలు తీయమనండి. నాకు అనుమానంగా ఉంది. న్యాయంగా కని పించడం లేదు. ప్రజలను కన్విన్స్ చేయలేకపోతున్నాము. ప్రజలు కన్విన్స్ కావడం లేదు. ఎసెన్షియల్ కమాడిటీస్ ఆక్ట్‌లో అమెండ్‌మెంట్ అడిగాను. సీజ్ చేసినవి వెంటనే మళ్లీ మార్కెట్‌లో అమ్మడానికి వీలు లేదని అంటే, గతంలో ఎసెన్షియల్ కమాడిటీస్ ఆక్ట్ ఉంది. దానికి సంబంధించిన అమెండ్‌మెంట్ వస్తే తప్ప వెంటనే సీజ్ అయిన కందిపప్పును అమ్మడానికి వీలు లేదు. సెంట్రల్ గవర్నమెంట్ కాంగ్రెసేకదా, అందుకు ప్రయత్నించమనండి.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ధరల విషయానికివస్తే, సన్నరకం బియ్యం ధర ఎక్కువగా పెరిగిన మాట వాస్తవం. ఇప్పటివరకూ మిగతా వస్తువుల ధరలు పెరగలేదనే విధంగా మాట్లాడుతున్నారు. ధరలన్నీ పెరిగాయి. దానిని దృష్టిలో పెట్టుకోవాలని తమద్వారా కోరుతున్నాను. ఈ ఫ్యూచర్ ట్రేడింగ్ విధానం రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మీద ఏమైనా ఒత్తిడి తీసుకువస్తారా? వ్యాట్ నుండి పప్పుల సుంకాన్ని రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఫుడ్ కాంపొనెంట్‌లు సక్రమంగా నడవడం లేదు. వాటిని పని చేయించడానికి ఏ విధమైన చర్యలు తీసు కుంటున్నారో చెప్పాలి. రైతు బజార్లలో ఓపెన్ చేసిన దుకాణాలు పని చేయడం లేదు. వాటిని పునరుద్ధరిస్తారా? ఆ రైతు బజార్ల ద్వారా ప్రజలకు కావలసిన వస్తువులను సరైన ధరలకు అందించే ఏర్పాటు చేస్తారా, చేయరా? కల్తీ తూకాలకు సంబంధించి కోఆర్డినేషన్ లేకుండా చాలా సమస్యలు వస్తున్నాయి . ఈ విష యంలో ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ : అధ్యక్షా, మంత్రిగారి నోటీస్‌లో ఉందో లేదో రంగారెడ్డి జిల్లా తాండూరులో రిలయన్స్ కంపెనీ వారు కందులను వందలకొద్దీ టన్నులు సేకరించి పప్పు క్రింద కన్‌వర్ట్ చేసే వ్యాట్ పే చేయాలి కాబట్టి డైరెక్ట్‌గా కందులను ట్రాన్స్‌పోర్ట్ చెయడంవల్ల స్కారిసిటి ఉంది. అటువంటిది వారి దృష్టిలో ఉంటే చెప్పవల సిందిగా కోరుతున్నాను. పర్‌క్యాపిటా ఇన్‌కమ్ వరకూ మన రాష్ట్రంలో ఫుడ్ మీద ఎంత ఖర్చు పెడుతున్నాము. ఇతర రాష్ట్రాలు ఎంత ఖర్చు పెడుతున్నాయి. మన రాష్ట్రంలో ఫుడ్ క్రింద గ్రామీణ ప్రాంతాలలో అధిక మొత్తం ఖర్చు పెడుతున్నాము. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డిః వ్యవసాయ ఖర్చులు పెరిగితే ధరలు పెరుగుతున్నాయని మంత్రిగారు చెప్పారు. వ్యవసాయానికి సంబంధించి అలా ధరలు పెరగడానికి సంబంధం లేదు. ఖర్చులు పెరిగితే నష్టపోతారుకానీ వారు చెప్పిన రేటుకు గిట్టుబాటు రేటుకి కొనేవారు ఎవరూ లేరు. మార్కెట్‌లో రేట్లు పెరగడానికి సంబంధం లేదు. మేము అడిగేది, బిపిఎల్.,కార్డ్స్ హెచ్చు ఇన్‌కమ్ ఉన్నవారికి కూపన్స్ ఇచ్చి టెంపరరీగా చౌకధరల డిపోల ద్వారా ఏమైనా ఇచ్చే ఆలోచన చేయాలి.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః మంత్రిగారి సమాధానంతో తృప్తి పడుతున్నాను.

శ్రీమతి సిహెచ్. గంగాభవాని (పశ్చిమగోదావరి) : అధ్యక్షా, ఒక్కసారి ప్రతికూల వాతావరణ సమయంలో కందిపప్పు రేటు పెరిగింది. దాపరికం లేదు. దేశవ్యాప్త సమస్య. నేనొక మహిళగా, గృహిణిగా చెబుతున్నాను.

ప్రొటీన్స్, పెసర, శనగపప్పులలో ఉంది. రేటు తక్కువ , వాల్యు ఈక్వల్‌గా ఉంది. పర్మనెంట్‌గా ఇదే వాడాలని కాదు. కందిపప్పు కొరత ఉంది. ఈక్వల్ పోషకాలు పెసర్లు, బొబ్బర్లు, శనగలలో ఉంది. కందిపప్పుకి సబ్సిడీ రేటు ఇచ్చారు. రూ.3,500 ఇచ్చారు. పెసరపప్పును చాలా చిన్నతనంలో తినేవారము. చాలా బాగుంటుంది. అదే విధంగా శనగ పప్పు వంకాయ, శనగపప్పు దొండకాయ, చాలా బాగుంటుంది. శనగపప్పు చవకగా కూడా దొరుకుతుంది. రుచిక రంగా ఉంటుంది.

( అంతరాయం )

చింతపండు లేకుండా సాంబర్ చేసుకోవచ్చు. పెసరపప్పుతో చేసుకోవచ్చు. అల్సర్ కూడా రాదు.

( అంతరాయం )

వంట వండేవారము. మా సబ్జక్ట్ గురించి చెబుతున్నాము. కందిపప్పును పండిస్తున్నాము. ఎక్కువగా పండిస్తు న్నాము. సబ్సిడీ ఇస్తున్నాము. ఇది సూచన మాత్రమే.

మిస్టర్ ఛైర్మన్ః సూచన తరువాత చేయండి.

శ్రీ ఆర్. పద్మరాజు (అసెంబ్లి) ః ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం కందిపంట విస్తీర్ణంలో లేకపోవడంవల్ల ఇబ్బంది కలగుతోంది. వాస్తవం. కందిపప్పు విషయంలో ఇతర రాష్ట్రాల్లో ఇది పెరీనియల్ క్రాప్. అసలు కంది సీజనల్ క్రాప్ మన దగ్గర. మూడు, నాలుగు నెలల పంట, ఒక్కసారి వేసిన తరువాత మూడు సంవత్సరాల వరకూ పండించే విధంగా కొన్ని రాష్ట్రాలలో ఉంది. ఆ విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నారా? భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుంటూ ఈ రాష్ట్ర ప్రభుత్వం కందితోబాటు బఠాణీ, ఇతర వాటిని ఇవ్వడం మంచిదని తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బొమ్మిడి నారాయణరావు (అసెంబ్లి) ఃగౌరవ మంత్రిగారు కందిపప్పు రూ.74కే అమ్ముతున్నారని ఇచ్చారు. అది వాల్టా కందిపప్పా, దేశవాళి కందిపప్పా, లేక బెండ మొక్కతో తయారైన కల్తీ కందిపప్పా? ఆ రేటుకు ఎక్కడ అమ్ముతున్నారా? ఈ రోజు రూ.90కి కేజీ అమ్ముతున్నారు. అలా ఎక్కడ అమ్ముతున్నారో మంత్రిగారిని రమ్మనమనండి, చూస్తాము, తేడా వస్తే రూ.90 కి తక్కువ ఎక్కడయినా అమ్మినట్లయిత్తే నేను రాజీనామా చేస్తాను. అందుకు మంత్రిగారు రెడిగా ఉన్నారాఅనేది తమ ద్వారా సభాముఖంగా అడుగుతున్నాను.

మ. 1.50

శ్రీ పి. సుధాకర రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు బియ్యం, పప్పులు గురించి చెప్పారు కాని కాయగూరల గురించి చెప్పలేదు. రంగారెడ్డి జిల్లాలో కాయ గూరలను పండిస్తున్నటువంటి రైతులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారికి మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల ఈరోజు కూరగాయలు రేట్లు విపరీతంగా పెరుగుతున్నాయి. సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఈ కాయగూరలను మార్కెటింగ్ చేసే విధానానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా, దానిని ఏ విధంగా చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

MR.CHAIRMAN: Dr. M.V. Rao garu, anything is there? This is the last supplementary. I am not allowing even Whip also.

డా. ఎం.వి. రావు ః అధ్యక్షా, కొన్ని క్లారిఫికేషన్లు ఇస్తున్నాను. దాడి వీరభద్రరావు గారు చెప్పినట్లు వింటర్ సీజన్‌లో కంది వేస్తే దీర్ఘకాలంలో ఇబ్బందులు వస్తాయి. జవాబు దీనికి రేపు చెపుతాను. ఎందుకంటే, కాన్పూర్ నుండి, ఢిల్లీ నుండి సమాచారాన్ని తెప్పించి నేను రేపు సమాధానం చెపుతాను. ఎందుచేతనంటే, ఇది highly

susceptible crop కాబట్టి చలికాలంలో దీనిని ఎక్కువగా పండించడానికి అనుకూలంగా లేదు. ఇంకా కొన్ని రకాలున్నాయి. వాటి గురించి తరువాత చెపుతాను.

MR.CHAIRMAN: Please listen.

డా. ఎం.వి. రావు : అధ్యక్షా, రెండవది పద్మరాజు గారు అడిగింది దానికి పెరినియల్ క్రాప్స్ అయితే మూడు సంవత్సరాలు వరకు ఉంటాయి కదా అన్నారు. దానికి పెస్ట్ వస్తోంది కాబట్టి ప్రోత్సహించడం లేదు. పాడ్‌బోరర్ నిరంతరాయంగా మూడు సంవత్సరాలు సప్లయి చేస్తుంది కాబట్టి కందులను మనం పండించలేము కాబట్టి పెరినియల్ క్రాప్స్ వేయవద్దని చెపుతున్నాం. దానికి ఆల్టర్‌నేటివ్‌గా పాడ్‌బోరర్ రెసిస్టెన్స్ కోసం ఎల్‌పీసీ 41 అని ఒక కొత్త రకాన్ని తయారు చేశాం. ఇది అప్పుడే కొన్ని వేల ఎకరాల్లో వేసినటువంటి పరిస్థితి ఉంది. దానిలో పాడ్‌బోరర్ అనేది చాలా తక్కువగా వస్తుంది. అటువంటి రెసిస్టెన్స్ ఉన్న రకాలను పాపులరైజ్ చేయాల్సిన అవసరం ఉంది కాబట్టి దీనికున్నంత రెసిస్టెన్స్ ప్రపంచంలో మరే రకానికి లేదు. ఇక్రిశాట్‌లో దగ్గదగ్గర 20 వేల రకాలున్నా దీనికున్నంత రెసిస్టెన్స్ దేనికి లేదు. మూడవది, శనగలు విషయానికి వస్తే, ఇంతకు ముందు శనగలు పండించే వాళ్లం కాదు. 1991 సంవత్సరంలో నేను వచ్చినప్పటి నుండి శనగలు పండించడం అనేది నంద్యాల నుండి ప్రారంభించాం. ఇప్పుడు నంద్యాల, కడప, కర్నూలు, ప్రకాశం జిల్లాలలోని అన్ని ప్రదేశాల్లో శనగ పంట పండిస్తున్నారు. భారతదేశంలో శనగ పంట ఉత్పత్తిలో per hector yieldలో ఎక్కువ పంటగా వచ్చే రాష్ట్రాలలో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది.

(హర్షధ్వానాలు)

కాబట్టి, శనగల మీద చాలా స్కోప్ ఉంది కాబట్టి దాని మీద రకరకాల వంటలు చెపితే దాని ప్రకారం పాపులరైజ్ చేస్తాం.

(హర్షధ్వానాలు)

మరొకటి, ఇంతకు ముందు అసలు మనం సోయాబీన్ ఆంధ్రప్రదేశ్‌లో వేసే వాళ్లం కాదు. సోయాబీన్‌ను రాష్ట్రంలో ఇంటర్‌డ్యూస్ చేసినప్పుడు దీనికి మార్కెటింగ్ లేదని విజయభాస్కర రెడ్డి గారు అనడం జరిగింది. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో లక్ష హెక్టార్లలో సోయాబీన్ వేస్తున్నారు. The highest yields in India is Adilabad.

మిస్టర్ చైర్మన్ : మంత్రి గారూ, క్లారిఫై చేయండి.

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులు వీరభద్రరావు గారు మాట్లాడుతూ కందిపప్పు ఎక్కడ నుండి, ఎంత తీసుకువచ్చారని అడిగిన దానికి, సుమారు 1.40 లక్షల మెట్రిక్ టన్నుల కందిపప్పును కేంద్రప్రభుత్వ ఆర్గనైజేషన్ అయిన ఈపీసీ ద్వారా, ఓపెన్ టెండర్స్ ద్వారా బర్మా నుండి తీసుకురావడం జరిగింది. దీనికి సంబంధించి ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఇచ్చిన మొత్తం సబ్సిడీ సుమారుగా రూ.240 కోట్లు .

(హర్షధ్వానాలు)

Government of Andhra Pradesh alone has contributed Rs.160 crores as subsidy, in addition to the Government of India. It was purchased through E.P.C. The Government of India organization which is also Trade in this.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : అధ్యక్షా, కేజీ ఎంతకు కొన్నారో చెప్పమనండి.

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, వచ్చే అక్టోబర్ చివరి దాకా ఒక్కొక్క తెల్లకార్డు హోల్డర్‌కు నెలకు అరకిలో కందిపప్పు చొప్పున ఇవ్వడానికి దాల్ కిలో రూ.56లు చొప్పున . నాట్ గ్రామ్ (పప్పు కాదు). గ్రామ్ అంటే ఇంకా తక్కువ. గ్రామ్ అయితే కిలో రూ.30, రూ.35లు మాత్రమే. వచ్చే రెండు మాసాల వరకు కిలో కందిపప్పు రూ.56లు చొప్పున ప్రతి తెల్లకార్డుకు అరకిలో కందిపప్పును ఇచ్చే పథకం ఉంది. పేపరులో దాని కథ చూసే మీరు అడిగి ఉండవచ్చు. ఈరోజు గోదాములలోను, సీపోర్ట్స్‌లో టన్నుల కొద్దీ కందులు మూలుగుతున్నా కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పత్రికలలో వచ్చిన దాని మీద సభ్యులు అడిగిఉండవచ్చు. పట్టించుకోవడం లేదనే దానిలో దాదాపు 25 వేల టన్నులు మన రాష్ట్రానికి సంబంధించినవే. ఇవి కాకినాడ సీపోర్టులో ఉన్నాయి. కందులను దిగుమతి చేసుకున్న తరువాత మిల్లింగ్ చేసి, శుభ్ర పరచి ట్రాన్స్‌పోర్ట్ చేయాలి కాబట్టి టెండర్లను కాల్ ఫర్ చేయడానికి, మిల్లింగ్ చేయడానికి అదనంగా రెండు నెలలు సమయం పడుతుంది. అంతే తప్ప నిల్వలు ఏమీ మూలగడం లేదు.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : అధ్యక్షా, మద్రాసు గోదాములలో కందులున్నాయి అన్నారు.

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, మద్రాసు గోదాములలో కందిపప్పు ఉంటే వాళ్లు కిలో రూ.89లకు ఎందుకు కొంటారు. మీరే పేపర్లలో చూశారు కదా. మేము ఆ రేటుకు కొనలేదు. మేము కొన్నదంతా కిలో రూ 55, 56 లకు మాత్రమే కొన్నాం. తరువాత కొనబోయే దానికి ఎక్కువ ధర చెల్లించవలసి రావచ్చు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఎప్పుడు కొన్నారో చెప్పమనండి.

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, గత సంవత్సరం నుండి కంటిన్యూయస్‌గా కొంటూ ఉన్నాం. అయితే దీనిలో ఒకటి ఉంది. కిలో కందిపప్పు అనేది ప్రవేశపెట్టింది జులై, 2008 వ సంవత్సరం నుండి. కాకపోతే నెలకు 20 వేల మెట్రిక్ టన్నులు కావలసి వస్తే దానిలో మూవ్‌మెంట్ అనేది ఆఫ్-టేక్ తక్కువగా ఉండడం వల్ల ఒక నెల 10 వేల మెట్రిక్ టన్నులు, మరొక నెలలో 15 వేల మెట్రిక్ టన్నులు ఇలా అవుతోంది. మొత్తం మీద 2008, జులై నుండి ఇప్పటివరకు దాదాపు 1.04 లక్షల మెట్రిక్ టన్నుల కందిపప్పును పౌరసరఫరా శాఖ ద్వారా సరఫరా చేయడం జరిగింది. మరొకటి, వీరభద్రరావు అడిగినట్లు కాసుకృష్ణారెడ్డి గారు ఉన్నప్పుడు సీజ్ చేసిన కందిపప్పును మార్కెట్‌లో పంపిణీ చేయడం జరిగిందని, certain percentage ఎక్కడైతే **6-ఏ** కేసులు డిస్పోజ్ అయినాయో వాటిని సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్ ద్వారా మార్కెట్‌లోకి తీసుకురావడం జరిగింది. ఎక్కడైతే కేసులు డిస్పోజ్ కాలేదో వాటికి మేము క్లియర్ చేయించడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పుడు సీజ్ చేసే వాటికి రేటు ఫిక్స్ చేస్తే భవిష్యత్‌లో ఈ ప్రాబ్లమ్ రాకూడదనే we are trying to seek concurrence from the Government of India. అలాగే చెన్నయ్ స్టాక్స్ గురించి కూడా చెప్పడం జరిగింది. అలాగే పెద్దలు పువ్వాడ నాగేశ్వరరావు గారు దొడ్డు బియ్యం గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారి గురించి కామెంట్ చేయడం జరిగింది. వాస్తవంగా, పాలిషింగ్ గురించి రెయిజ్ అయిన అంశం. Because, of the high polishing system we are losing the nutrition

values and proteins which is not good for the health. దానిని వక్రీకరించి రకరకాలుగా చేశారు. But, all the varieties we have got the same values. కాకపోతే పాలిషింగ్ అనేది రేటు ఎక్కువగా రావడానికి తెల్లగా ఉండేటట్లు ఎక్కువ పాలిషింగ్ చేస్తున్నారు. అంతే తప్ప దానిని ఏదో వక్రీకరించి వ్యంగ్యభావన చేయనక్కర లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఎక్కడ విటమినులున్నాయో ఆల్టర్‌నేటివ్ సూచించే దానికంటే, దేనిలో విటమినులున్నాయో ఆ టాబ్లెట్లను మందుల షాపుల ద్వారా పంపిణీ చేయిస్తే సరిపోతుంది.

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, వీరభద్రరావు గారిని వినమనండి. We are all highly educated people. Is it wrong to say the truth? We are telling the truth. దీనిని పాజిటివ్ సెన్స్‌లో తీసుకోవాలి కాని, we can interpret in so many ways.

(ప్రతి పక్షం నుండి అంతరాయం)

అధ్యక్షా, గౌరవ సభ్యులు నారాయణరావు అడిగిన దానికి, మామూలు షాపులలో కందిపప్పు ధర తక్కువగా ఉంది. ఇదే సూపర్ మార్కెట్లలో రకరకాల పేర్లతో 10– 15 శాతం రేటు ఎక్కువగా ఉంటుంది. అది వాస్తవం. అలాగే, గౌరవ సభ్యులు సీతారాములు గారు మాట్లాడుతూ ఫ్యూచర్ ట్రేడింగ్ గురించి అడిగిన దానికి , I will take full details of the issue and I will come back and repot to you Sir. అలాగే ఫుడ్ కమిటీకి సంబంధించి కూడా we are activating the food Committees and we are re-organizing the Committees and we will take immediate effective steps. అలాగే కంది తూకానికి సంబంధించి అడిగినదానికి we are initiating all the steps and we will definitely take steps.

(ప్రతిపక్ష సభ్యుల అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ధరలను ఏ విధంగా తగ్గిస్తారో మంత్రి గారు చెప్పడం లేదు.

మిస్టర్ చైర్మన్ : మంత్రి గారు సమాధానం చెపుతున్నారు కాబట్టి పూర్తి చేయనివ్వండి. I am not allowing anybody to talk.

మ.2.00

SRI J. KRISHNA RAO: I am not aware of the issue. Definitely, we will get full details and if any such instance is there. We will prevent it and see that it will not recur.

అట్లాగే పర్ క్యాపిటాకు సంబంధించి కూడా పర్ క్యాపిటా పెరిగినప్పుడు టోటల్ ఇన్‌కమ్‌లో percentage of spending will come down, but the amount will increase. అట్లాగే గౌరవ సభ్యులు రామిరెడ్డి గారు రైతులకు సంబంధించి మాట్లాడారు. MSP కంటే కూడా అదనంగా అదనంగా రేట్లు తప్పనిసరిగా ఇస్తామన్నారు. అదే విధంగా గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి గారు కూరగాయలను కూడా చౌకధరల దుకాణాల ద్వారా సరఫరా చేయాలని చెప్పారు. గవర్నమెంటు అనేది మామూలుగా ఎక్కడైతే షార్టేజెస్ ఉంటాయో, ఎక్కడైతే అవైలబుల్‌గా ఉంటాయో అప్పుడు The Government will intervene and try to support the public. అంతే తప్ప ట్రేడింగ్ అనే పద్ధతిని The Government will not take over itself.

(Interruptions)

SRI DADI VEERABHADRA RAO: It is a shame. It is a shame...It is your inefficiency.

(At that juncture, the Members of Telugu Desam Party were about to stage a walk out)

SRI J. KRISHNA RAO: The Government will intervene and try to reduce it, but it does not mean that the entire trading of the State Government is to be questioned. The Government is taking all steps. ఎక్కడెక్కడైతే వేటి ధరలు పెరిగాయో వాటిని తగ్గించడం కొరకు ప్రభుత్వం ఇంటర్‌వీన్ అవుతున్నది. కూరగాయలకు సంబంధించి కూడా గతంలో ఉన్న ధరలకంటే కూడా ఇప్పుడు తగ్గాయి. గత ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వలేకపోయింది. మా ప్రభుత్వం మాత్రం ఎనిమిది కోట్ల జనాభాకు ఇస్తున్నది.

(Interruptions)

MR.CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(The House then adjourned at 2.02 p.m. to meet again at 10.00 a.m., on Thursday the 27th August, 2009)